



# మనసులో మాట

KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ :- విశాఖపట్నం :- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:47:- సంచిక :- బుధవారం 1 -10 -2025 :- ఎడిటర్ కంచర్ల కంచర్ల అచ్యుతరావు :- పేజీలు16 :- వెల రూ7/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం : తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణ : గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు : కడప : హైదరాబాద్




## పెట్టుబడులకు
# అత్యుత్తమ రాష్ట్రం ఏపీ

- వివిధ రంగాల్లో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు
- విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు
- పారిశ్రామిక వేత్తలు రావాలి సీఐఐ పార్టనర్షిప్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో
- ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఢిల్లీ, (మనసులోమాట) సెప్టెంబరు30 :**భారతదేశంలో పెట్టే పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తామని తెలిపారు. వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తరువాయి2లో

# నిధులివ్వండి

ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం

వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పూర్వోదయ పథకం నిధులే కీలకం

ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు వినతి

కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తోనూ చంద్రబాబు భేటీ

2 లో



## గాజాపై ట్రంప్ శాంతి ప్రణాళిక



# స్వాగతించిన మోదీ

**పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలకు మేలు జరుగుతుందని ట్వీట్**

ఢిల్లీ, సెప్టెంబర్ 30: గాజా వివాదానికి ముగింపు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన శాంతి ప్రణాళికను మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ మేరకు తాజాగా మోదీ 'ఎక్స్' ద్వారా స్పందించారు. 'గాజాలో శాంతి నెలకొల్పేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధం చేసిన ప్రణాళికను తాము తరువాయి2లో

# సైన్యమే బలం

రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి నియోజకవర్గ స్థాయి వరకు బలమైన వ్యవస్థను నిర్మించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. దీనిద్వారా ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు పార్టీ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో వ్యూహాన్ని రచిస్తోంది. అదేవిధంగా ప్రభుత్వ.. ప్రజా వ్యతిరేక చర్యలను జన బాహుళ్యంలోకి తీసుకెళ్ళేందుకు వైసిపి సరికొత్త నిర్ణయానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో సరికొత్త నెట్‌వర్కును తీసుకు వస్తోంది. గ్రామ, మండల కమిటీలకు అనుసంధానంగా నియోజకవర్గానికి 8 వేల మందికి పైగా క్రియాశీలక కార్యకర్తలతో ప్రత్యేక బలమైన వ్యవస్థ ఉండే విధంగా రూపకల్పన చేస్తోంది. నియోజకవర్గానికి ఎనిమిది వేల మంది చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది, గ్రామ, మండల స్థాయి కమిటీలతో మొత్తం 18లక్షల మంది క్రియాశీలక కార్యకర్తలు నిరంతరం వైసిపి కోసం పని చేసే విధంగా ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నట్లు సమాచారం అందుతుంది . దీని బాధ్యతను పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు.

- 2.0 కోసం 18 లక్షల మంది క్రియాశీలక సైన్యం !
- రానున్న 30 ఏళ్ళు తిరుగులేని శక్తిగా వైసీపీ బలోపేతమే.. జగన్ వ్యూహం
- గ్రామస్థాయి నుండి వ్యవస్థ నిర్మాణం
- గ్రామ స్థాయిలో 7, మండల స్థాయిలో15
- కమిటీలు, నియోజకవర్గానికి 8000 పైగా కార్యకర్తలు
- నవంబర్ 20 లోగా పూర్తి చేయాలని నిర్ణయం
- పార్టీ గుర్తింపు కార్డులు, అధికారంలోకి వస్తే ప్రాధాన్యత
- ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలపై జన జాగృతం పార్టీ కార్యకలాపాలను సమర్థవంతంగా

2 లో










## పీఓకేలో
# భగ్గుమన్న హింస..

**పోలీసుల కాల్పుల్లో ముగ్గురి మృతి**

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో తీవ్రమైన ఆందోళనలు

పదుల సంఖ్యలో నిరసనకారులకు తీవ్ర గాయాలు

ప్రభుత్వమే ప్రజలపై దాడులు చేస్తోందన్న ఆరోపణలు

ప్రధాన నగరాల్లో భారీగా నిరసన ర్యాలీలు



2 లో

# స్థానిక సమరానికి సై

సంక్షేమం, అభివృద్ధితో పాటు..

గత బీఆర్ఎస్ పాలనపై కాంగ్రెస్ ఫోకస్

ప్రభుత్వ వైఫల్యాలు, అమలుకాని హామీలే బీఆర్ఎస్, బీజేపీ ప్రచారాస్త్రాలు

యూరియా కొరతపై రైతులు ఆగ్రహంతో ఉన్నారంటున్న గులాబీ దళం




2లో




## గాజాపై ట్రంప్‌స్వాగతించిన

# మోదీ శాంతి ప్రణాళిక

**మొదటి పేజీ తరువాయి**

స్వాగతిస్తున్నాం. ఇది పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలకు మేలు జరుగుతుందని భావిస్తున్నాం.పశ్చిమాసియాలో శాంతి నెలకొనేందుకు దోహదపడుతుందని ఆకాంక్షిస్తున్నాం' అని మోదీ పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగు తున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల 21 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. ఆ ప్రయత్నాలపై ఇ ప్పటికే గల్ఫ్ దేశాలు స్వాగతించాయి. ఖతర్, జోర్డాన్, యూఏఈ, ఇండోనేసియా, పాకిస్థాన్, ఈజిప్టు, తుర్కియే, సౌది అరేబియా దేశాలు కలిసి సంయుక్తంగా మద్దతు ప్రకటించాయియుద్ధం ముగింపునకు ట్రంప్ సూచించిన ప్రణాళికను ఇటీవల ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు సైతం అంగీకరించారు. హమాస్ కూడా ట్రంప్ ప్రణాళికను అంగీకరించాలని, లేనిపక్షంలో హ మాస్ అంతం తప్పదని హెచ్చరించారు. అ టు హమాస్ కూడా తమవద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెలీలను వదిలేసేందుకు సి ద్ధంగా ఉన్నామని ప్రకటించింది. అయితే ట్రంప్ సూచించిన ప్రణాళిక ఏదీ తమకు అందలేదని, అవి అందాక అధ్యయనం చేసి తమ అభిప్రాయం తెలుపుతామని హమాస్ స్పష్టం చేసింది.

# సైన్యమే బలం

అమరావతి ప్రత్యేక ప్రతినిధి (మనసులో మాట) :

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి తమ నేతలను, కార్యకర్తలను టార్గెట్‌గా చేసుకుని వేధిస్తున్నారన్న భావన వైసిపి నాయకుల్లోవ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వ చర్యలను జన బాహుళ్యంలోకి తీసుకెళ్ళేందుకు నియోజకవర్గంలో ప్రత్యేక సైన్యం ఉండాలని వైసిపి భావించింది. అదే విధంగా కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దాలను అమలు పరచకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న వైనాన్ని సైతం ప్రజలకు వివరించాలని వైసిపి భావిస్తోంది. సోషల్ మీడియా వేధికగా ప్రజా వ్యతిరేక చర్యలను ప్రశ్నిస్తున్న తరుణంలో సోషల్ మీడియా యాక్టివిస్టులను వేధిస్తున్నారని వైసిపి అగ్ర నాయకత్వం, పార్టీ శ్రేణులకు మనోధైర్యాన్ని అందించేందుకు ప్రత్యామ్నాయంగా జగన్ సైన్యంకు శ్రీకారం చుట్టినట్లుగా తెలుస్తుంది. ఏడాదిన్నర కాలంలో అనేక మందిని వేధించిన కూటమి ప్రభుత్వం చర్యలను ప్రజలకు వివరించి ప్రభుత్వం వ్యతిరేకత తేచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా క్యాడర్ ను రూపకల్పన చేస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి అనేక కష్టాలను, నష్టాలను భరించిన పార్టీ కేడర్‌ను అధికారంలోకి వచ్చిన తరువాత సక్రమంగా గుర్తించలేక పోయామన్న భావన సగటు కార్యకర్తలో వ్యక్తమైన తరుణంలో 2024 ఎన్నికల్లో భారీ నష్టాన్ని చవిచూడవలసి వచ్చింది. ఫలితంగా అధికారాన్ని కోల్పోయింది. తప్పు ఎక్కడ జరిగిందో సమీక్షించుకుంది. ఈ నేపథ్యంలో వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఏడాది కాలంగా అనేక సమావేశాలు నిర్వహించారు. ప్రతి సమావేశంలో కార్యకర్తలకు జరిగిన నష్టాన్ని వివరిస్తూ 2.0లో వారికి తగిన ప్రాధాన్యత ఇస్తానని చెప్పుకొస్తున్నారు. దీని కోసం ప్రత్యేక కార్యచరణను సిద్దం చేస్తున్నట్లు చెప్పుకొస్తున్నారు.

భౌవిష్యత్తులో పార్టీ బలోపేతం చేయడమే కాకుండా కూటమి నేతలు చేస్తున్న చర్యలను ప్రతి గ్రామం నుంచి ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాలు చేయ-ంబోతున్నారు. వైసిపి కార్యకర్తలను వేధించే నాయకుల పేర్లు తెలియజేయడానికి ప్రత్యేక వ్యవస్థ డిజిటల్ బుక్ రూపొందించినట్లు వైసిపి క్యాడర్‌కు ఆయా ప్రాంత నేతలు వివరిస్తున్నారు. వేధించే నేతల బుక్ కు పిర్యాదు చేస్తే తదనంతరం జరిగే పరిణామాలను పార్టీ అధికారంలోకి వస్తే చూపిస్తామని భరోసా ఇస్తున్నారు. ఇదిలా వుండగా, ఇటీవల ప్రారంభించిన డిజిటల్ బుక్‌లో మాజి మంత్రి విడదల రజినిపై ఫిర్యాదు వైసీపీ నేతలు, కార్యకర్తలు ఫిర్యాదు చేయడం కొసమెరుపు. అధికారం కోల్పోయిన తర్వాత జరుగుతోన్న పరిణామాలను బేరీజు వేసుకుంటున్న వైసిపి అధిష్టానం, కూటమి ప్రభుత్వం పై ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోందని భావిస్తోంది. దాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళేందుకు రానున్న 30 ఏళ్ళు తిరుగులేని శక్తిగా వైసీపీ బలోపేతమే.. ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యూహంగా ప్రచారం జరుగుతుంది.ఇప్పటికే నమోదు కార్యకర్తల పేర్ల నమోదుకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. వీరందరు గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వ పాలనకు వ్యత్యాసాన్ని ప్రజలకు వివరిస్తారు. అదే విధంగా వేధింపుల పర్వాన్ని వివరించి ప్రజల సానుబూతిని పొందే విధంగా చేయడమే లక్ష్యంగా క్రియాశీలక కార్యకర్తలు పనిచేయనున్నారు.

# రండి - పెట్టుబడులు పెట్టండి

**సియోల్ లో కొనసాగుతున్న**
**మంత్రులు నారాయణ, జనార్ధన్ రెడ్డి పర్యటన**



అమరావతి, దక్షిణ కొరియా/సియోల్ (మనసులో మాట) :

విజనరీ లీడర్ చంద్రబాబు సమర్ధ నాయకత్వంతో కేవలం 15 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పారిశ్రామికవేత్తలకు స్వర్గధామంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని దక్షిణ కొరియా పెట్టుబడిదారులను మంత్రులు నారాయణ, జనార్ధన్ రెడ్డి ఆహ్వానించారు. మూడు రోజులుగా దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో పర్యటిస్తున్న మంత్రులు.. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపా-యాలను అక్కడి పారిశ్రామిక వేత్తలకు వివరిస్తున్నారు. నవంబర్ లో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ కు రావాల్సిందిగా దక్షిణ కొరియా ఇన్వెస్టర్స్ ను ఆహ్వానిస్తున్నారు. మంగళవారం ఉదయం సియోల్ లో కియా కార్ల పరిశ్రమ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన మంత్రులు, ఇఅండియన్ ఎంబసీ,ఏపీ అధికారులకు కంపెనీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కియా సంస్థ స్ట్రాటజిక్ బిజినెస్ ప్లానింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్,గ్లోబల్ ఆపరేషన్స్ డివిజన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఇప్పటికే అనంతపురంలో కియా యూనిట్ నుంచి కార్ల ఉత్పత్తిలో ముందంజలో ఉంది. గ్లోబల్ మార్కెట్ లో కియా కార్ల అమ్మకాలు, కియా యూనిట్ ల విస్తరణ పై మంత్రులు, కంపెనీ ప్రతినిధుల మధ్య చర్చ జరిగింది. ఏపీలో కియా యూనిట్ కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం,ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు. అనంతరం సియోల్ లో లొట్టే సంస్థ ప్రతినిధులతో మంత్రులు భేటీ అయ్యారు. లొట్టే కార్పొరేషన్ కార్పొరేట్ డెవలప్ మెంట్ టీమ్ హెడ్, మేనేజర్, గ్లోబల్ స్ట్రాటజీ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తో పాటు ఇతర ప్రతినిధులతో మంత్రులు,అధికారులు సమావేశమయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, కెమికల్స్,ఫార్మా రంగాలలో పెట్టుబడులు పెట్టిన లొట్టే గ్రూప్ ను.. ఏపీకి ఆహ్వానించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే వారికోసం ఎలాంటి ఆలస్యం లేకుండా సింగిల్ విండో విధానంలో అనుమతులు, ప్రత్యేకంగా అధికారుల కమిటీతో వందరోజుల్లో పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకున్న విధానాన్ని లొట్టే కార్పొరేషన్ ప్రతినిధులకు వివరించారు. సుస్థిరమైన నాయకత్వంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని,విశాఖ భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని ఆహ్వానించారు.సియోల్ పర్యటనలో మంత్రులతో పాటు దక్షిణ కొరియాలోని ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్నిషి కాంత్ సింగ్, ఫస్ట్ సెక్రటరీ సంజనా ఆర్యతో పాటు పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణ బాబు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ గోయల్, ఏపీఈడీబీ అధికారులు పాల్గొన్నారు.

# పెట్టుబడులకు అత్యుత్తమ రాష్ట్రం ఏపీ

**మొదటి పేజీ తరువాయి**

మాట్లాడుతూ..."విశాఖలో నిర్వహించే 30వ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం. నవంబరు 14, 15వ తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగుతుంది. పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్ ను అభివృద్ధి చేస-్తున్నాం. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. సంపద సృష్టికి పెట్టుబడులు రావాలి, సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం. ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 రూపొందిస్తే.. మేం స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశాం. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటమే స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలను ఆధారంగా చేసుకుని పని చేస్తున్నాం. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నాం. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం... పీ4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్ సిటీలను ఏపీలో ఏర్పాటు చేస్తున్నాం." అని సీఎం చెప్పారు.తీర ప్రాంతం మాకున్న బలం'తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నాం. అడ్వాన్స్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తాం, రైతులకు లబ్ది కలిగేలా బిగ్ టెక్ కంపెనీలకు ఏపీ కీలక స్థానంగా మారుతోంది. సెమీకండక్టర్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులతో గ్లోబల్ టెక్ పవర్ హౌస్ గా భారత్ మారుతుంది. సహజ పర్యాటక ప్రాంతాలు ఏపీకి ఉన్న అతిపెద్ద వనరు, విద్య, వైద్య రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. అమెరికా తర్వాత ఇదే రెండో అతిపెద్ద కేంద్రం అవుతుంది. ఏపీలో మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఏపీని సందర్శించిన తర్వాతే ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిస్తున్నాను. పెట్టుబడులను ఆకర్షించటంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది. ఐటీ రంగంతో హైదరాబాద్ ను అభివృద్ధి చేసి అత్యుత్తమ నివాస నగరంగా మార్చాం. ప్రస-్తుతం అమరావతి నగరాన్ని గ్రీన్ సిటీగా నిర్మాణం చేస్తున్నాం. అమరావతి సమీపంలో ప్రస్తుతం రోజుకు 7 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. కృష్ణా-గోదావరి నదులను అనుసంధానించాం. ఈ ఏడాది ఈ రెండు నదుల నుంచి 5 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలిసింది. ప్రపంచంలోని అత్యధిక తలసరి ఆదాయం కలిగిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నారు. సుస్థిరమైన ప్రభుత్వాలు.. సుస్థిరమైన విధానాలు దేశంలో, రాష్ట్రంలో ఉన్నాయి." అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ సహా వివిధ దేశాల రాయబారులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు

# సైబర్ నేరాలపై అవగాహన అవసరం

**నగరంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామన్న సజ్జనార్**
**సైబర్ నేరలాఘ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన**
**ప్రముఖులు ఆన్‌లైన్ బెట్టింగ్**
**యాప్‌లను ప్రమోట్ చేయవద్దని సూచన**
**నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నసీపీ**



హైదరాబాద్ (మనసులోమమాట)సెప్టెంబర్30: సైబర్ నేరాలపై అవగాహన, అప్రమత్తత కొరవడటంతో చాలామంది నష్టపోతున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ అన్నారు. నగర నూతన సీపీగా ఆయన ఈరోజు బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఆయన అన్నారు. నగరంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామన్నారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటని, కానీ ఇక్కడ మనం డ్రగ్స్ సమస్యను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ అన్నారు. ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళతామని ఆయన అన్నారు. అవసరమైతే మరింత సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకుంటామన్నారు.

నగరంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు అనేక చర్యలు చేపట్టామని ఆయన అన్నారు. నేరగాళ్లు ఎక్కువగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని అన్నారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో వచ్చే కాల్స్‌పై జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల యువత బాగా చెడిపోతోందని, అలాంటి వాటిని ప్రోత్సహించవద్దని ప్రముఖులను కోరారు. డిజిటల్ అరెస్టుల పేరుతో వచ్చే కాల్స్‌ను విశ్వసించవద్దని ఆయన అన్నారు. అలాగే అరుదైన వ్యాధులకు ఔషధాలు అని చెప్పే వారిని కూడా నమ్మవద్దని హితవు పలికారు. ఆన్‌లైన్ మోసాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. కల్తీ ఆహారంపై ప్రత్యేక దృష్టి పెడతామని సజ్జనార్ వెల్లడించారు. ఇందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మార్కెట్ ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేసి కల్తీ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని ఆయన అన్నారు. ట్రాఫిక్ సమస్యను తగ్గించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్య వల్ల సమయం వృథా కావడంతో పాటు ఆరోగ్యం కూడా పాడవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులు, మహిళలపై అఘాయిత్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# నిధులివ్వండి

ఢిల్లీ, సెప్టెంబరు 30 (మనసులో మాట ) : ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పూర్వోదయ పథకం కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సీఎం ఆమెకు ఈ అంశంపై వినతిపత్రం సమర్పించారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార%ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుకబడిని ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.

# పీఓకేలో భగ్గుమన్న హింస.. పోలీసుల కాల్పుల్లో ముగ్గురి మృతి

ఢిల్లీ(మనసులోమాట)సెప్టెంబర్30: పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో నిరసనలు హింసాత్మకంగా మారాయి. హక్కుల సాధన కోసం చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతలకు దారితీయడంతో, పోలీసులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం, పోలీసుల చర్యల వల్ల ముస్తాక్ అహ్మద్, నదీమ్ అబ్బాసి సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ చేసిన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడమే ఈ హింసకు కారణమని నిరసనకారులు ఆరోపిస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవ్వడంతో ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఈ పరిణామాలపై యాక్షన్ కమిటీ అధ్యక్షుడు షౌకత్ నవాజ్ మీర్ ముజఫరాబాద్‌లో మాట్లాడుతూ తీవ్ర ఆరోపణలు చేశారు. "ప్రభుత్వ యంత్రాంగమే తమ ప్రజలపై దాడికి దిగింది. ప్రజలను చంపేందుకు ప్రభుత్వ పెద్దలు, అధికారులు కుట్ర పన్నారు" అని ఆయన విమర్శించారు. మీడియా కూడా తప్పుడు ప్రచారానికి పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు.

మరోవైపు, మిర్‌పూర్, కోట్లి, ముజఫరాబాద్ నగరాల్లో వేలాదిగా ప్రజలు రోడ్లపైకి వచ్చి భారీ ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. అన్వర్ ప్రభుత్వ పాలన అసమర్థంగా ఉందని, ప్రజలను అణచివేస్తోందని పలు స్థానిక సంఘాలు ఆన్‌లైన్‌లో విమర్శలు గుప్పిస్తున్నాయి.

# సీఎం ను కలిసిన స్టార్ క్రికెటర్ తిలక్

**సీఎం కు క్రికెట్ బ్యాట్ ను బహూకరించిన తిలక్ వర్మ**
**అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్ : ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్ పై భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తన అద్భుత బ్యాటింగ్ తో పాకిస్తాన్ పై అదరగొట్టిన తిలక్ వర్మను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి తన క్రికెట్ బ్యాట్ ను తిలక్ వర్మ బహుకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ లకు దసరా కానుక

**పెండింగ్ బిల్లులు రూ.5కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం**

అమరావతి : ప్రభుత్వ పనులు చేసి.. బిల్లుల కోసం ఎదురుచూస్తున్న కాంట్రాక్టర్లకు సర్కార్ విజయ దశమి శుభవార్త అందించింది. ప్రభుత్వ పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లకు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం భారీ ఉపశమనం ఇచ్చింది. పెండింగ్ కాంట్రాక్ట్ బిల్లులకు సంబంధించి రూ.5 కోట్ల మేర నిధులను విడుదల చేస్తూ మంగళవారం ఏపీ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తొలి విడతలో భాగంగా రూ.5 లక్షల మేర పనులు చేసి.. బిల్లుల కోసం ఎదురు చూస్తున్న కాంట్రాక్టర్లకు సంబంధించిన బకాయిలు చెల్లించాలని ఏపీ సర్కార్ నిర్ణయం తీసుకుంది.

# స్థానిక సమరానికి సై



హైదరాబాద్,,(మనసులోమాట)సెప్టెంబర్30: స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో గ్రామాల్లో రాజకీయాలు వేడె క్కాయి. పల్లెల్లో పట్టు సాధించుకునేందుకు రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మెజార్టీ సీట్లు సాధించుకోవడమే లక్ష్యంగా ఎత్తుగడలతో ముందుకు సాగనున్నాయి. మొదటగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరగనుండటంతో నెలన్నర పాటు గ్రామా ల్లో ఎన్నికల వాతావరణం కనిపించనుంది.ఆ తర్వాత మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశం ఉంది. దీంతో రాజకీయ పార్టీలన్నీ విమర్శలు, ప్రతి విమర్శలకు కత్తులునూరుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి కొంత మేర కలసివ స్తాయి. చేసిన అభివృద్ధి, సంక్షేమంతో పాటు భవిష్యత్‌లో చేయాల్సిన పనులు చెప్పుకోవడానికి అధికార పక్షానికి అవకాశం ఉం టుంది. ఇక ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వైఫల్యాలు, అమలుకాని ఎన్నికల హామీలపై ప్ర భుత్వాన్ని ప్రశ్నిస్తూ ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తుంటాయి:హస్తం పార్టీకి ప్రచార అస్త్రాలు.ఇక అధికార కాంగ్రెస్ పార్టీ, స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు పటిష్టమైన ప్రణాళికలు రచిస్తున్నది. ఒక వైపు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతానికి చర్యలు తీసుకుంటూనే మరో వైపు బీఆర్ఎస్, బీజేపీపైన విమర్శల జోరు పెంచు తోంది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం, ఫార్ములా ఈ కారు రేసులో అవినీతి జరిగిందని, విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష కోట్లకు పైగా అవినీతి జరిగిందని విమర్శలతో పాటు బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది.పార్టీ అధికారంలోకి వచ్చాక అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రచారాస్త్రాలుగా మల్చుకోవాలని భావిస్తున్నది. ప్రధానంగా రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వరికి రూ. 500 బోనస్ , ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకురావడం వంటి అంశాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభావం చూపుతాయని అధికార కాంగ్రెస్ పార్టీ అం చనా వేస్తున్నదీంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత గృహవిద్యుత్, రూ. 500 లకే గ్యాస్, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించింది. అంతేకాకుండా గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన, ఫోర్త్ సిటీకి ఫౌండేషన్, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య అభివృద్ధి, మూసీ నదీ ప్రక్షాళన, ఇం టిగ్రేటెడ్ స్కూల్స్ వంటి కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్తామని కాంగ్రెస్ నేత లు చెబుతున్నారుఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయిం చారు. అయితే యూరియా సమస్యపై క్షేత్రస్థాయిలో కొంతమేర వ్యతిరేకత వచ్చినప్ప టికి.. కేంద్రంతో ఎప్పటికిప్పుడు సంప్రదింపులు నిర్వహించి యూరియా సమస్యను చాలా వరకు పరిష్కరించినట్టు భావిస్తున్నారు.

'బాకీ కార్డు'తో బీఆర్ఎస్ ప్రజల్లోకి..

ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా పార్టీ శ్రేణులను ఎప్పటికప్పుడు అప్రవ-ంత్తం చేస్తూనే ఉంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక .. ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు గెలుచుకోకపోవడంతో కొంతకాలం స్థబ్దతగా ఉన్నప్పటికి.. ఇప్పుడు ప్రభు త్వంపై విమర్శలు జోరు పెంచింప్రభు త్వం తీసుకొచ్చిన హైడ్రాతో పేదల బతుకులు ఆగమైనాయని, యూరియా కొరతను తీర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని క్షేత్ర స్థాయిలో ఆందోళలను చేపడుతూ పార్టీలో మరింత కదలిక తీసుకొచ్చే ప్రయ త్నం చేస్తున్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్‌లోని తన వ్యవసాయ క్షేత్రం నుంచే పార్టీ శ్రేణులను ఎన్నిక లకు సన్నద్ధం చేస్తున్నారఇక కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పార్టీ ముఖ్య నేతలు నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తు న్నారు. తద్వారా పార్టీ శ్రేణులను పనిలో పెడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో ప్రభుత్వం విఫలమైందని 'బాకీ కార్డు' పేరుతో వినూత్న కార్యక్ర మాన్ని బీఆర్ఎస్ చేపట్టింది. యూరియా కొరతతో రైతులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అది తమకు స్థానిక సం స్థల ఎన్నికల్లో కలిసి వస్తుందనే అభిప్రాయం తో గులాబీ నేతలున్నారు.

సత్తా చాటాలనే లక్ష్యంతో కమల దళం ..

లోకల్‌బాడీ ఎన్నికల్లో ఈసారి సత్తా చాటాలని కమల దళం ఉవ్విళ్లూరుతోంది. ఎన్నికల హామీలు నేరవేర్చడం, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీనే అంటూ ఆ పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. గ్రామాల్లో యువత మెజార్టీగా బీజేపీనే ఆదరిస్తున్నారని, పంచాయతీల్లో మెరుగైన స్థానాలు వస్తాయనే అంచనాతో ఉన్నారు.

20 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు చేసిందేమి లేదని, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు కేంద్ర వాటా ఉందన్న విషయాన్ని ప్రజలకు వివరించనున్నారు. వీటితో పాటు జాతీయ రహదారులు, కేంద్రం నిధులతోనే జాతీయ ఉపాధి హామీ పనుల వంటివి అమలవుతున్నాయనే విషయాన్ని ప్రజలకు వివరించాలనే ఆలోచనతో ఉన్నారు. అసెంబ్లీలో 8 మంది ఎమ్మెల్యేలతో పాటు 8 మంది ఎంపీలు కూడా ఉన్నందున ఆయా నియోజక వర్గాల్లో బీజేపీకి అనుకూల పవనాలు వీస్తాయని ఆ పార్టీ నాయకులు ఆశిస్తున్నారు.టికెట్ల కోసం మొదలైన ప్రయత్నాలు..

స్థానిక ఎన్నికల్లో టికెట్ సాధించేందుకు ప్రధాన పార్టీలకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు తమ ప్రయత్నాలను స్పీడప్ చేశారు. రాష్ట్ర పార్టీ ముఖ్య నేతల దగ్గర లాబీయింగ్ పెరిగినట్టు తెలుస్తున్నది. రిజర్వేషన్ల ప్రకారం తమకు కలిసి వచ్చే ఆయా సామాజికవర్గాల నేతలు టికెట్లపై తమ వాదనలు పార్టీ ముఖ్యుల దగ్గర వినిపిస్తూ టికెట్లు తమకే ఇవ్వాలని విజ్ఞప్తులు చేసుకుంటున్నారు. రిజర్వేషన్ల ద్వారా ఈసారి జనరల్ స్థానాలు తగ్గడంతో ఆ సీట్లపై భారీఎత్తున ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా అధికార పార్టీలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ బంధువులు, వారసులను రంగంలోకి దింపేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు గ్రామాల్లో పట్టున్న నాయకులను బరిలో దింపాలనే ఆలోచనతో ఉన్నారు. అన్ని పార్టీలకు చెందిన ఆశావాహులు మాత్రం గ్రామాల్లో వివిధ కార్యక్రమాలకు హాజరవుతూ గత కొన్ని నెలలుగా హడావుడి చేస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఆన్‌లైన్‌లో అయ్యప్ప ప్రసాదం




**శబరిమల (మనసులోమాట) సెప్టెంబరు30 :** అయ్యప్ప స్వామి భక్తులకు శుభవార్త. ఆన్‌లైన్ ద్వారా తమ ఇంటి నుంచే స్వామివారి ప్రసాదాలన్నింటినీ బుక్ చేసుకునే సదుపాయం మరో నెలలో అమలులోకి రానుంది. ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు లాంఛనంగా ప్రారంభించిన కౌంటర్ బిల్లింగ్ మాడ్యూల్ సాయంతో శబరిమలతో పాటు త్వరలో ట్రావెన్‌కోర్ సంస్థానం పరిధిలోని 1252 దేవాలయాల ప్రసాదాలనూ భక్తులు తమ ఇంటి నుంచే బుక్ చేసుకోవచ్చు. శబరిమల లాంటి రద్దీగా ఉండే దేవాలయాలకు నేరుగా వెళ్లలేని భక్తులకు ఈ సదుపాయం ఉపయోగకరంగా ఉంటుందని దేవస్థానం తెలిపింది. కౌంటర్ బిల్లింగ్ మాడ్యూల్ ఒక నెలలోపు పని చేయడం ప్రారంభిస్తుందని ఈ సందర్భంగా దేవస్వం బోర్డు అధ్యక్షుడు తెలిపారు.

## 21 వేల పుస్తకాలతో దుర్గాదేవి మండపం



**రాంచీ,(మనసులోమాట) సెప్టెంబరు30 :** రాంచీలో 'గురుకుల జ్ఞానవ్యవస్థ' ఇతివృత్తంతో ఏర్పాటుచేసిన దుర్గాదేవి పూజా మండపానికి భక్తులు బారులు తీరుతున్నారు. గ్రంథాలయాన్ని పోలి ఉన్న ఈ మండపంలో 21 వేల పుస్తకాల నడుమ దుర్గాదేవిని ప్రతిష్ఠించారు. వినూత్నంగా చేయడానికి ఏటా ప్రయత్నిస్తామని, ఈ సారి ఎంపికచేసిన 21 వేల పుస్తకాలతో గురుకుల సంప్రదాయ ఇతివృత్తంతో పండల్ నిర్మించామని నిర్వాహకులు తెలిపారు. వీటిలో మతగ్రంథాలు, రామాయణం, మహాభారతం, భగవద్గీత, రాజ్యాంగ నమూనా, హిందీ వర్ణమాల, సైన్స్, చరిత్ర, ఉద్యమంపై పుస్తకాలు వంటివి ఉన్నాయి. నేటి యువతకు మతగ్రంథాలపై అవగాహన కల్పించడం, ప్రజల్లో తగ్గుతున్న పుస్తక పఠన అలవాటును ప్రాచుర్యంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ మండపాన్ని నిర్మించా

### విమానం ఆలస్యం
## ఎయిర్‌పోర్టులో గర్బా ఆడిన ప్రయాణికులు



(మనసులోమాట) సెప్టెంబర్ 30:: సాధారణంగా ప్రయాణించాల్సిన విమానం ఆలస్యమైతే.. ప్రయాణికులు చిర్రుబుర్రులాడుతుంటారు. కానీ, అందుకు భిన్నంగా ఓ ఎయిర్ పోర్టులో ఎక్కాల్సిన విమానం ఆలస్యం కావడంతో ప్రయాణికులు అక్కడే గర్బా నృత్యం చేస్తూ కాలక్షేపం చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది.అసలేం జరిగిందంటే.. ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం గోవా నుంచి సూరత్‌కు వెళ్లాల్సిఉంది. కానీ, పైలట్ అనారోగ్యానికి గురవడంతో అది ఆలస్యమైంది. ఈక్రమంలో ఎయిర్‌పోర్టులోని ప్రయాణికుల్లో మయూర్ అనే వ్యక్తి తాను గర్బా ఆడేందుకు సూరత్ వెళ్లాలనుకున్నానని అక్కడి సిబ్బందితో చెప్పాడు. విమానం ఆలస్యం కావడంతో తాను గర్బాలో పాల్గొనలేకపోతున్నానని నిరుత్సాహానికి గురయ్యాడు. ఈవిషయం తెలుసుకొన్న ఇండిగో సిబ్బంది ఎయిర్‌పోర్టులో స్పీకర్‌లు ఏర్పాటుచేయగా.. అక్కడ ఉన్న ప్రయాణికులు గర్బా ఆడారు. ప్రయాణికులతో పాటు సిబ్బంది కూడా ఇందులో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోను కొందరు సోషల్ మీడియాలో పోస్టు చేయగా.. అదికాస్త వైరల్ అవుతోంది. విమానం ఆలస్యం కావడంతో నిరుత్సాహానికి గురైనా.. గర్బా నృత్యాన్ని ఆస్వాదించానని, ఇది మరచిపోలేని రోజు అని ఓ ప్రయాణికుడు పేర్కొన్నాడు.

# గాజాపై అమెరికా పరిష్కారానికి సై యుద్ధం ముగింపునకు సిద్ధమన్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

### ట్రంప్‌తో భేటీ తర్వాత ప్రకటన-ఖతార్‌కు క్షమాపణ

**వాషింగ్టన్,(మనసులోమాట) సెప్టెంబరు30 :** గాజాలో యుద్ధం ముగింపునకు అమెరికా సూచించిన 21 సూత్రాల శాంతి ఫార్ములాకు ఇజ్రాయెల్ దాదాపుగా అంగీకరించింది. వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో భేటీ అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ విషయాన్ని ప్రకటించారు. అయితే హమాస్ ఈ ప్రతిపాదనకు అంగీకరిస్తుందో లేదో అన్న అనుమానాన్ని వారు వ్యక్తం చేశారు. మరోవైపు ఇటీవల ఖతార్‌పై దాడి చేసినందుకు ఆ దేశానికి నెతన్యాహు క్షమాపణలు చెప్పారు. గాజాలో యుద్ధాన్ని ముగించడమే కాదు. పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు ఏర్పాట్లు జరగాలని కోరుకుంటున్నా. శాంతి కోసం మీ ప్రణాళికకు మద్దతు తెలుపుతున్నా. అయితే హమాస్ నుంచి మళ్లీ ఇజ్రాయెల్‌కు ముప్పు ఉండకూడదు. ఒప్పందంలో తొలి ఘట్టంగా.. గాజా నుంచి బలగాల దశలవారీ ఉపసంహరణ ఉంటుంది. వెంటనే 72 గంటల్లో బందీలను విడుదల చేయాలి. ఆ తరువాత అంతర్జాతీయ పాలకవర్గం ఏర్పాటు కావాలి. హమాస్ ఆయుధాలను వదిలేయాలి. గాజాను నిరాయుధీకరణ చేయాలి. అంతర్జాతీయ పాలకవర్గం విజయవంతమైతే యుద్ధాన్ని శాశ్వతంగా ముగిస్తాం. హమాస్ నిరాయుధీకరణకు అనుగుణంగా ఇజ్రాయెల్ గాజా నుంచి వైదొలగుతుంది. కానీ భవిష్యత్తు భద్రత దృష్ట్యా చుట్టు పక్కల మోహరించి ఉంటాం' అని నెతన్యాహు వివరించారు. ఈ ప్రణా ళికను హమాస్ అంగీకరించాల్సిందేనని, అలా జరగని పక్షంలో ఆ ఉగ్ర సంస్థను అంతం చేసి తీరతామని హెచ్చరించారు. యుద్ధం ముగియ బోతోంది. పశ్చిమాసియాలో త్వరలో యుద్ధం ముగియబోతోందని ట్రంప్, నెతన్యాహు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అమెరికా అధ్యక్షుడి ఒత్తిడి మేరకు ఖతార్ ప్రధాని అబ్దుల్ రహమాన్ బిన్ జస్సిమ్ అల్ థానికి నెతన్యాహు క్షమాపణలు చెప్పారు. ఇటీవల ఖతార్‌పై ఇజ్రాయెల్ దాడులపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమైన నేపథ్యంలో నెతన్యాహు దిగివచ్చారు.



## లండన్‌లో జాత్యహంకారుల వెర్రి చేష్టలు.. గాంధీ విగ్రహంపై పిచ్చి రాతలు



**లండన్,(మనసులోమాట) సెప్టెంబరు30 :** లండన్ లో జాత్యహంకారులు రెచ్చిపోయారు. మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పిచ్చి రాతలు రాశారు. గాంధీ జయంతి వేడుకలకు కొన్ని రోజుల ముందు ఇది చోటుచేసుకోవడం గమనార్హం.లండన్‌లోని టావిస్టాక్ స్క్వేర్ వద్ద ధ్యానం చేస్తున్నట్లుగా మహాత్మాగాంధీ విగ్రహం ఉంది. అక్టోబరు 2న గాంధీ జయంతి నేపథ్యంలో ఇక్కడ వేడుకలు జరగనున్నాయి. ఈ క్రమంలో అక్కడి జాత్యహంకారులు గాంధీ విగ్రహంపై భారత వ్యతిరేక రాతలు రాశారు. ఈ ఘటనను అక్కడి భారత రాయబార కార్యాలయం తీవ్రంగా ఖండించింది. ఈ చర్యను సిగ్గుచేటుగా అభివర్ణించింది. లండన్‌లోని టావిస్టాక్ స్క్వేర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద జరిగిన చర్య సిగ్గుచేటు. దీన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. అహింసా దినోత్సవానికి కొన్ని రోజుల ముందు జరిగిన ఈ ఘటన కేవలం విధ్వంసం మాత్రమే కాదు. మహాత్ముడి వారసత్వంపై జరిగిన హింసాత్మక దాడి. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను కోరుతున్నాం' అని కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈసందర్భంగా విగ్రహ గౌరవం పునరుద్ధరణపై చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది. కాగా.. ఈ ఘటనపై చర్యలు ప్రారంభించామని స్థానిక మెట్రోపాలిటన్ పోలీసులు పేర్కొన్నారు.

## కెనడా ఉగ్ర సంస్థల జాబితాలోకి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్

**ఒట్టావా,(మనసులోమాట) సెప్టెంబరు30 :** భయం, భయానక వాతావరణం సృష్టిస్తోందంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థల జాబితాలో చేరుస్తున్నట్లు కెనడా సోమవారం ప్రకటించింది. తమ దేశంలో హింస, ఉగ్రవాద చర్యలకు స్థానం లేదని కెనడా ప్రభుత్వం విడుదల చేసిన ఓ ప్రకటనలో దేశ ప్రజా భద్రతా మంత్రి గ్యారీ ఆనంద సంగరీ వెల్లడించారు. ముఖ్యంగా నిర్దిష్ట వర్గాలను లక్ష్యంగా చేసుకొని భయం, బెదిరింపు వాతావరణాన్ని సృష్టించే కార్యకలాపాలకు తమ దేశంలో చోటులేదన్నారు. భారత జాతీయ భద్రతా సలహాదారు(ఎన్ఎస్ఏ) అజీత్ దోభాల్ ఇటీవల కెనడా ఎన్ఎస్ఏ నథాలీ డ్రౌయిన్‌తో విస్తృత సంప్రదింపులు జరిపారు. ద్వైపాక్షిక సంబంధాల్లో సహకార స్ఫూర్తిని కొనసాగించాలని.. ఉగ్రవాదం, జాతీయ నేరాలపై పోరులో కలిసి పనిచేయాలని రెండు దేశాలు ఈ సందర్భంగా అంగీకరించాయి. ఈ క్రమంలో బిష్ణోయ్ గ్యాంగ్‌పై కెనడా ఉగ్రముద్ర వేయడం గమనార్హం. భారత్ సహ విదేశాల్లో హత్యలు, దోపిడీ, ఆయుధాలు, డ్రగ్స్ రవాణా వంటి నేర కార్యకలాపాలతో లారెన్స్ బిష్ణోయ్, అతని గ్యాంగ్ పేరుగాంచారు. ఎన్‌సీపీ నేత బాబా సిద్ధిఖీని దారుణంగా హత్య చేసిన బిష్ణోయ్ ముఠా.. ఇటీవల కపిల్ శర్మ కేఫ్‌పై రెండుసార్లు కాల్పులు జరిపింది. తాజా నిర్ణయంతో కెనడాలోని బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన ఆస్తులు, వాహనాలు, స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యక్రమాలకు నిధుల సేకరణ, వివిధ నేరాలకు సంబంధించిన కేసుల్లో బిష్ణోయ్ ముఠా సభ్యులను విచారించే అవకాశాలు ఉన్నాయి. కెనడాలోకి ప్రవేశించే బిష్ణోయ్ ముఠా సభ్యులపై ఆ దేశ పోలీసులు నిఘా ఉంచనున్నారు.



## ఇండోనేసియాలో కూలిన పాఠశాల భవనం



**ఇండోనేసియా (మనసులోమాట) సెప్టెంబర్ 30:** నిర్మాణంలో ఉన్న ఓ పాఠశాల భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోగా.. దాదాపు 65 మంది విద్యార్థులు శిథిలాల్లో క్కుకున్నారు. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. జావాలోని సిడోర్జో పట్టణంలో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల ఇస్లామిక్ పాఠశాల భవనం సోమవారం కుప్పకూలింది సోమవారం మధ్యాహ్న సమయంలో భారీ సంఖ్యలో విద్యార్థులు పాఠశాల భవనంలో ప్రార్థనల కోసం గుమిగూడారు. అదే సమయంలో భవనం కూలిపోవడంతో స్థానికులు 79 మంది విద్యార్థులను కాపాడారు. ఇంకా దాదాపు 65 మంది విద్యార్థులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. విద్యార్థులంతా 12 నుంచి 17 ఏళ్లలోపు ఉన్నట్లు తెలిపారు. ఈ ఘటనా స్థలంలో విద్యార్థుల కుటుంబాల రోదనలు మిన్నంటాయి.సంఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. శిథిలాలలో చిక్కుకొన్న విద్యార్థుల సంఖ్యను నిర్ధరించడానికి పోలీసులు పాఠశాల అధికారుల సాయం తీసుకుంటున్నట్లు సమాచారం. మూడు అంతస్తుల భవనంపై నాలుగో అంతస్తును నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీని నిర్మాణానికి మూడో అంతస్తులో భారీగా కాంక్రీటు వేయడంతో భవనం కూలిపోయిఉంటుందని అధికారులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. రెండు అంతస్తుల్లో తరగతులు నిర్వహిస్తుండగా.. కింది అంతస్తును ప్రార్థనా మందిరంగా వాడుతున్నట్లు పాఠశాల యాజమాన్యం వెల్లడించింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

## వందశాతం ఓఆర్ తో నాగపూర్ వందేభారత్

**హైదరాబాద్(మనసులోమాట) సెప్టెంబర్ 30:** భారతీయ రైల్వే శాఖ తీసుకున్న ఒక తెలివైన నిర్ణయం ఇప్పుడు సికింద్రాబాద్-నాగ్‌పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు కొత్త ఊపిరి పోసింది. ప్యాసింజర్ల రద్దీ లేదనే కారణంగా కోచ్‌ల సంఖ్యను తగ్గించి ఆ తరువాత రూట్ మ్యాప్‌లో చేసిన మార్పులు ఇప్పుడు అద్భుతమైన ఫలితాలనిస్తున్నాయి. ఈ ప్రణాళికాబద్ధమైన చర్యలకు రైల్వే శాఖ ఆలోచనకు సలాం కొట్టాల్సిందే.గత సంవత్సరం సెప్టెంబర్‌లో సికింద్రాబాద్-నాగ్‌పూర్ మధ్య వందేభారత్ సర్వీసు ప్రారంభమైనప్పుడు.. ఇది 20 కోచ్‌లతో నడిచిన దేశంలోనే రెండో సర్వీసుగా నిలిచింది. కానీ, ఆక్యుపెన్సీ రేషియో (సీట్ల వినియోగ నిష్పత్తి) 30 శాతం కూడా నమోదు కాకపోవడంతో.. రైల్వే శాఖ వెంటనే స్పందించి.. కోచ్‌ల సంఖ్యను కేవలం 8కి తగ్గించింది. దీంతో ఈ సర్వీసు మినీ వందేభారత్‌గా మారింది. అయితే.. కోచ్‌లు తగ్గించినా ఆక్యుపెన్సీ కేవలం 75 శాతం నుంచి 85 శాతం మధ్యనే ఉండిపోయింది. దీనిపై దృష్టి పెట్టిన రైల్వే శాఖ లోపం ఎక్కడుందో తెలుసుకునేందుకు ఒక సమగ్ర రూట్ సర్వే నిర్వహించింది.సర్వేలో తేలిందేమిటంటే.. ఈ రూట్‌లో అత్యధిక మంది ప్రయాణికులు నాగ్‌పూర్ లేదా సికింద్రాబాద్‌తో పాటు మంచిర్యాల మరియు సిర్పూర్-కాగజ్‌నగర్ ప్రాంతాల నుంచి ప్రయాణించాలనుకుంటున్నారు. కానీ.. ఈ రెండు ముఖ్యమైన పట్టణాల్లో రైలుకు హాల్ట్ లేదు. ప్రయాణికుల అవసరాలను గుర్తించిన రైల్వే శాఖ వెంటనే అప్రమత్తమై.. పది రోజుల క్రితం ఈ రెండు ప్రాంతాలలో స్టాప్‌లను అందుబాటులోకి తెచ్చింది.రైల్వే శాఖ తీసుకున్న ఈ వ్యూహ ఫలితం తక్షణమే కనిపించింది. స్టాప్‌లు అందుబాటులోకి వచ్చిన వెంటనే ఆక్యుపెన్సీ రేషియో ఒక్కసారిగా వంద శాతాన్ని మించింది. ప్రస్తుతం ఈ 8 కోచ్‌ల మినీ వందేభారత్‌లో సుమారు 550 సీట్లు ఉండగా.. 600కు పైగా టికెట్లు అమ్ముడవుతున్నాయి. ఇది రైల్వే అధికారులు ఎంత తెలివైన ఆలోచనతో పని చేశారో తెలియజేస్తుంది.కొత్త స్టాప్‌లు ప్రారంభించిన తరువాత రైల్వే శాఖకు అదనంగా వచ్చిన ఆదాయమే దీని సక్సెస్ ఫార్ములాను రుజువు చేస్తుంది. సెప్టెంబర్ 22న సికింద్రాబాద్-నాగ్‌పూర్ ట్రిప్‌లో మొత్తం 588 మంది ప్రయాణించారు. ఇందులో అత్యధికంగా నాగ్‌పూర్ (40 శాతం), ఆ తర్వాత మంచిర్యాలలో (18 శాతం) ప్రయాణికులు దిగారు. ఆ ఒక్కరోజు ఈ రెండు కొత్త స్టాప్‌ల ద్వారా రైల్వేకు అదనంగా రూ. 2.06 లక్షల ఆదాయం వచ్చింది.

## సేవకు ప్రతి'రూపాలు'


### వైవిధ్య వేషధారణలతో విరాళాల సేకరణ
### నిరుపేదకు ఇంటి నిర్మాణం కోసం యువ బృందం వినూత్న యత్నం



షట్టర్‌బాక్స్ బృందం సభ్యులు

**బెంగళూరు,(మనసులోమాట) సెప్టెంబరు30 :** శ్రీకృష్ణుడికి ఇష్టమైన అష్టమి రోజుల్లో కర్ణాటకలోని ఉడుపిలో.. కొందరు వివిధ వేషధారణల్లో వీధుల వెంట తిరుగుతూ విరాళాలు సేకరించే సంస్కృతి అందరినీ ఆకర్షిస్తోంది. ఇది పలువురు పేదలకు ప్రయోజనకారిగా మారింది. ఈ విధానాన్ని ఎక్కువ మంది తమ పొట్టకూటి కోసం ఉపయోగించుకుంటుంటే.. కొందరు మాత్రం దేవాలయాలు, బడులు, ఆసుపత్రుల కోసం విరాళాలు సేకరిస్తున్నారు. షట్టర్‌బాక్స్ యూట్యూబ్ ఛానెల్ నిర్వాహకులు, తుళు చిత్ర రంగ ఛాయాగ్రాహకులు సచిన్ శెట్టి తన మిత్రులతో కలిసి 'అష్టమి' సంస్కృతిని సేవకు వినియోగిస్తున్నారు. 'షట్టర్ బాక్స్ ఫిల్మ్ హెల్పింగ్ హ్యాండ్స్' పేరిట 30 మంది స్నేహితులు.. సినిమాలు, రంగస్థల నాటికల్లోని పాత్రలు, తుళు సంస్కృతిలోని దేవతల వేషాలను వేసుకుని.. వీధులు, దుకాణాలు, ఇళ్ల వెంట తిరిగి విరాళాలు సేకరించారు. కార్కళలోని పల్లియ గ్రామానికి చెందిన దైవ నర్తకులు, జానపద కళాకారుల కోసం ఇళు నిర్మించాలనే లక్ష్యంతో ఈ విరాళాల సేకరణకు పూనుకున్నారు. పల్లియ గ్రామంలో 95 ఏళ్ల మాయవ్వ దైవ నర్తకులకు సహాయకురాలిగా, జానపద కళాకారిణిగా ఎన్నో ప్రదర్శనలిచ్చారు. ప్రభుత్వ పింఛనుతోనే వృద్ధాప్యంలో బతుకీడుస్తున్న ఆమె చిన్న గుడిసెలో నివసిస్తున్నారు. మాయవ్వకు ఇల్లు నిర్మించాలని సచిన్ శెట్టి బృందం నిర్ణయించింది. 2 రోజుల పాటు బృంద సభ్యులు ఇల్లిల్లూ తిరిగి రూ. 15 లక్షల విరాళాలు సేకరించారు. ఆ డబ్బుతో 800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకంటే ముందు పేద కళాకారిణికి ఇల్లు నిర్మిస్తున్నట్లు తమ యూట్యూబ్ ఛానెల్‌లో ప్రచారం చేసిన సభ్యులు.. దాతల నుంచి మరో రూ. 5 లక్షలు సమీకరించారు. వాటినీ ఇంటి నిర్మాణానికే వెచ్చించనున్నారు. కరోనా సమయంలో ఆహార కిట్లు అందించిన హెల్పింగ్ హ్యాండ్స్ బృందం.. 2022లో రూ. 10.5 లక్షలు సేకరించి గుండె జబ్బుతో బాధపడుతున్న ఓ చిన్నారికి శస్త్రచికిత్స చేయించింది. ఆ తర్వాతి ఏడాది 'హొసబెళకు' అనే ఆశ్రమం కోసం స్థలాన్ని అందించేందుకు వేషాలు ధరించి విరాళాలు పోగుచేసింది. 'మేమంతా మా వృత్తులతో జీవన సాగిస్తున్నాం. ఏటా రెండు, మూడు రోజులు ఇతరుల కోసం శ్రమిస్తామంతే. మేం ధరించే వేషాలు.. పేదల బతుకులకు ఆసరాగా మారుతున్నాయంటే అంతకు మించిన సంతోషం ఏముంది?' అంటున్నారు సచిన్ శెట్టి. హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా యూట్యూబ్‌లో ఏడాదంతా సామాజిక సేవ కోసమే వీడియోలు చేస్తున్నట్లు తెలిపారు.

### పద్మశ్రీ అవార్డు గ్రహీత
## ఇల్లు కూల్చివేతపై రాజకీయ దుమారం



**ఉత్తరప్రదేశ్,(మనసులోమాట) సెప్టెంబర్ 30:** ఒలింపియన్, మాజీ హాకీ ఆటగాడు మహమ్మద్ షాహిద్ ఇంటిలో కొంతభాగాన్ని వారణాసి అధికారులు కూల్చేశారు. ఇది కాస్త రాజకీయ దుమారం రేపుతోంది. ఈ చర్యను ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. ఉత్తరప్రదేశ్ లోని అధికార భాజపాపై మండిపడుతున్నాయి1980 ఒలింపిక్స్‌లో భారత్ స్వర్ణపతకం సాధించిన జట్టులో షాహిద్ సభ్యుడు. 2016లో ఆయన మృతి చెందాడు. కాగా షాహిద్ పూర్వీకుల ఇల్లు కచేరీ- సంధహా మార్గంలో ఉంది. రోడ్డు విస్తరణలో భాగంగా ఆ ఇంటిలోని కొంత భాగాన్ని అధికారులు బుల్డోజర్లతో కూల్చివేశారు. ఈక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్ అధికార ప్రభుత్వంపై మండిపడ్డారు. 'పద్మశ్రీ మహమ్మద్ షాహిద్‌రాయ్ ఇంటిని భాజపా ప్రభుత్వం నేలమట్టం చేసింది. ఇది కేవలం ఇల్లు కాదు, దేశ క్రీడా వారసత్వానికి నిదర్శనం. కాశీలోని ప్రముఖులను అవమానించే భాజపా ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరు' అని ఎక్స్‌లో పోస్టు పెట్టారుఇక, ఆజాద్ సమాజ్ పార్టీ చీఫ్, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ కూడా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భాజపా బుల్డోజర్ ప్రభుత్వానికి మానవత్వం, దేశ వీరులపై గౌరవం లేదంటూ మండిపడ్డారు. అయితే, ఈ కూల్చివేతకు సంబంధించి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని షాహిద్ భార్య పర్వీన్ పేర్కొన్నారు. దీనికి సంబంధించి తమకు నష్టపరిహారం కూడా అందిందన్నారు.

## మాల్డోవా ఎన్నికల్లో ఈయూ అనుకూల తీర్పు

**చిసినావు (మాల్డోవా)(మనసులోమాట) సెప్టెంబర్ 30:** తూర్పు ఐరోపా మాల్డోవాలో జాతీయ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఒకనాటి అగ్రరాజ్యమైన సోవియెట్ యూనియన్‌లో భాగమైన మాల్డోవా ప్రజలు తాజా ఎన్నికల్లో రష్యా అనుకూల పార్టీలను చిత్తుగా ఓడించడం గమనార్హం. ఇక్కడి ప్రజలు తమ వ్యవహారాల్లో రష్యా జోక్యాన్ని తిరస్కరించి యూరోపియన్ యూనియన్‌కు అనుకూలమైన తీర్పు ఇచ్చారు. ఈ ఎన్నికలో పార్టీ ఆఫ్ యాక్షన్ అండ్ సాలిడారిటీ (పీఏఎస్)కు 50.1 శాతం ఓట్లు వచ్చాయి. రష్యా అనుకూల పార్టీగా పేరుబడిన పేట్రియాటిక్ ఎలక్టోరల్ బ్లాక్ కేవలం 24.2 శాతం ఓట్లు సాధించుకోగలిగింది. మితవాద పార్టీ అయిన డెమాక్రసీ అట్ హోమ్ పార్టీ కూడా గణనీయ సంఖ్యలో ఓట్లు సాధించింది. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో ఇక ప్రభుత్వ ఏర్పాటుపై అందరి దృష్టి నిలిచింది. సాధారణంగా మాల్డోవా అధ్యక్షుడు అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీకి చెందిన వ్యక్తిని ప్రధానమంత్రిగా నియమిస్తారు.

# కోల్‌కతా దసరా.. రూ.10 వేల కోట్ల పండగ

**'కోల్‌కతా'(మనసులోమాట) సెప్టెంబర్ 30:** దేశమంతా నవరాత్రుల కళే! అయినా 'కోల్‌కతా' పేరే ప్రముఖంగా వినపడుతుంది.దసరా వేడుక చూడాలంటే అక్కడికే వెళ్లాలన్నంత ప్రాచుర్యం.ఎందుకలా? ఏమిటక్కడ ప్రత్యేకతకోల్‌కతాకు ఉన్న మరో పేరు 'సిటీ ఆఫ్ జాయ్'. అక్కడి నవరాత్రుల ఉత్సవాలను చూస్తే ఆ పేరు ఎందుకు వచ్చిందో, విదేశీ పర్యాటకులూ ఎందుకు ఆకర్షితులవుతారో అర్థమవుతుంది. నవరాత్రుల్లో కోల్‌కతాలో వాడలన్నీ ఆర్ట్ గ్యాలరీలుగా మారిపోతాయి. అమ్మవారి మండపాల (పండాల్)ను తీర్చిదిద్దడానికి సంప్రదాయ కళాకారులతో పాటు ఆర్కిటెక్ట్‌లూ రంగంలోకి దిగుతారు. వెదురు, వస్త్రాలతో థీమాటిక్ ఆర్ట్‌వర్క్‌లుగా తీర్చిదిద్దుతారు. వీటికి జతగా చేసే లైటింగ్ డెకరేషన్ చూడటానికి రెండు కళ్లు చాలవు. దుస్తులు, వివిధ ఆహార పదార్థాలు, అలంకరణ వస్తువులతో ఏర్పాటు చేసిన బజార్లతో ఎటు చూసినా సందడే.చాలామంది పెళ్లిళ్లు కుదిరేదీ ఇక్కడేబెంగాలీ సంప్రదాయానికి చిరునామాగా మారిన ఈ ఉత్సవంలో.. ప్రజలు అమ్మవారిని కుమార్తెగా, ఆడపడుచుగా భావిస్తారు. ఆమెకు నచ్చినవి ప్రసాదాలుగా వండిపెడతారు. నృత్యాలతో ఆనందింపజేస్తారు. అమ్మవారి మండపాలను పెళ్లి అడ్డాలుగానూ భావిస్తారు. చాలామంది పెళ్లిళ్లు ఇక్కడే కుదురుతాయి మరి. ఢాకీల డోలు వాయింపుతో నృత్యాలు చేయడం, చేతిలో ధునితో మహిళలు ఆడిపాడే తీరు, ఇంటి ఆడపడుచును సాగనంపుతున్నట్లుగా అమ్మవారిని నిమజ్జనానికి పంపడం ఇవన్నీ ఏ విదేశీ కార్నివాల్‌కి తీసిపోవు. దసరా రోజు మహిళలు ప్రత్యేకంగా ఆడే సిందూర్ ఖేలాకీ ప్రాచుర్యం ఎక్కువే. ఇవన్నీ వెరసే 2021లో ఈ ఉత్సవానికి యునెస్కో గుర్తింపూ లభించింది. మరి ఈ స్థాయిలో ఉత్సవాలంటే ఊరికే వస్తాయా? ఖర్చు కూడా దానికి తగ్గట్టే రూ. 8-10 వేల కోట్లని అంచనా. ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలకు చేసిన ఖర్చంత అన్నమాట.






మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
EDITORIAL

## సాంకేతిక విప్లవం ఈ -లైబ్రరీ

విద్య మానవ జీవితానికి వెలుగు. కేవలం అక్షరాలు నేర్చుకోవడం మాత్రమే కాదు, అది ఆలోచనా విధానా న్ని, దృక్పథాన్ని మార్చే శక్తి. విద్య మనిషికి మంచి,చెడుల మధ్య తేడాను గుర్తించే వివేకాన్నిస్తుంది. సమాజంలో గౌరవం, మంచి ఉద్యోగం, ఆర్థిక స్థిరత్వం వంటివి పొందడానికి విద్యే ప్రధాన మార్గం. చదువు ద్వా రా మనం ప్రపంచాన్ని విస్తృతంగా అర్థం చేసుకోగలుగుతాంఇది మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది, కొత్త అవకాశా లను సృష్టిస్తుంది. ఒక మనిషి జీవితంలో మార్పు తీసుకురావాలన్నా, ఒక సమాజం అభివృద్ధి చెందాలన్నా, ఒక దేశం ప్రగతి సాధించాలన్నా చదువు చాలా అవసరం. అందుకే చదువును ఎల్లప్పుడూ గౌరవించి, దాని విలువను గుర్తించావిద్యకు మూలం పుస్తకం. చదువు ద్వా రా మనం పొందే జ్ఞానం, ఆలోచనల వికా సం, దృక్పథంలోని మార్పులకు పుస్తకాలే ప్రధాన సాధనాలు. అవి మనకు కేవలం సమాచారాన్ని మాత్రమే కాకుండా, ప్రపంచంలోని వివిధ సంస్కృతులు, చరిత్రలు, విజ్ఞాన శాస్త్రాల గురించి లోతైన అవగాహ న అందిస్తాయిఒక పుస్తకం మనల్ని సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లి, ఊహించని అనుభవాలను పరిచయం చేస్తుంది. మం చి పుస్తకాలు మనిషిలోని సృజనాత్మకత ను, విమర్శనాత్మక ఆలోచనా శక్తిని పెం పొందిస్తాయి. విద్య ద్వారా మనం సాధించాలనుకునే లక్ష్యాలకు, పుస్తకాలు దారి చూపే దిక్సూచిలా పనిచేస్తాయి. అందుకే, విద్యను గౌరవించినట్లే, దానికి ఆధారం అయిన పుస్తకాలను కూడా మనం అమితంగా ప్రేమించి, చదకొత్త హంగులు జోడివిద్యకు మూలమైన పుస్తకాలను ఒకే చోట అందుబాటులో ఉంచే గ్రంథాలయా లు జ్ఞాన కేంద్రాలుగా నిలిచాయి. ఇవి కేవ లం చదువుకునే స్థలాలు మాత్రమే కాకుం డా, సామాజిక మార్పునకు వేదికలు కూ డా. గ్రంథాలయాల్లో సాహిత్యం, చరిత్ర, విజ్ఞాన శాస్త్రం, తత్వశాస్త్రం, కళలు వంటి అనేక రంగాలకు సంబంధించిన వేలాది పుస్తకాలు లభిస్తాయి. వీటితో పాటు, పత్రికలు, జర్నల్స్, నిఘంటువులు, ఎన్సైక్లోపీ డియాస్, డిజిటల్ వనరులు కూడా అం దుబాటులో ఉంటాయి. నేటి కాలంలో గ్రంథాలయాలు ఉన్నప్పటికీ వెళ్లి చదువుకునే తీరిక అందరికీ దొరకడం లేదఉద్యో గ రీత్యా అది సాధ్యపడటం లేదు. కానీ కొందరిలో చదవాలనే తపన ఉంటుంది. అందుకే ఈ సమస్యను గుర్తించి ఓయూకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆనం దం దుర్గా ప్రసాద్ అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను జోడించి ఈనలైబ్రరీని తీసుకొచ్చారఆన్లైన్ గ్రంథా లయాల ఏర్పాటు అనేది నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్న ఆయన ఒక అద్భుతమైన పరిష్కారాన్ని అందించా రు. 'ఈ తెలంగాణ' అనే పేరుతో ఒక ఆన్లైన్ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. పాఠకులను, విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఈలైబ్రరీ తెలంగాణ వెబ్సైట్ను.. 'అందరికీ విద్య, ఉద్యోగ అవకాశాల సమాచారం' అనే నినాదంతో దుర్గా ప్ర సాద్ దీనిని రూపొందించి చదువుకునే సు లువైన మార్గానికి తెర తీశాంఈలైబ్రరీ ఆద్యుపుస్తకం నేర్పే విజ్ఞానంతో ప్రపంచాన్ని జయించొచ్చు అని బలంగా నమ్మిన వ్యక్తి ఆనందం దుర్గాప్రసాద్. నిరంతరం ఏదో సాధించాలనే తపనతో తన జీవన ప్రయా ణం ఆరంభమైంది. సూర్యాపేట జిల్లాలోని నేరేడుచర్ల మండలం.. జానలదిన్నె అనే మారుమూల గ్రామంలో పుట్టిన దుర్గాప్రసాద్ ఎంతో కష్టపడి చదువుకున్నారు. అనంతరం డిగ్రీ కళాశాలలో లైబ్రేరియన్గా ఉద్యోగాన్ని సాధించాంఇక ఉస్మా నియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్డీ పట్టాను అందుకున్న దుర్గా ప్రసాద్ దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో నిర్వ హించిన జాతీయ సెమినార్లలో పరిశోధన పత్రాలను సమర్పించి ప్రశంసలు అందుకున్నారు. దుర్గా ప్రసాద్ చేస్తున్న నిస్వార్థ కృషిని తెలంగాణ ప్రభుత్వం గుర్తించి తెలంగాణ స్టేట్ లెవెల్ బెస్ట్ లైబ్రేరియన్ పుర-స్కారాన్ని మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా అందుకున్నారతాను చదువుకుంటున్న రోజుల్లో పుస్తకాల కోసం పడిన ఇబ్బందులు, ఉ ద్యోగ సమాచారం తొందరగా తెలియక మారుమూల ప్రాంతాల్లో సరైన సమాచారం అందక తాను పడిన ఇబ్బంది.. భవిష్యత్తులో ఏ ఒక్కవిద్యార్థి ఎదుర్కోకూడదని భావించారు. ఈ తరుణంలోనే తన మదిలో ఉద్భవించిన ఒక సాంకేతిక విప్లవమే ఈ- లైబ్రరీ తెలంగపధాన ఉద్దేశం అదేవిద్యార్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దాలని విద్యార్థులకు తాజా సమాచారాన్ని పైసా ఖర్చు లేకుండా అరచేతిలోకి అందివ్వాలనే ఆలోచన నుంచి ఆవిష్కృతమైంది ఈ -లైబ్రరీ తెలంగాణ. ఈ రోజుల్లో తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు, ఉండడానికి ఇల్లు ఎంత అవసరమో అంతకు మిం చిన అత్యవసర వస్తువుగా స్మార్ట్ ఫోన్ తన స్థానాన్ని అంతగా స్థిరపర్చుకుంది. మాన వ జీవితంలో మొబైల్ ఫోన్ లేకుండా ఒక్కరోజు కూడా గడపలేక పోతారు.ఈ ఆలో చనతోనే దుర్గాప్రసాద్ విద్యార్థులకు ఎం తో విలువైన సమాచారాన్ని వారి అరిచేతిలోకి వచ్చి వాలిపోయేలా ఈ -లైబ్రరీ తెలం గాణను తీర్చిదిద్దారు. ఈ లైబ్రరీ తెలంగాణ వెబ్సైట్ ద్వారా ఇప్పటివరకు 153 దేశాల (అమెరికా, బ్రిటన్, జపాన్, రష్యా, సింగపూర్) విద్యార్థులు, విద్యావేత్తలు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు దీనిని వినియోగించుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ వెబ్సైట్ 9,52,742 మం ది పేజీ వీక్షకులను కలిగి ఉంది. ఇంతటి ఘనత సాధించడం మన తెలంగాణకు గర్వకారణంఏమిటీ ఈ లైబ్రరీ?గామస్థాయి నుంచి ప్రపంచస్థాయిలో జరిగే ఏ విషయమైనా కరెంట్ అఫైర్స్ రూపంలో తెలుసుకోవచ్చు. రాష్ట్ర ప్రభు త్వం, కేంద్ర ప్రభుత్వాలు విడుదల చేసే పలు రకాల నోటిఫికేషన్లకు సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు వెబ్సైట్ లింకులను కూడా పొందుపరిచారు. పలు రకాల ఉద్యోగ నియామక పరీక్షలు, వివిధ విశ్వవిద్యాలయాలు నిర్వహించే పీజీ, పీహెచ్డీ పరీక్షలకు సంబంధించిన గత ప్రశ్నా పత్రాల అలాగే ఉద్యోగాల కోసం అర్జీలు పెట్టుకోవడానికి పలు రకాల వెబ్సైట్లలో లింకులను ఈ లైబ్రరీ తెలంగాణాలో పొందుపరిచారు. ఈ లైబ్ర రీ తెలంగాణ నుంచి ముఖ్యమైన సమాచారం ఏదైనా ఉంటే పీడీఎఫ్ రూపంలో డౌన్లోడ్ చేసుకునే సదుపాయం కల్పించారు.

# వృద్ధాప్యం మరో పసితనం

## ఆర్తారావ మందిరాలు - పండుటాకు జీవితాలు




ఒకప్పుడు వృద్ధులు అంటే.. పెద్దవాళ్ళని, ఆప్యాయత, గౌరవం, మర్యాద ఉండేవి. వారు సమాజ సంప్రదాయాలను, గత కాలపు ఆనవాళ్లను, సంస్కృతిని కొనసాగించే వారదులు. యువతరానికి జ్ఞానంతో పాటు, మంచి చెడులు నేర్పి అనుభవసారాన్ని అందించే ఆదర్శవంతులు. అయితే ఆధునిక పోకడలతో ప్రస్తుత కాలంలో వృద్ధులు చాలా దుర్భరంగా ఉన్నారు. దారిద్రక్క చెట్టు క్రింద ఆరిన కుంపటి విధాన.. ముగ్గుబుట్టవంటి తల..ముడతలు పడిన దేహం, కాంతిలేని గాజుకళ్ళు. వేదనతో నిండిన మనస్సు.. ఇది ఒక ఒక వృదార్ధ జీవిత యధార్ధ దృశ్యం, నిత్యం మనకు కన్పించేవి ఎన్నో..మ= ఎన్నో. నేటి కాలంలో వృద్ధాప్యం ఒక శాపంగా మారింది. కుటుంబవ్యవస్థలు దెబ్బతిన్న రోజులు ఇవి. మానవ సంబంధాలన్ని ఆర్థిక సంబంధాలుగానే మిగులుతున్నాయి. తల్లిదండ్రులు భారమై...అనాథ ఆశ్రమాలకు పిల్లలు దిగబెడుతున్నారు. నిజానికి ఆ పిల్లలే అనాథలౌతున్నారని తెలియక కన్నులు తెరవటం లేదు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న నిర్వహించబడుతుంది. పెద్దల పట్ల నేటితరం చూపిస్తున్న వ్యవహారశ్కెలిని పరిగణనలోకి తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో ఈ సమస్యను చర్చించి వృద్ధుల దినోత్సవాన్ని జరుపుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించారు. మొట్టమొదటిసారిగా వియన్నాలో 1984లో వయో వృద్ధుల గురించి అంతర్జాతీయ సదస్సు నిర్వహించబడింది. సీనియర్ సిటిజన్ అనే పదం కూడా ఇదే సదస్సులో మొదటిసారిగా వాడడం జరిగింది. మొదటిసారిగా 1991, అక్టోబర్ 1న ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. 1950లో మనిషి సగటు ఆయుర్దాయం 46 సంవత్సరాలు, అది- 2010లో 68 ఏళ్లకు పెరిగింది. రానున్న రోజుల్లో ఇంకా పెరిగే అవకాశం ఉంది. ప్రపంచంలో 2019లో 65 ఏళ్లు దాటినవారి సంఖ్య 70.3 కోట్లు. అది 2050 నాటికి 150కోట్లకు చేరుకునే అవకాశం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. వైద్య ఆరోగ్య రంగంలో సాంకేతికత అభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణపై సమాజంలో పెరిగిన అవగాహన మనుషుల ఆయుర్దాయాన్ని పెంచింది. వృద్ధాప్యం మరో పసితనం లాంటిది. చిన్న పలకరింపును కోరుకునే వయసు వారిది. ఆత్మీయుల ఎంతగానో ఎదురుచూపులు చూసే మనసు వారిది. ఈరోజుల్లో ఏకాకుల్లా వృద్ధాశ్రమాల్లో నెట్టివేయబడుతున్నారు. కొందరు మావీధిలో తిరుగుతుంటే తెచ్చామని....అనాథ ఆశ్రమాలలో ఉంచుతున్నారు. ప్రేమ, ఆత్మీయత ల్లేని సంసారాల వల్ల, ఉద్యోగాల పేరిట దూరమైపోయిన కోడుకు- కోడళ్ల వల్ల గృహసంబంధమైన వివాదాల వల్ల దూరంగా ఉంటున్నారు. కారణమేద్కెనా ఫలితం మాత్రం పండుటాకుల్కెన తల్లిదండ్రుల మీద పడుతోంది. అమ్మా అన్న పిలుపుకోసం 'నాన్నా' అన్న పలకరింపు కోసం గుండెల్ని అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ఇతివృత్తం " గౌరవంతో వృద్ధాప్యం, ప్రపంచవ్యాప్తంగా వృద్ధులకు సంరక్షణ మరియు సహాయ వ్యవస్థలను బలోపేతం చేయడం యొక్క ప్రాముఖ్యత ". వృద్ధాప్య శాస్త్రం, వృద్ధాప్య శాస్త్రంలో శిక్షణ మరియు విద్యా అవకాశాలను పెంచడం, ప్రపంచవ్యాప్త సంరక్షణ కార్మికుల కొరతను పరిష్కరించడం మరియు సంరక్షకుల సహకారాన్ని గుర్తించడం యొక్క తక్షణ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పిలుపు. ఈ స్మారక కార్యక్రమం సంరక్షణ కార్మికుల కొరత యొక్క ప్రపంచ ప్రభావాన్ని సంరక్షకులు, సంరక్షణ గ్రహీతల మానవ హక్కులను రక్షించడం ప్రాముఖ్యతను, వృద్ధుల గౌరవం, నమ్మకాలు, అవసరాలు మరియు గోప్యతను గౌరవించే సంరక్షణకు వ్యక్తి-కేంద్రీకృత విధానాలను ప్రోత్సహించడం, వారి సంరక్షణ, జీవన నాణ్యత గురించి నిర్ణయాలు తీసుకునే హక్కు కోసం వాదించడం యొక్క ప్రాముఖ్యతను కూడా హైల్కెట్ చేస్తుంది. వివిధ రంగాల్లో అపార అనుభవంతో కూడిన వారి మేధాజ్ఞానాన్ని ఉ పయోగించుకొంటూ, భవిష్యత్ తరాలకూ అందించాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం, ప్రస్తుత, భవిష్యత్ తరాల కోసం వృద్ధుల హక్కులను పరిరక్షించడానికి నిబద్ధతలను సమీకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. అయినా మానవవిలువలు మంటగలిసిపోతున్నాయి. తల్లిదండ్రులు మన బాధ్యత అని విస్మరించి భారంగా చూస్తూ..విలాసాలకు, విందులకు...అడ్డంకిగా ఉన్నారని వారిని వృద్ధాశ్రమాలలో చేర్పిస్తున్నారు. ఒక తడవ ఆలోచిస్తూ చిన్నప్పుడు మమ్మల్ని వసతిగృహంలో పెట్టలేదా? అని ప్రశ్నిస్తున్నారు. వారి ఆస్తికి వారసులుగా ముందుకు వస్తారు. కానీ, వారి అస్తిత్వాన్ని మాత్రం ఒప్పుకోరు. ప్రభుత్వాలు, ఐక్యరాజ్యసమితి సంస్థలు మానవ హక్కులకు జీవన విధాన విధానాన్ని అవలంబించాలని కోరారు, ఇందులో పౌర సమాజం, సంస్థలు, వృద్ధుల చురుకైన భాగస్వామ్యం ఉంటుందని వివరించారు. కానీ ఏ ఫలితాలు వృద్ధుల వరకు చేరటం లేదు. సీనియర్ సిటిజన్ కార్డు ఇచ్చినా...ఇంకా ఆ రిజర్వేషన్లు అమలు చేయటం లేదు.

వయసు పెరిగే కొద్దీ, ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం వారి జీవనశ్కెలిని సర్దుబాటు చేసుకోవడం చాలా అవ-సరం. అధిక ఫైబర్ కలిగిన ఆహారాలు తీసుకోవడం, వేయించిన ఆహారాలకు దూరంగా ఉండటం, విటమిన్ డి-ఫోర్టిఫైడ్ పానీయాలు తాగడం, రోజంతా హైడ్రేటింగ్ ద్రవాలు తాగడం మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కీలకం. మూత్రాశయ నియంత్రణ మరియు సురక్షితమైన శారీరక శ్రమ గురించి వైద్యుడిని సంప్రదించాలి. ఆనందించే కార్యకలాపాలను ఎంచుకోవడం మరియు కుటుంబం, స్నేహితులు మరియు సమాజంతో కనెక్ట్ అవ్వడం వ్యక్తిగత సంరక్షణతో సమానంగా ముఖ్యం. అయితే అవకావాలు లేకపోవడం.. వారిని ఇంటినుండీ నెట్టివేస్తున్నారు. రోగాలు, అనారోగ్య కారణాలు సాకుగా చూపి వారిని చీధరించుకుంటున్నారు. మానవ జీవన ప్రయాణంలో వృద్ధాప్యం ఒక మజిలీ ..అనివార్యం. కానీ, దానినే విస్మరిస్తున్నారు. కేంద్రం 32 వృద్ధాశ్రమాలు కేటాయించగా గత ఏడాది 21 ఆశ్రమాలు మన రాష్ట్రానికే కేటాయించారు. నిజానికి ప్రతీ జిల్లాలో కనీసం మూడు ఆశ్రమాలు నడుస్తున్నాయి. ఇప్పటికైనా అనాథులుగా నెట్టివేసే పిల్లల మీద చర్యలు తీసుకుంటే ఆ సంఖ్య తగ్గచ్చు. తల్లిదండ్రుల ప్రాముఖ్యత, అనుభవాలు భావితరాలకు దారులు వేస్తాయన్న సత్యాన్ని నేటి తరం మరిచిపోకూడదు.

**ఎం.విజయ భాస్కర్ విజయనగరం**
**(వృద్ధుల దినోత్సవం సందర్భంగా.**
**...మనసులో మాట ప్రత్యేక వ్యాసం)**

## ఉదయం వేళల్లో గుండెపోటు ప్రమాదం ఎక్కువ ..!



అమరావతి : ఇటీవల కాలంలో గుండెపోటు మరణాలు ఎక్కువవుతున్నాయి. చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు వయసుతో సంబంధం లేకుండా కార్డియాక్ అరెస్ట్ తో ఆకస్మిక మరణాలు పెరుగుతున్నాయి. ఆటలాడుతూ ఒకరు, జిమ్ లో వర్కవుట్ చేస్తూ మరొకరు.. రన్నింగ్ చేస్తూ, మార్నింగ్వాక్ చేస్తూ %ా% తింటూ కొందరు ఇలా గుండెపోటుతో చనిపోతున్నారు. ఈ మరణాల్లో ఎక్కువ ఉదయం వేళల్లో జరిగినవే అని డాక్టర్లు చెబుతున్నారు.

కార్డియాలజిస్టులు ఏం చెబుతున్నారంటే ?

ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం %ా%2022 లో 19.8 మిలియన్ల మంది గుండె సంబంధ వ్యాధులతో చనిపోయారు. ఇది ప్రపంచవ్యాప్తంగా జరిగిన మొత్తం మరణాలలో దాదాపు 32 శాతం. వీటిలో 85 శాతం మరణాలు గుండెపోటు, స్ట్రోక్ కారణంగా సంభవించాయి. గుండెకు రక్తం, ఆక్సిజన్ను పంపే ధమనిలో అడ్డంకులు ఏర్పడినప్పుడు గుండెపోటు సంభవిస్తుఉదయమే ఎక్కువ ఎందుకంటే ?

ఉదయం వేళల్లో శరీరం సహజ ప్రతిస్పందనకు మేల్కొనే సమయంలో గుండెపై ఒత్తిడి పడుతుందంటున్నారు డాక్టర్లు. మనం ఉదయం మేల్కన్నప్పుడు శరీరం కార్టిసాల్లో పెరుగుదలను ప్రేరేపిస్తుంది.. ప్లేట్లెట్లు అంటుకుంటాయి. రక్తపోటు పెరుగుతుంది. నిద్ర లేచిన 0-నుంచి 100 సెకన్లలో కార్డియాక్ అరెస్ట్ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, ముఖ్యంగా ఉదయం 7 గంటలనుంచి 11 గంటల మధ్య కాలంలో ఇది ఎక్కువ అని డాక్టర్లు చెబుతున్నారు. అదేవిధంగా సాయంత్రం 5 గంటలనుంచి 6 గంటల మధ్య లో కూడా గుండెపోటు ప్రమాదం ఉందని అంటున్నారు. చాలా గుండెపోటులు కార్టిసాల్ పెరుగుదల, ప్లేట్లెట్ అంటు పెరగడం, రక్తపోటు పెరుగుదల గుండెపోటు, ఆకస్మిక గుండె మరణాల ప్రమాదాన్ని పెంచుతుందని డాక్టర్లు చెబుతున్నారు.డాక్టర్ల హెచ్చరిక%ా %గుండెను రక్షించడంలో, హృదయ సంబంధ సంఘటనల ప్రమాదాలను తగ్గించడంలో మనకు సహాయపడే సున్నితమైన ఉదయం దినచర్యను అవలంభించాలని డాక్టర్లు స్పష్టం చేస్తున్నారు. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే మేల్కొన్న వెంటనే చేయవలసిన, చేయకూడని కొన్ని విషయాలను సూచించారుడాక్టర్ల సూచనలుఉదయం లేచిన వెంటనే ఖాళీ కడుపుతో కాఫీ తాగడం, హైడ్రేషన్ చేయకపోవడం, లేచిన వెంటనే మందులు వేసుకోవద్దు. వెంటనే పనిలోకి దిగడం మానేయాలి. మన గుండెకు అత్యంత రక్షణ అవసరమైన సమయం అదే అని అంటున్నారు డాక్టర్లులేచిన వెంటనే ముందుగా నీళ్లు తాగాలి. ఆ తర్వాత మీ మందులను సమయానికి తీసుకోవాలి. ప్రోటీన్-ఫార్వర్డ్ అల్పాం-ారం తినాలి. లేవగానే 10-15 నిమిషాలు తేలికపాటి కదలికను మీ శరీరానికి ఇవ్వాలి. ఇవి మీ గుండె ఆరోగ్యాన్ని పెంచుతాయంటున్నారు డాక్టర్లు.

గుండెపోటు ముఖ్య లక్షణాలు :
ఛాతీలో నొప్పి లేదా అసౌకర్యం.
శ్వాస ఆడకపోవడం.
అలసట.
వికారం లేదా వాంతులు.
భుజం, మెడ, వీపు, దవడ లేదా చేతుల్లో నొప్పి.
విపరీతమైన చెమటలు పట్టడం.

గుండెపోటుకు దారితీసే అంశాలు :
అధిక రక్తపోటుఅధిక కొలెస్ట్రాలమధుమేఃశారీరక శ్రమ లేకపోవడం మానసిక ఒత్తిడిధూమపానంవంశపారంపర్యంగా వచ్చే జన్యు కారకాలు

ముఖ్య గమనిక :
గుండెపోటు లక్షణాలను గుర్తించిన వెంటనే వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం. పై లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి

## ఈ వస్తువులు.. ఆరోగ్యానికి చేటు



మనం రోజువారీగా వాడే కొన్ని వస్తువులు అనారోగ్య సమస్యలకు మూలంగా మారతాయని మనం గ్రహించం. టూత్బ్రష్లు, ఆల్కహాల్ ఉన్న యాంటి మైక్రోబియల్ మౌత్వాష్లు, మొద్దుబారిన రేజర్లు మనకు తెలియకుండానే ఆరోగ్యానికి చేటుచేస్తాయి. కాబట్టి వీటి వాడకం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.అరిగిపోయిన టూత్బ్రష్ పాత టూత్బ్రష్ వాడకం వల్ల నోటి ఆరోగ్యం పాడైపోతుంది. అరిగిపోయిన బ్రిసిల్స్ ఉన్న టూత్బ్రష్లు పళ్ల మీద పాచిని పూర్తిగా తొలగించలేవు. దాంతో నోట్లో పాచి పెరిగిపోతుంది. చిగుళ్ల సమస్యలకు దారితీస్తాయి. కాబట్టి మూడు నెలల కాలం ముగిసేవరకు వేచి చూడకుండా బ్రిసిల్స్ అరిగిపోవడం మొదలుకాగానే టూత్బ్రష్ మార్చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.అయితే 75 శాతం మంది మాత్రం మూడు నెలలు దాటినా కూడా బ్రష్ను అలాగే ఉంచేస్తున్నారట. ఇది మంచిది కాదు. అరిగిపోయిన బ్రష్లు పళ్లను 30 శాతం తక్కువ శుభ్రం చేస్తాయి. పైగా వీటిపై ప్రమాదకరమైన సూక్ష్మజీవులు పేరుకుని ఉంటాయి. అందువల్ల మూడు నెలల కాలం పరిమితి మాత్రమే కాకుండా బ్రష్ అరిగిపోవడాన్ని కూడా గమనించాలి.మౌత్వాష్లు.ఆల్కహాల్ ఉన్న యాంటి మైక్రోబియల్ మౌత్వాష్లను (క్లోర్హెక్సిడిన్ లాంటివి) క్రమం తప్పకుండా వాడుతుంటే.. నోట్లో ఉండే సృష్టిస్తుంది. చిగుళ్ల వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు సంబంధించిన ప్రమాదకరమైన సూక్ష్మక్రిముల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అంతేకాదు జంతువులపై జరిగిన అధ్యయనంలోఆల్కహాల్ ఉన్న యాంటి మైక్రోబియల్ మౌత్వాష్లు రెగ్యులర్గా వాడుతుంటే పొట్టలో ఉన్న బ్యాక్టీరియా కూడా మారిపోతుందని తేలింది.

## పొట్ట చుట్టూ కొవ్వు తగ్గాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలి..

పొట్టచుట్టూ, కడుపులోని అవయవాలపై పేరుకునే కొవ్వును విసరల్ ఫ్యాట్ అంటారు. చర్మం కింద పేరుకునే కొవ్వును సబ్ క్యుటేనియస్ ఫ్యాట్ అంటారు. విసరల్ ఫ్యాట్ అధికంగా ఉంటే జీవనశైలి వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా మధుమేహం, ఫ్యాటీ లివర్, గుండె జబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే అవకాశం పెరుగుతుంది. అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారం, మైదా, పాలిష్ చేసిన బియ్యం, చక్కెర, బెల్లం వంటి తీపి పదార్థాలు, నూనెలో వేయించిన పదార్థాలు తీసుకోవడం, వేళకానివేళ భుజించడం, రాత్రిపూట ఎక్కువగా తినడంతోపాటు అసలు శారీరక శ్రమ లేకపోవడం వల్ల పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుంటుంది. ఈ కొవ్వు తగ్గాలంటే ఆహారంలో, జీవనశైలిలో మార్పులు తప్పని సరి. ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి. నూనెలో వేయించినవి,క్యాలరీలు అధికంగా ఉన్న ఆహారానికి దూరంగా ఉ ండాలి. రోజూ అరగంట పాటు శారీరక శ్రమ లేదా వ్యాయామం చేయాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే క్రమంగా పొట్ట చుట్టూ పేరుకున్న కొవ్వును తగ్గించుకోవచ్చు. బరువు తగ్గేకొద్దీ శరీరంలోని కొవ్వు అన్ని భాగాల నుండీ కొద్దికొద్దిగా తగ్గుతుంది. కాబట్టి రెండు వారాలకోసారి నడుము కొలత చూసుకోవాలి. యోగా, నడక లాంటి తేలికపాటి వ్యాయామాలతో నెలకు ఒకటిన్నర నుండి రెండున్నర సెంటీమీటర్ల మేరకు మాత్రమే నడుము కొలత తగ్గుతుంది. పొట్ట చుట్టూ కొవ్వు పేరుకోవడానికి సమయం పట్టినట్టే, తగ్గడానికీ అధిక సమయం పడుతుందని గ్రహించామార్కెట్లో విరివిగా దొరుకుతున్న పూల్ మఖానాలో పోషకాలు తెలపండి. వీటిని తరచూ తీసుకోవడం వల్ల ఏవైనా ప్రత్యేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయాపూల్ మఖానా ఈ మధ్య కాలంలో వివిధ రకాల ఆహార పదార్థాల్లో వినియోగిస్తున్నారు. స్నాక్ లేదా చిరు తిండిగా, కూరల్లోనూ వాడుతున్నారు. దీనిలో చాలా పోషకాలు ఉంటాయని ప్రసార



మాధ్యమాల్లో చెప్తున్నారు. మఖానాలో పిండి పదార్థాలు అధికం. ఇంకా వందగ్రాముల మఖానాలో 9 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటిలో కొవ్వు పదార్థాలు చాలా తక్కువ. క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం లాంటి ఖనిజాలు ఉండటంతో మఖానాతో వివిధ ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. మార్కెట్లో విరివిగా లభిస్తున్నప్పటికీ మఖానా ధర ఎక్కువ. మఖానాలో లభించే పోషకాలు వేరే ఆహారాల్లో కూడా లభిస్తాయి. కాబట్టి వెరైటీ కోసం లేదా రుచి కోసం అప్పుడప్పుడు మఖానా తీసుకున్నా, ధర పెట్టలేని వారు సెనగలు, బఠాణీలు లాంటి గింజలు, వివిధ రకాల కాయగూరలు తీసుకోవడం ద్వారా అవే పోషకాలను చౌకగా పొందొచ్చు. మఖానాకు ఈ మధ్య కాలంలోనే ప్రాముఖ్యత పెరిగింది. వీటి ఆరోగ్య ప్రయోజనాలపై తగినన్ని శాస్త్రీయ పరిశోధనలు జరగలేదు. ప్రస్తుతం జరుగుతున్న పరిశోధనల ఫలితాలు తెలిసిన తరువాత మఖానా వాడకం ఎంత ఉండాలో నిర్ణయించుకోవచ్చు. అంతవరకు, సమతులాహారంలో భాగంగా అప్పుడప్పుడు మఖానా తీసుకోవడంలో నష్టమేమి లేదునాకు 60 ఏళ్లు. చాలా కాలంగా మధుమేహం ఉంది. ఈ మధ్య చేతులు కాళ్ళు తిమ్మిర్లుగా ఉంటున్నాయి. ఏవైనా ఆహారపు మార్పులతో సమస్య తీర-ుతుందాదీర్ఘ కాలంపాటు రక్తంలో చక్కర స్థాయి అధికంగా ఉన్నట్టయితే నరాలు దెబ్బతినే అవకాశం ఉంది. దీనివల్ల చేతులు, కాళ్ళు తిమ్మిర్లు ఎక్కడం, మొద్దుబారినట్టు కావడం, మంటలుగా అనిపించడం, అప్పుడప్పుడు నొప్పిగా ఉండడం జరగవచ్చు. దీనిని డయా బెటిక్ న్యూరోపతి అంటారు. ఇకపై నరాలు దెబ్బతినకుండా ఉండాలి అంటే ముఖ్యంగా చేయవలసిన పని-రక్తంలో చక్కర స్థాయిని నియంత్రించడం. దీనికోసం మీరు వైద్యుల సలహా మేరకు సమయానికి మందులు వాడాలి. అలాగే ఆహారంలో కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. పిండిపదార్థాలు ఎక్కువగా ఉండే తెల్ల అన్నం, మైదా పిండితో చేసే పదార్థాలు, పంచదార, బెల్లం, దుంపలు మొదలైనవి చాలా తక్కువ తీసుకోవాలి లేదా పూర్తిగా మానెయ్యాలి. తెల్ల అన్నం బదులుగా బ్రౌన్ రైస్, గోధుమ లేదా జొన్న రొట్టె, రాగులు, సజ్జలు, జొన్నలతో చేసిన జావలు లేదా రొట్టెలు తీసుకోవడం మేలు. ఈ విషయాన్ని వైద్యులు లేదా పోషకాహార నిపుణులతో చర్చించి మీరు తీసుకునే మందులకు అను గుణంగా ఆహార వేళలు నిర్ణయిస్తే మంచిది. అన్నం, రొట్టె ఏది తీసుకున్నా సరే కూర పరిమాణం, పప్పు పరిమాణం ఎప్పుడూ అన్నం కంటే ఎక్కువే ఉండాలి. తీసుకునే ఆహారంలో ప్రోటీన్ కూడా తప్పని సరిగా ఉండాలి. కొన్ని సార్లు బీ-12 తగినంత లేకపోయినా తిమ్మిర్లు వస్తాయి.. వైద్యుల సలహా మేరకు రక్తపరీక్షలు చేయించి తగిన మందులు వాడవచ్చు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం


# 7కేజీల బంగారం 5కోట్ల కరెన్సీతో అమ్మవారి అలంకరణ

**కరెన్సీతో వాసవీమాత దర్శనం**
**బంగారునగలతో అలంకరణ పూజలు**



విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్: నగరంలోని ఓల్డ్ టౌన్ పరిధి కురుపాం మార్కెట్ ప్రాంతంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 148 ఏళ్ల పురాతన కన్యకాపరమేశ్వరి ఆలయంలో మంగళవారం అమ్మవారిని మహాలక్ష్మి అలంకరణలో తీర్చిదిద్దారు. 7 కేజీల బంగారు ఆభరణాలు, బిస్కెట్లు, 12 కేజీల వెండి, రూ.5 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో అద్భుతంగా అలంకరించారు. ఆలయంలో 250 మంది మహిళలతో కోటి కుంకుమార్చన నిర్వహించినట్లు దేవస్థాన సంఘం అధ్యక్షులు ఆరిశెట్టి దినకర్, కార్యదర్శి పెనుగొండ కామరాజు తెలిపారు.

# గజలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన కనకమహాలక్ష్మి అమ్మవారు




విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్30: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాలు ఘన్గా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు గజలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో బాగంగా అమ్మవారిని లక్షగాజులతో అలంకరించారు. గజలక్ష్మి అమ్మవారిగా అలంకరించేందుకు అవ-సరమైన ఆర్థికసాయాన్ని విశాఖనగరానికి చెందిన సుంకర రామరవీంద్ర, హైదరాబాద్ కు చెందిన రామిరెడ్డి అనిత, విజయవాడకు చెందిన వెంకట బుజ్జి కిరణ్ లు లక్ష 25వేలు చొప్పున అందచేసారు. అనంతరం దాతల కుటుంబల సభ్యులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ సహాయకార్యనిర్వహనాధికారి ఎన్.ఆనందకుమార్ అర్చకులు, వేదపండితులు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా 2,76,703 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**రాష్ట్ర గిరిజన సంక్షేమ , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి**




**పార్వతీపురం, (మనసులోమాట) సెప్టెంబర్ 30:** జిల్లావ్యాప్తంగా 2,76,703 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసుకుంటున్నామని రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. సాలూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఆధునిక సాంకేతికతతో క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులను కలెక్టర్, జేసీ, సబ్ కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏటీఎం కార్డు మాదిరిగా ఉ ఒడే స్మార్ట్ రేషన్ కార్డును అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ కార్డును బస్సులో గుర్తింపు కార్డు కింద కూడా వినియోగించుకోవచ్చని, అంతేకాకుండా మహిళలు అత్తవారింట, కన్నవారింట, బంధువుల ఇళ్లకు వెళ్లిన సమయంలో ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ అక్కడ నుంచే రేషన్ పొందవచ్చని ఆమె తెలిపారు. సాలూరు నియోజకవర్గంలో 62,271 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసుకుంటున్నామని అన్నారు. అలాగే పార్వతీపురం నియోజక వర్గంలో 68,259 మందికి , కురుపాంలో 74,058, పాలకొండ నియోజక వర్గంలో 72,117 వెరసి 2,76,703 స్మార్ట్ కార్డులను పంపిణీ చేసుకుంటున్నామని వివరించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదల సంక్షేమం కోసమే అహర్నిశలు కృషి చేస్తుందని, అనారోగ్యంతో ఉన్న రోగులకు 10 వేల నుంచి 15 వేల రూపాయలు వరకు ప్రతినెల పింఛన్ అందిస్తుందని తెలిపారు. ఇటువంటి పింఛన్ విధానం దేశంలో మరెక్కడా లేదని ఆమె తేల్చి చెప్పారు. రాష్ట్రం ప్రజలు ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి విప్లవాత్మక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని గుర్తుచేశారు. అదేవిధంగా సూపర్ సిక్స్ ను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకు పోలీస్, ఐటీ, కంప్యూటర్ వంటి వివిధ రంగాల్లో మూడు లక్షల పైచిలుకు ఉద్యోగాలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గతంలో పాస్ పుస్తకాలు మీద ముఖ్యమంత్రి ఫోటో ఉండేదని, దాన్ని ఈ ప్రభుత్వం తీసి కార్డులను పంపిణీ చేస్తుందని చెప్పారు. ఈ 15 నెలలుగా 1 లక్షా 90 వేల మందికి పింఛన్లు ఇచ్చామని, సాలూరు మండలంలో 8,222 ఇస్తున్నామని, 196 కొత్తగా పింఛన్లు వచ్చాయని గుర్తుచేశారు. మిగిలిన పంచాయతీల్లో కూడా కొత్త పింఛన్లు ఇవ్వబోతున్నామని, అర్హులందరికీ అందిస్తామని ఆమె పునరుద్ఘాటించారు. జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అతివేగంగా సాంకేతికతను అందిపుచ్చుకొని ప్రజలందరికీ సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రతిచోట చాలా మార్పులను ఈ ప్రభుత్వం తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. గతంలో ప్రభుత్వ సేవలు కోసం కార్యాలయాలు చుట్టూ తిరగాల్సి వచ్చేదని, కాలక్రమేణా ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయాలతో ఇంట్లోనే ఉండి ప్రభుత్వ సేవలను పొందవచ్చని కలెక్టర్ వివరించారు వాట్సాప్ ద్వారా మీకు కావాల్సిన సేవలను ఇంటి ద్వారానే పొందుతున్న సంగతిని గుర్తుచేశారు. అలాగే ఇప్పుడు పంపిణీ చేసిన ఆధునిక సాంకేతికత కలిగిన క్యూఆర్ కోడ్ తో ఉన్న రేషన్ కార్డు ద్వారా మీకు అందుబాటులో ఉన్న రేషన్ డిపో నుంచి సరుకులను పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. మీరు ఇతర జిల్లాల్లో ఉన్నప్పటికీ కూడా అక్కడ నుంచి రేషన్ పొందవచ్చని, అదే ఈ కార్డుకు ఉండే సౌలభ్యమని కలెక్టర్ వివరించారు. పాత కార్డు స్థానంలో స్మార్ట్ కార్డును పంపిణీ చేసుకుంటున్నామని, ఈ కార్డు నలిగిపోవడం,, చిరిగిపోవడం వంటివి ఉండబోవని స్పష్టం చేశారు. చిన్నదిగా ఉండటం వలన, జేబులో, పర్సులో పెట్టుకోవచ్చని, అవసరమైతే గుర్తింపు కార్డుగానూ వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ పొందడంలో గతంలో ఉండే సాంకేతిక సమస్యలను అధిగమిస్తూ క్యూఆర్ కోడ్ తో ఉన్న స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. జిల్లాలో 500 పై చిలుకు రేషన్ డిపోలు ఉన్నాయని, వాటిలో ఎక్కడ నుంచి అయినా రేషన్ పొందవచ్చని తెలిపారు. ఈ జిల్లాలోనే కాకుండా వేరే జిల్లాలో ఉన్నప్పటికీ కూడా అక్కడ నుంచి రేషన్ను పొందవచ్చని జేసి వివరించారు. రేషన్ పొందడానికి కాకుండా దీన్ని గుర్తింపు కార్డు కింద కూడా ఉపయోగించుకోవచ్చని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, సాలూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ముక్కు సూర్య నారాయణ, ఎంపీడీఓ పార్వతీ, తహసీల్దార్, ఇతర అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ క్లినిక్‌లతో రెవిన్యూ సమస్యలకు చెక్

**కలెక్టరేట్లో ప్రారంభమైన ట్రయిల్ రన్**



**పార్వతీపురం, (మనసులోమాట) సెప్టెంబర్ 30:** రెవెన్యూ క్లినిక్ లతో రెవిన్యూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కరించేందుకు కలెక్టరేట్లో ట్రయిల్ రన్ సోమవారం ప్రారంభమైంది. ఈ ట్రయిల్ రన్ లో కొన్ని గ్రీవెన్సులను వెంటనే పరిష్కరించడం జరిగింది.సాలూరు మండలం సాలూరు గ్రామానికి చెందిన మక్కువ కృష్ణంరాజు అనే సీనియర్ సిటిజన్ తన సమస్యను తెలియజేయగా తక్షణమే పరిష్కరించబడింది. అలాగే క్షేత్ర స్థాయిలో విచారణ అవసరమైన సమస్యలకు ఆర్ ఓ ఆర్ కోర్టు నిర్వహించుటకు వెంటనే నోటీసులు జారీ చేయడం జరిగింది. క్షేత్ర స్తాయిలో విచారణ అవసరం లేని గ్రీవెన్సులను పరిష్కరించుటకు వెంటనే సచివాలయ సిబ్బంది (డిజిటల్ అసిస్టెంట్) లాగిన్ లో ధరఖాస్తులు ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగింది.

# భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ పై చంద్రబాబు స్పందించాలి.భీశెట్టి




విజయనగరం (మనసులో మాట): విజయనగరం జిల్లాలో సహకార రంగంలో కీలకమైన, మూతపడి ఉన్న భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా ఫ్యాక్టరీ భవిష్యత్తు పై స్పష్టమైన ప్రకటన చెయ్యాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అకారణంగా ఉత్తరాంధ్రలోని తాండవ,ఏటికొప్పాక ,అనకాపల్లి, భీమసింగి ఫ్యాక్టరీలను మూతవేసి రైతులకు, కార్మికులకు,ఉద్యోగుల కి తీరని అన్యాయం చేసిందని, ఎన్నికల ప్రచార సమ-యంలో అప్పటి ప్రతిపక్ష నేత గా చంద్రబాబు నాయుడు, యువగళం పాదయాత్ర లో లోకేష్ ఉత్తరాంధ్ర ప్రజలకు,భీమసింగి చెరకు రైతులకు ప్రజలు తమ కూటమికి అధికారం ఇస్తే ఫ్యాక్టరీ తెరిపిస్తామని హామీ ఇచ్చారని, నేటివరకూ కనీసం రాష్ట్ర ప్రభుత్వం లో స్పందన లేదని,భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు, ఉద్యోగులకు పిఎఫ్,గ్రాట్యుటీ చెల్లింపులు కోసం 4 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని,కార్మికులు నిరంతరం మంత్రి కొండపల్లి ని వేడుకున్నా ఫలితం లేదని కొంతమంది కార్మికులు పిఎఫ్,గ్రాట్యుటీ అందుకోకుండానే ఆవేదన తో చనిపోయారని భీశెట్టి ఆవేదన వ్యక్తంచేశారు, గజపతినగరం నియోజకవర్గ పరిధిలోనే భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ ఉ ఒదని,ముఖ్యమంత్రి అదే నియోజకవర్గ పరిధిలో పర్యటిస్తున్నారని,జిల్లా లోని చెరకు రైతులు,కార్మికులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారని భీశెట్టి అన్నారు,భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ ని ఇథనాల్ కర్మాగారం గా మార్చి చెరకు రైతులను ఆదుకునే అవకాశం పై ప్రభుత్వం దృష్టి సారించాలని భీశెట్టి కోరారు.ఈ సమావేశంలో పౌర వేదిక కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు,బెండి చిరంజీవి,భీంపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యారోగ్యశాఖ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు : డిఎంహెచ్ఓ



**పార్వతీపురం(మనసులోమాట) సెప్టెంబర్ 30:** ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సమ్మె చేపడుతున్న నేపథ్యంలో జిల్లాలో వైద్య సేవలకు అంతరాయం కలుగకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు వెల్లడి చేశారు. జిల్లా పిహెచ్సీ వైద్యుల సంఘం సమ్మె నోటీసు అందజేశారని ఈ మేరకు ప్రజారోగ్యం దృష్ట్యా వైద్య సేవలకు అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. పిహెచ్సీల్లో వైద్య సేవలకు అంతరాయం లేకుండా అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరిగిందని,కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. పర్యవేక్షణకు డాక్టర్ టి. జగన్ మోహనరావు ను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ఎపిడిమియాలజిస్ట్ డా.సూర్యకౌశిక్ తదితరులు ఉన్నారు.

# ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న మైనర్లకు హోంమంత్రి అనిత క్లాస్



విజయనగరం (మనసులో మాట): విజయనగరం జిల్లా చింతలవలసలోని 5వ బెటాలియన్ సమీపంలో ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న మైనర్లను హోంమంత్రి వంగలపూడి అనిత గమనించారు. తన కాన్వాయ్‌ను అక్కడే ఆపించి, మైనర్లను సుతిమెత్తగా మందలించారు. వాహనాలను చట్ట విరుద్ధంగా మైనర్లకు ఇవ్వడం నేరమని గుర్తు చేసిన హోంమంత్రి, ఈ ఘటనను తల్లిదండ్రులకు తెలియజేయాలంటూ పోలీసులు ఆదేశించారు.ఈ సందర్భంలో హోంమంత్రి అనిత మాట్లాడుతూ వాహనాలను నడిపే వయస్సు రాకముందే పిల్లలకు స్కూటీలు, బైకులు ఇవ్వడం వల్ల వారు తమ ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారన్నారు. ఇది కేవలం వ్యక్తిగత సమస్య కాదు, సమాజంలోని రహదారి భద్రతకు ముప్పుగా మారుతుందని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో చట్ట నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆమె సూచించారు.

# వేంకటాద్రిపై 20 అడుగుల పాము కలకలం.



పెందుర్తి( మనసులోమాట) సెప్టెంబరు 30బీ ఉత్తరాంధ్ర తిరుపతిగా విరాజిల్లుతున్న పెందుర్తి వెంకటాద్రి కొండమీద సుమారు 20 అడుగుల పాము కలకలం రేపింది. మంగళవారం ఉదయం ఆలయ ప్రదానార్చకులు రామానుజాచార్యులు పామును గుర్తించి సమాచారమివ్వడంతో స్నేక్ క్యాచర్ సురేష్ అక్కడికి చేరుకొని చాకచక్యంగా పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. దీంతో భక్తులు, స్థానికులు అదికారులు ఊపిరి పీల్చుకున్నారు. పెందుర్తి పోలీస్ కానిస్టేబుల్ శ్రీను అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

# జిందాల్ సమస్య పరిష్కరించమంటే పోలీస్ నిర్బంధాలా?

**పరిశ్రమకోసం సేకరించిన భూమి తిరిగి అమ్మేందుకే ఈకుట్ర -ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ ఆరోపణ**



ఎస్.కోట(మనసులోమాట)సెప్టెంబర్30: పేదల వద్ద నుంచి భూమి తీసుకొని 18 ఏళ్లుగా ఎటువంటి పరిశ్రమ పెట్టని జిందాల్ మరలా అదే భూమిలో వేరే పరిశ్రమలు పెడతాం అని చెపితే ప్రజలకు ఎలా నమ్ముతారు అని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ అన్నారు. జీవో నెంబర్ 14 తెచ్చి భూమి వేరే పేర్లతో బదలాయించి అధికారికంగా 10 ఏళ్ళు తర్వాత అమ్ముకునే స్వేచ్ఛ కల్పించడం కోసమే ఈనాటకమని ధ్వజమెత్తారు. ఈమేరకు మంగళవారం బొడ్డవరంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న నిర్వాసితులతో మాట్లాడుతూ ప్రభుత్వం గానీ , జిందాల్ యాజమాన్యంగాని నిర్వాసితుల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయకుండా పోలీసులతో నిర్బంధించి ఉద్యమాన్ని నీరుకార్చే కుట్ర జరుగుతుందని ధ్వజమెత్తారు. నిర్బంధం ఎంత ఎక్కువైతే తిరుగుబాటు కూడా అంతే ఎక్కువవుతుందన్నారు. జిందాల్ యా-జమాన్యం మోసగించి తీసుకున్న భూమి తిరిగి నిర్వాసితులకు ఇచ్చేవరకు నిరాహారదీక్ష చేస్తామన్నారు. మంగళవారం కూడా తొమ్మిది మంది నిర్వాసితులు లగుడు అప్పలనాయుడు, పాగి రాము, సంగిరెడ్డి దేవుడు, రామరావుపల్లి ఈశ్వర్ రావు, కమల, పాగి కన్నాలమ్మ , రాచపల్లి లక్ష్మి జన్ని సన్యాసమ్మ, దీక్షలో కూర్చున్నారు. నిర్వాసితులు మాట్లాడుతూ మోసపూరితంగా తీసుకున్న భూమిని వెంటనే తిరిగి ఇవ్వాలని, డిమాండ్ చేసారు. భూములుకోల్పోయిన వారికి ఉద్యోగాలు, కంపెనీలో వాటా రూపంలో షేర్లు ఇస్తామని చెప్పి కంపెనీ కట్టకుండా అదే భూమిని ఇతర పారిశ్రామిక రియల్ ఎస్టేట్ గా మార్చుకొని అమ్ముకునేందుకు సిద్ధపడ్డ జిందాల్ యాజమాన్యం పై ప్రభుత్వం చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిందాల్ కంపెనీ తమ భూములు తీసుకుని తమకి ఉద్యోగాలు ఇస్తాం షేర్ లు ఇస్తాం అని ఘోరంగా మోసం చేసింది అన్నారు.

# రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి



మెళియాపుట్టి(మనసులోమాట)సెప్టెంబర్30: ప్రైవేట్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మెళియాపుట్టిలో మంగళవారం ఉదయం జరిగింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో పలాస నుంచి పర్లాకిమిడి వైపు వస్తున్న ఓ ప్రైవేట్ బస్సు ఎదురుగా వస్తున్న జేసీబీని తప్పించబోయిన రహదారిపై వెళ్తున్న పాదచారుడ్ని ఢీకొట్టంది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు చాపర గ్రామానికి చెందిన లక్ష్మణరావుగా పోలీసులు గుర్తించారు.

# తగరపు వలస దుర్గాలమ్మ గుడివద్ద మహానారాయణ సేవ.

**భీమిలి(మనసులోమాట) సెప్టెంబరు 30:** భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ ఫస్ట్ వార్డు తగరపువలస బంగ్లా మెట్టు దుర్గాలమ్మ గుడి వద్ద మహా నారాయణ సేవ నిర్వాహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అక్టోబరు 18 నుండి 27 వరకు నిర్విరామంగా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలియచేసారు. మంగళవారం తగరపువలస గ్రామ పెద్దలు దుర్గమ్మ అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి సంభందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కమిటీ ప్రతినిధి తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పెద్దలు దాతలు సహాయంతో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, మాలధారణ భక్తులందరూ ఈ కార్యక్రమాన్నిసద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమానికి సహకారాలు అందిస్తున్న గ్రామ పెద్దలు, దాతలకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నట్లు చెప్పారు.



# శరన్నవరాత్రి ఉత్సవాల్లో గంటా రవితేజ.

**భీమునిపట్నం(మనసులోమాట) సెప్టెంబరు 30:** దుర్గాష్టమి సందర్భంగా భీమునిపట్నం కీటిన్‌పేటలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రులు మహోత్సవంలో టీడీపీ యువ నాయకులు గంటా రవి తేజ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన గంటా రవితేజకు కమిటీ సభ్యులు, స్థానిక తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో జి.వి.ఎం.సి రెండో వార్డ్ టీడీపీ నాయకులు చెట్టి అశోక్ చక్రవర్తి , గంటా రవి తేజను మర్యాదపూర్వకంగా కలిసి దుర్గాష్టమి శుభాకాంక్షలు తెలియజేసారు.

# మా సిఐని సస్పెండ్ చేయండి: ఎమ్మెల్సీ ఇందుకూరి




విజయనగరం **(మనసులోమాట) సెప్టెంబరు 30:** ప్రభుత్వం మరియు అధికారులకు కార్పొరేట్ సంస్థలపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదని.. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు. ఆరోపించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులతో జిల్లాలోని శృందవరపుకోట నియోజక వర్గం కేంద్రంలో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ హక్కులను పోలీసులు... కాలరాస్తున్నారని, చివరికి పంచాయతీలో ప్రథమ పౌరుడు సర్పంచ్ పై కూడా పోలీసుల జులుం. పెరిగిపోయిందని విమర్శించారు. గ్రామాల్లో గ్రామ సభ ఏర్పాటును పోలీసులు ..అడ్డుకున్నారని విమర్శించారు. సమావేశానంతరం అక్రమంగా పల్లి సర్పంచ్ ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేశారు. ఎంపీడీవో కార్యాలయం నుండి దేవి బొమ్మ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక సీఐ ను సస్పెండ్ చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# జిఎస్‌టి సంస్కరణలపై ఎం.పి. ప్రచారం



**విజయనగరం (మనసులోమాట) సెప్టెంబరు 30:** విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు మంగళవారం కూటమి నాయకులతో కలిసి ఎచ్చెర్ల నియోజకవర్గం, పైడి భీమవరంలో వివిధ దుకాణాలను, మెడికల్ షాపులను సందర్శించి ఎన్డీఏ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన జిఎస్‌టి సంస్కరణలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలు వినియోగిస్తున్న నిత్యావసర సరుకులు పై స్లాబ్ లు తగ్గించటం వలన ప్రతి కుటుంబంపై నెలకు 15000/-వరకు ఆదా అవుతుందిని, కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలు కోసం ఆలోచన చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి బానోజి నాయుడు, పైడి భీమవరం మాజీ సర్పంచ్ రావు శ్రీనివాస్ , శ్రీకాకుళం జిల్లా జనసేన కార్యదర్శి వడ్డాది శ్రీనివాస్, రణస్థలం మండల పార్టీ జనరల్ సెక్రెటరీ కనకారావు,ఒరిస్సాం ఎంపీటీసీ రామిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోరాడ రమణ,రెడ్డి కోటేశ్వరరావు,హరిదాస్ శ్రీను, ఎరనేని అప్పారావు,రణస్థలం ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి పండు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి మండపాలను సందర్శించిన కార్పొరేటర్ సేనాపతి.

**పెందుర్తి (మనసులో మాట) సెప్టెంబర్ 30 :**జీవీఎంసీ 97వ వార్డ్ చిన్నముషిడివాడ పరిధిలో గల వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల మహోత్సవాల మండపాలను స్థానిక కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్ రావు సందర్శించారు. ఆయా మండపాల వద్ద దుర్గాదేవి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నముషిడివాడలో అమ్మవారి గుడి వద్ద జరిగిన అన్న సమారాధనలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.



# సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు



**విజయనగరం (మనసులోమాట) సెప్టెంబరు 30:** రాష్ట్రముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పలువురు మంత్రులు మంగళవారం పరిశీలించారు. దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో సిఎం చంద్రబాబు నాయుడు బుధవారం పర్యటించనున్న నేపథ్యంలో, అధికారులు నిర్వహిస్తున్న ఏర్పాట్లను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమశాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి, రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎస్పి ఏఆర్ దామోదర్, జెసి ఎస్.సేతు మాధవన్‌తో కలిసి సిఎం పాల్గొనే వేదికలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, బొబ్బిలి ఎంఎల్‌ఏ బేబీ నాయన, డిసిసిబి ఛైర్మన్ కిమిడి నాగార్జున, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంత్రి శ్రీనివాస్ రోజంతా దత్తిగ్రామంలోనే ఉండి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంమంత్రి కొండపల్లి శ్రీనివాస్ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ప్రతీనెలా ఒక జిల్లాలో పర్యటిస్తున్నారని, రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. సిఎం సభావేదిక వద్ద ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేయడానికి సిఎం ప్రతీనెలా ఏదో ఒక జిల్లాకు వెళ్తూ, అక్కడి ప్రజలతో మమేకమై, వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నారని చెప్పారు. తద్వారా పాలనాపరంగా పలు విధాన నిర్ణయాలను తీసుకునేందుకు ఈ పర్యటనలు దోహదం చేస్తున్నాయని తెలిపారు. సిఎం హోదాలో మొదటిసారిగా తమ నియోజకవర్గానికి వస్తున్నందుకు, మారుమూల గ్రామమైన దత్తిని తమ పర్యటనకు ఎంపిక చేసుకున్నందుకు ఈ సందర్భంగా సిఎంకు మంత్రి కొండపల్లి కృతజ్ఞతలు తెలిపారు.సమీక్షించిన కలెక్టర్ రాంసుందర్ రెడ్డి ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి సమీక్షించారు. ఆయన దత్తి గ్రామంలోని అన్ని వేదికలను స్వయంగా పరిశీలించారు. గ్రామ సచివాలయంలో కూర్చొని అధికారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ఎస్పి ఏఆర్ దామోదర్, జెసి సేధుమాధవన్, ఇతర ఉన్నతాధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఎవరికి అప్పగించిన విధులను వారు పకడ్బంధీగా నిర్వర్తించి, పరస్పరం సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయడం ద్వారా సిఎం పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు






మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు


# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్

**మత్స్య రంగానికి ఆర్థిక ఉపశమనం**
**జేడీ ఎన్ నిర్మలా కుమారి**



రాజమండ్రి, సెప్టెంబరు 30 (మనసులో మాట):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మత్స్య రంగానికి గణనీయమైన లాభాలను అందిస్తున్న కొత్త జీఎస్టీ సర్దుబాట్లను ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని జిల్లా మత్స్య అధికారి, సంయుక్త సంచాలకులు ఎన్ నిర్మలా కుమారి అన్నారు.మంగళవారం రాజానగరం మండలం నరేంద్రపురం గ్రామంలో జీఎస్టీ ప్రచార కార్యక్రమం మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సంయుక్త సంచాలకులు ఎన్ నిర్మలా కుమారి మాట్లాడుతూ "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" ప్రచారం సెప్టెంబరు 22 నుండి అమలులోకి వచ్చిందని అన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపుల ప్రయోజనాలను ఆక్వా రైతులు, మత్స్యకారులు, ఇతర వాటాదారులకు తెలియజేయడానికి రూపొందించబడిందని ప్రజలకు వివరించారు. ఇందులో ముఖ్యంగా సముద్ర ఉత్పత్తులు, ప్రాసెస్ చేసిన చేపలు, రొయ్యలు, చేప నూనెలు, సేంద్రియ సారములపై జీఎస్టీ 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించబడిందన్నారు. ఆక్వా కల్చర్ పరికరాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, ఫిషింగ్ గేర్, అమోనియా, సూక్ష్మ పోషకాలు, ప్రోసెసింగ్ సేవలపై కూడా జీఎస్టీ తగ్గింపు వర్తిస్తుందన్నారు. ఈ చర్యలు వలన మత్స్య రైతుల నిర్వహణ ఖర్చులను తగ్గించి, మత్స్య రంగంలో పోటీతత్వాన్ని పెంచుతాయన్నారు. జీఎస్టీ ద్వారా ఆక్వా కల్చర్ రంగంలో లబ్ధి పొందే ఇతర మార్గాలు వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎస్ఏడీఏలో నమోదు చేసుకున్న ఆక్వా రైతులకు విద్యుత్తు యూనిట్ కు రూ.1.50 చొప్పున రాయితీ అందిస్తోందని, నాన్-ఆక్వా జోన్లోని ఆక్వా ఫారమ్ లకు కూడా విద్యుత్ రాయితీ పొడిగింపు పరిగణనలో ఉందన్నారు. ఈ సౌకర్యం ద్వారా ఏకరానికి సగటున రూ.20 వేలు ఆదా సాధ్యమవుతుందని చెప్పారు. కేంద్ర బడ్జెట్ 202526 ద్వారా రొయ్యల మేత, చేపల మేత, వివిధ ఇన్‌పుట్ పై కస్టమ్స్ సుంకం కూడా తగ్గించినట్లు తెలిపారు. ఈ మార్పులు ఆక్వా రైతులు, ఎగుమతిదారుల ఎదుర్కొనే ఆర్థిక ఒత్తిళ్లను తగ్గించడమే కాకుండా, స్థానిక మత్స్య ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, భారతీయ ఎగుమతుల పోటీతత్వాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. మత్స్య రంగం జీఎస్టీ అవగాహన కార్యక్రమంలో సమన్వయ అధికారులు మత్స్య శాఖ సహాయ సంచాలకులు టీ సుమలత, మత్స్య అభివృద్ధి అధికారులు ఎస్ గణేశ్వరరావు, ఎం బ్రహ్మానందం, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్, కోరుకొండ కే హరీష్, నరేంద్రపురం గ్రామ సర్పంచ్ తంగెళ్ల ముసలయ్య, నరేంద్రపురం మత్స్యకారుల సహకార సొసైటీ అధ్యక్షుడు బొర్రా ముత్యాలు, సూర్యారావు పేట ఎఫ్‌ఎస్ఎస్ అధ్యక్షుడు రాపాక ముసలయ్య, చేపల పెంపకందారులు, మత్స్యకారుల సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పాడి రైతు పాల ఉత్పత్తులు పెంచుకోవచ్చు



(ఏలూరు) సెప్టెంబరు 30 (మనసులో మాట) : ప్రతి పాడి రైతు పాల ఉత్పత్తులు పెంచుకోవచ్చునని విజయ పాల సొసైటీ చైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు. మండల క్లస్టర్ పరిధిలోని అక్కిరెడ్డి గూడెం పాల ఉత్పత్తిదారులు పరస్పర సహాయక సహకార సంఘం నందు 2024 2025 ఆర్థిక సంవత్సరంనకుగాను , పాల ఉత్పత్తిదారుల సంఘం బోనస్ 240 మంది పాడి రైతులకు గాను, రూ.229070 చైర్మన్ చలసాని ఆంజనేయులు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ పాడి గేదెలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పెయ్యదూడ పుట్టే సిమెన్ గురించి, కృష్ణ మిల్క్ యూనియన్ వారు సబ్సిడీ ద్వారా కేవలం రూ .50 రూపాయలకే అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులి బళ్ళ లక్ష్మీ సత్యనారాయణ, సంఘ అధ్యక్షులు బజారు రమేష్, డైయిరీ సంఘ పాలకవర్గ సభ్యులు , పాల ఉత్పత్తిదారులు, వేతన కార్యదర్శి , సూపర్వైజర్, తదితరులు పాల్గొన్నారు.

# 12 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఎంపీ బోస్ శంకుస్థాపన

రామచంద్రపురం (కోనసీమ)సెప్టెంబరు 30 (మనసులో మాట) : రామచంద్రపురం మండలంలోని మాలపాడు గ్రామంలో సిసి రోడ్డు , డ్రైన్ పి నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎంపీ నిధులు నుండి రూ.12.50 లక్షలు నిధులు మంజూరు చేశారు. పనులు ప్రారంభానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల అభివృద్ధికి రోడ్ల నిర్మాణం డ్రైనేజీల నిర్మాణానికి ఎంపీ నిధుల నుండి ప్రాధాన్యతనిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాలపాడు గ్రామ సర్పంచ్ నేమల సుజనా సంతోష్ , వైస్ ప్రెసిడెంట్ సూర్యారావు , సెక్రటరీ నాగ దేవి , వైసిపి మండల కన్వీనర్ పోలినాటి ప్రసాద్ , వెల్ల సర్పంచ్ వీరబోయిన సూరిబాబు , గున్నం సూరిబాబు , పందిరి మౌళి



, బత్తుల కోదండం దండంగి సత్యనారాయణ , మడికి శ్రీను , ముంగమూరి భద్రరావు , నున్న సతీష్ గా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

# నగరంలో కోలాహలంగా "ది రాజా సాబ్" ట్రైలర్



**రాజమండ్రి, సెప్టెంబరు 30 (మనసులో మాట):**ప్రభాస్ హీరోగా నటించిన 'ది రాజా సాబ్' మూవీ ట్రైలర్ దసరా కానుకగా విడుదల్కొంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ హారర్ ఫాంటసీ కామెడీలో డార్లింగ్ రెండు విభిన్న పాత్రల్లో ఆకట్టుకున్నారు. కామెడీ, రొమాన్స్, హర్రర్ అంశాలు ఉండేలా ట్రైలర్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాజమండ్రి స్వామి థియేటర్ వద్ద ప్రభాస్ ఫ్యాన్స్ సిటీ ప్రెసిడెంట్ వై దేవీ ప్రసాద్, ప్రభాస్ అభిమానులు కేక్ కట్ చేసి బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దేవీ ప్రసాద్ మాట్లాడుతూ రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'ది రాజా సాబ్' అని అన్నారు. ఇది డార్లింగ్ కెరీర్ ఫస్ట్ రొమాంటిక్ హర్రర్ ఫాంటసీ కామెడీ మూవీగా సినీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఇప్పటికే రిలీజ్కైన టీజర్, పోస్టర్లకు మంచి రెస్పాన్స్ వచ్చిందన్నారు. సంక్రాంతికి రాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ను దసరా కానుకగా విడుదల చేశారని, ప్రభాస్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపిందన్నారు. "నీ బ్రెయిన్ నా కమాండ్స్‌మాత్రమే ఫాలో అవుతుంది" అంటూ 'ది రాజా సాబ్' వరల్డ్ ఎలాండబోతుందో 3 నిమిషాల 30 సెకండ్స్ ఉన్న ఈ ట్రైలర్ లో శాంపిల్ గా కళ్లకు కట్టినట్టు చూపించారని అన్నారు. చాపల విక్రమ్ మాట్లాడుతూ 'ది రాజా సాబ్' మూవీ... టీజర్ తర్వాత హైప్ తెచ్చుకుందన్నారు. తమ అభిమాన హీరో ప్రభాస్ ఈ మధ్య కాలంలో బెస్ట్ లుక్‌తో మెప్పిస్తున్నారని, రాజా సాబ్ సినిమాలో కూడా ఆకట్టుకునే రూపం, యాక్షన్‌తో వచ్చే ఏడాది మన ముందుకు వస్తున్నారన్నారు. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్‌తో రొమాంటిక్ సీన్స్, వీటీవీ గణేష్‌తో కామెడీ.. ఆఖరులో ఘోస్ట్‌గా ప్రభాస్ రాయల్ ఎంట్రీ... అన్నీ కలగలపి 'ది రాజా సాబ్' మూవీపైన ఉన్న అంచనాలను డైరెక్టర్ మారుతి డబుల్, ట్రిబుల్ చేసేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ ప్రభాస్ అభిమానులు పవన్, మహేష్, శ్రీను, మధు, సత్తిబాబు, నాని, దుర్గ, చందు, ఫణింద్ర, సల్మాన్ జి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి పురస్కార గ్రహీత మహా మహోపాధ్యాయ

# విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి అమృతోత్సవం



రాజమండ్రి, సెప్టెంబరు 30 (మనసులో మాట):శాస్త్రనిధి, దర్శనాలంకార విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి అమృతోత్సవం (పంచాధిక సప్తతి పూర్తి) నేడు రాజమండ్రి దాట్ల బుచ్చి వెంకటపతి రాజు సదనంలో ఆత్మీయంగా నిర్వహించారు. వదాన్యులు, సహకార వాది, సామాజిక వేత్త బుచ్చి వెంకటపతి రాజు, హైదరాబాద్ వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వసుధ ఫార్మా గ్రూప్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు, అఖిల భారత క్షత్రియ పరిషత్ పూర్వాధ్యక్షుడు పీ రాఘవరాజు, హిందుస్థాన్ ఇంజనీరింగ్ సిండికేట్ అధినేత మంతెన కేశవరాజు, దాట్ల సీతారామచంద్ర రాజు (బాబు), పీ సత్యనారాయణ రాజు, పీ వెంకట్రాజు, కేఎస్ఎన్ రాజు, మంతెన సత్యనారాయణ రాజు (మాష్టారు), పీ అరుణ కుమార్ తదితరులు విశ్వనాథని ఘనంగా సత్కరించారు. బుచ్చి వెంకటపతి రాజు నూతన వస్త్రాలతో తాంబూలాది సత్కారాలతో గౌరవించారు. ఆదిపరాశక్తి అవతార విశేషాలను వివరించి గోపాలకృష్ణ శాస్త్రి మిత్రులందరికీ వేదోక్త ఆశీస్సులు అందించారు.



## డిసెంబరు 13 న బ్రాహ్మణ

# యువతీ యువకులకు మెగా జాబ్ మేళా

**1000 మందికి ఉద్యోగ అవకాశాలు**
**జాబ్ మేళా పోస్టరు ఆవిష్కరించిన పుల్రేవు సూర్య వెంకటరావు**

రాజమండ్రి, సెప్టెంబరు 30 (మనసులో మాట):ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో డిసెంబరు 13 వ తేదీన గుంటూరు హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో మెగా జాబ్ మేళా జరుగుతుందని రాజమండ్రి నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పుల్రేవు సూర్య వెంకటరావు తెలిపారు. రాజమండ్రిలోని సమాఖ్య ప్రాంతీయ కార్యాలయంలో సంఘ నాయకుల సమక్షంలో పుల్రేవు సూర్య వెంకటరావు మెగా జాబ్ మేళా పోస్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న యావన్మంది బ్రాహ్మణ యువతీ యువకులకు ఇది మంచి అవకాశమని, ఈ మెగా జాబ్ మేళాలో సుమారుగా 50 కంపెనీలు పాల్గొంటున్నాయని చెప్పారు. మెగా జాబ్ మేళా ద్వారా సుమారుగా 1000 మంది బ్రాహ్మణ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కృత నిశ్చయంతో ఉందన్నారు. బ్రోచర్లో ఉదాహరించిన క్యూఆర్ కోడ్ ద్వారా దరఖాస్తు చేయవచ్చని, పూర్తి చేసినదరఖాస్తులను నవంబరు 23వ తేదీలోగా ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన వివరించారు. తద్వారా దరఖాస్తుదారులకు వచ్చిన అలాట్మెంట్ నెంబర్ ను ప్రింటవుటుతో పాటు విద్యార్హతల జిరాక్స్ కాపీలు కూడా నాలుగు సెట్లు తీసుకుని డిసెంబరు 13 న గుంటూరులో జరిగే జాబ్ మేళా సెంటరుకు రావాలని పుల్రేవు సూర్య వెంకటరావు కోరారు. ఈ



కార్యక్రమం గురించి ఎవరికైనా సలహాలు సంప్రదింపులు అవసరమైతే రాజమండ్రిలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యాలయం చిరునామా (పుల్రేవు సూర్య వెంకటరావు, దాన్స్ పార్క్ వెనుక, కోటిపల్లి బస్టాండ్, డోర్ నెంబర్ 6 - 17-1/2 ) లో సంప్రదించవచ్చు. లేదా 98482 06020 ఫోన్ నెంబరు వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చు. పుల్రేవు సూర్య వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళా పోస్టరు విడుదల కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కలగ ప్రభాకరం, రాష్ట్ర పురోహిత విభాగం ఉపాధ్యక్షుడు భాగవతి నారాయణశాస్త్రి (బాబి), రాష్ట్ర అధికార ప్రతినిధి వాడ్రేవు వేణుగోపాల రావు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలకు ఆపరేషన్ల కోసం అదనపు సౌకర్యాలు పెంచాం

**కూటమి వచ్చిన 14నెలల్లోనే 10,293 ఆపరేషన్లు అయ్యాయి**
**స్నేహ యానిమల్ వెల్ఫేర్ సొసైటీ సహకారంతో వ్యాక్సినేషన్**
**వచ్చే ఏడాదిలోగా కెపాసిటీ మరింత పెంచి వ్యాక్సినేషన్, ఆపరేషన్లు పూర్తి చేస్తాం**
**ఏబీసీ సెంటర్ పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడి**

రాజమండ్రి, సెప్టెంబరు 30 (మనసులో మాట)::కూటమి అధికారంలోకి వచ్చాక వీధి కుక్కల వలన ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి, కుక్కలు ఎన్ని ఉన్నాయో లెక్కతేల్చి, వాటికి ఆపరేషన్లు చేయడానికి అదనపు సౌకర్యాలు కల్పించామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. రాజమండ్రి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో క్వారీ ఏరియాలో కుక్కల ఆపరేషన్ల కోసం నిర్వహిస్తున్న ఏనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్ లో వసతులు, షెడ్స్, ఆపరేషన్ థియేటర్, ఇతర సౌకర్యాలను మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మీడియాతో మాట్లాడుతూ వైసీపీ హయాంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలు, ఆరోగ్యంపై ఎలాంటి శ్రద్ధ చూపించలేదన్నారు. ఏబీసీ సెంటర్ లో సౌకర్యాలు, సిబ్బంది లేకపోవడం వలన కుక్కలు బయటకు వెళ్ళిపోవడం వంటి కారణాల వలన ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఎమ్మెల్యే వాసు అన్నారు. పనిచేసే అధికారులున్నా సరే, సరిగ్గా వినియోగించు కోలేదని ఆయన వాపోయారు. ఏబీసీ సెంటర్ లో వైసీపీ హయాం నాలుగేళ్లలో 12,100 ఆపరేషన్లు జరిగితే, కూటమి అధికారంలోకి వచ్చాక ప్రాంతాల వారీగా అధికారులకు బాధ్యతలు ఇచ్చి లెక్కలు తేల్చామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. సిటీలోని 50వార్డులలో మొత్తం 29,091కుక్కలు ఉన్నాయని తేల్చి, సౌకర్యాలు పెంచి, వేగంగా ఆపరేషన్లు చేసినట్లు ఆయన వివరించారు. ఫలితంగా ఈ 14 నెలల్లో మొత్తం 10,293 ఆపరేషన్లు అయ్యాయని ఎమ్మెల్యే వాసు తెలిపారు. గతంలో నెలకు సగటున 300 ఆపరేషన్లు అయితే.. ఇప్పుడు నెలకు 850 అవుతున్నాయని తెలిపారు. ఇంకా 18,860 కుక్కలకు ఆపరేషన్లు చేయాల్సి ఉందని తెలిపారు. మరి వైసీపీ హయాంలో ఎందుకు శ్రద్ధ వహించలేదని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం కనుక అధికారంలోకి రాకపోతే పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో ఒక సారి ఊహించుకుంటే అర్థం అవుతుందని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఇప్పుడు వైసీపీ వాళ్ళు అవిగో



కుక్కలు, అదిగో పిల్లల మీదికి పోతున్నాయి, అదిగో రోడ్ల మీదికి వెళ్లిపోతున్నాయి అని చెబుతున్నారే గానీ పరిష్కారం చూపించగలిగారా అని ఎమ్మెల్యే వాసు ప్రశ్నించారు. ఈ జీవుల అంశం కేంద్ర పరిధిలో ఉన్న అంశమని, వీటికి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు చేయడం మన చేతుల్లో ఉన్న పని అని గుర్తించి అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు చేపట్టామని ఆయన వివరించారు. అధికారుల సహకారంలో కెన్నెల్స్ పెంచి, ఆపరేషనలు పెంచామని ఆయన తెలిపారు. స్నేహ ఏనిమల్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ వేస్తున్నారని ఎమ్మెల్యే వాసు చెప్పారు. కొవ్వూరు, నిడదవోలు ప్రాంతాల్లో కూడా కుక్కలను ఇక్కడికి తీసుకొస్తున్నారని, ప్రతీ కెన్నెల్ కి ఎక్కడి నుంచి తెచ్చారో బోర్డు కూడా పెట్టారని ఆయన చూపించారు. ప్రస్తుతం రోజుకి 30 -40 అవుతున్నాయని, వచ్చే ఏడాదిలో కెపాసిటీ 50కి పెంచి, నగరంలో ఉన్న కుక్కలన్నింటికీ వ్యాక్సినేషన్, ఆపరేషన్లు పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే వాసు చెప్పారు. అవగాహనతో కమిట్మెంట్ తో చేస్తామన్నారు. ఊరు పట్ల, ప్రజల పట్ల బాధ్యత ఉన్నట్లే మూగజీవాల పట్ల కూడా తనకు బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. రాత్రికి రాత్రి అద్భుతాలు చేయలేమని చెప్పానని, రెండేళ్లలో కంట్రోల్ చేస్తామని అన్నానని, 14 నెలల స్టాటిస్టిక్స్ చూస్తే ఎంత మేరకు చిత్తశుద్ధితో పనిచేశామో తెలుస్తుందని అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఏబీసీ సెంటర్ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు

# చిన్నారి వైద్యానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్

**పిఠాపురం (మనసులో మాట) సెప్టెంబరు 30:**చిన్నతనం నుంచి తీవ్రఅనారోగ్యం, అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్న ఓ చిన్నారికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ. 20 వేలు సహాయం చేసి ఆపన్న హస్తం అందించారు. వివరాల్లోకి వెళితే..పిఠాపురం నియోజకవర్గ చేబ్రోలు గ్రామానికి చెందిన పెంకే మహాలక్ష్మి చిన్నతనం నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. తల్లిదండ్రులు పేద కుటుంబానికి చెందినవారు కావడంతో వారి ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేక అవస్థలు పడుతున్నారు. చిన్నారి ఆరోగ్య సమస్యలు, వారి ఆర్థిక సమస్యలు తెలుసుకున్న మంత్రి సుభాష్ చలించి మానవతా దృక్పథంతో తక్షణ సాయంగా రూ.20 వేలు చెక్కు రూపంలో అందించారు. మంత్రి సేవా నిరతికి, మానవత్వానికి, జాలి గుణానికి పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఏడో తరగతి బాలికపై బాబాయ్ అత్యాచారం

(మనసులో మాట) సెప్టెంబరు 30 విజయవాడలో :దారుణం.. ఏడో తరగతి బాలికపై బాబాయ్ అత్యాచారం నగర శివారు పాయకాపురంలో దారుణం చోటుచేసుకుంది. ఏడో తరగతి విద్యార్థినిపై వరుసకు బాబాయ్ అయిన వ్యక్తి అత్యాచారం చేశాడు. ఆరేళ్ల క్రితం బాలిక తల్లిదండ్రులు చనిపోవడంతో.. పిన్ని, బాబాయ్ దగ్గర ఆమె ఆశ్రయం పొందుతోంది. ఈ క్రమంలో బాబాయ్ అత్యాచారానికి పాల్పడటంతో నున్న గ్రామీణ పోలీసులకు బాలిక ఫిర్యాదు చేసింది.
అనారోగ్యంతో ఉన్న బాలికకు వైద్యపరీక్షలు నిర్వహించగా.. గర్భం దాల్చినట్లు వైద్యులు నిర్ధరించారు. ఫోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# బ్రెజిల్ ప్రతినిధుల బృందం తూర్పు గోదావరి పర్యటన

**అక్టోబరు 4, 5 తేదీల్లో బ్రెజిల్ ప్రతినిధుల బృందం తూర్పు గోదావరి పర్యటనజిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**



రాజమండ్రి, సెప్టెంబరు 30 (మనసులో మాట):తూర్పు గోదావరి జిల్లాలో బ్రెజిల్ ప్రతినిధుల బృందం పర్యటన ప్రకృతి వ్యవసాయానికి అంతర్జాతీయ ప్రాధాన్యతను తెచ్చి పెడుతుందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు .బ్రెజిల్ సీఓపీ ఆతిథ్యం, భారతదేశంలో జరుగుతున్న జీ20 అధ్యక్ష బాధ్యతల నేపథ్యంతో ఈ పర్యటన ప్రత్యేకంగా నిలవనుందని కలెక్టర్ అన్నారు. బ్రెజిల్ నుండి వచ్చిన ఈ బృందానికి మిస్సెస్ వివియన్ లిబోరియో డి అల్మెయిడా నాయకత్వం వహించగా, మిస్టర్ సాండ్రో స్కాజా డ సిల్వా, మిస్సెస్ జాయిస్ అపరెసిడా లోప్స్ ముఖ్య ప్రతినిధులుగా వ్యవసాయ విధానాలపై క్షేత్ర స్థాయి పరిశీలన చేయనున్నారని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ పర్యటనలో 27 మంది సభ్యులు పాల్గొననున్నట్లు తెలియజేశారు.మొదటి బృందం పర్యటన వివరాలు.. అక్టోబరు 4న పెరవలి మండలం, ముక్కామల గ్రామం, అక్టోబరు 5న కొవ్వూరు మండలం కాపవరం, దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామాలలో పర్యటిస్తారని కలెక్టర్ కీర్తి తెలిపారు. ఈ బృందానికి సమన్వయ అధికారులు జకీర్, మధు మోహన్, వీరితో పాటు ఇతర సాంకేతిక, కమ్యూనికేషన్ విభాగాల సిబ్బంది ఉంటారని తెలిపారు.రెండవ బృందం పర్యటన వివరాలు.. అక్టోబరు 4న కొవ్వూరు మండలం కాపవరం, అక్టోబరు 5న దేవరపల్లి మండలం కూరుకురు, పల్లంట్ల, యర్నగూడెం గ్రామాలలో పర్యటిస్తారని, ఈ బృందానికి సమన్వయ అధికారులు సుధాకర్, హుమాయ-ూన్, అనుబంధ సాంకేతిక బృందం, కమ్యూనికేషన్ విభాగం అధికారులు కూడా తోడ్పడతారని తెలిపారు. కాగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్ని విభాగాధికారులు పరస్పర సమన్వయం చేసుకుని ఈ పర్యటన విజయవంతం అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా బృందాలు 4, 5 తేదీల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యటించనున్నట్లు తెలిపారు.

# కూటమిప్రభుత్వం సహాయంతో ఇంటికి వచ్చాం

## అన్యాయంగా 52 రోజులు జైల్లో పెట్టారు



కాకినాడ(మనసులోమాట)సెప్టెంబర్30: శ్రీలంక జాఫ్నా జైలు నుంచి నలుగురు మత్స్యకారులు ఎట్టకేలకు కాకినాడ చేరుకున్నారు. నావిగేషన్ వ్యవస్థలో ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగా పొరపాటున శ్రీలంక సముద్ర జలాల్లోకి ప్రవేశించి, 52 రోజులు అక్కడి జైల్లో ఉన్న కాకినాడ మత్స్యకారులు ఎట్టకేలకు కుటుంబ సభ్యుల చెంతకు చేరారు. ఆగస్టు 4న కాకినాడలోని జగన్నాథపురం ప్రాంతానికి చెందిన బ్రహ్మానందం సహా మరో ముగ్గురు మత్స్యకారులను అక్రమంగా తమ సముద్ర జలాల్లోకి ప్రవేశించారన్న కారణంతో శ్రీలంక కోస్ట్‌గార్డ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని జాఫ్నా జైల్లో నిర్బంధించారు. కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్.. శ్రీలంకలోని భారత కాన్సుల్ జనరల్ అధికారి సాయి మురళితో మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఎప్పటికప్పుడు ఢిల్లీలోని విదేశాంగశాఖ అధికారులను సంప్రదించి మత్స్యకారుల విడుదలకు చర్యలు తీసుకోవాలని ఒత్తిడి తీసుకొచ్చారు. శ్రీలంకలోని భారత దౌత్య అధికారులు విస్తృత సంప్రదింపులు జరిపి, మత్స్యకారుల తరఫున న్యాయపోరాటం చేసి వారిని విడిపించారు. గురువారం నలుగురు మత్స్యకారులు జైలు నుంచి విడుదలకాగా.. బోట్లలో సముద్రమార్గంలో మంగళవారం కాకినాడ చేరుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కొండబాబు, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ స్థానికులు కాకినాడ చేరుకున్న మత్స్యకారులకు స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం సహకారంతో క్షేమంగా విడుదలయ్యామని మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఘనంగా 'ది ఏపీ స్టేట్ బీఎంపీ అసోసియేషన్' 40 వ ఆవిర్భావ దినోత్సవం

**రాజమండ్రి, సెప్టెంబరు 30 (మనసులో మాట) :** ది ఏపీ స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్' రాజమండ్రి నగర శాఖ ఆధ్వర్యంలో సంఘం 39 సంవత్సరాలు పూర్తి చేసుకుని 40వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు లంక సత్యనారాయణ సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. విచ్చేసిన సభ్యులకు 40 వ వార్షికోత్సవ ఎక్స్ లెన్స్ అవార్డులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారుడు ఆకాశం గౌరీష్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మ శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్కే ఇమామ్, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు పక్కుర్తి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఎంవీవీ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి డీ రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవంలో 150 మంది సభ్యులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారని నగర అధ్యక్ష,



కార్యదర్శులు, కోశాధికారి వీ బాలకృష్ణ, వీవీ ప్రసాద్ బాబు, వీ శివశంకర్, కార్యవర్గం ఒక ప్రకటనలో తెలిపారు

# పాద గయా క్షేత్రాన్ని సందర్శించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



**పిఠాపురం, సెప్టెంబరు 30 (మనసులో మాట):** శ్రీ దేవీ శరన్నవరాత్రులను పుర-స్కరించుకుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దక్షిణ కాశీగా పేర్గాంచిన పిఠాపురం శ్రీ పాద గయా క్షేత్రాన్ని సందర్శించారు.ఆలయ ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ మంత్రిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో కొలువైయున్న పదవ శక్తి పీఠం శ్రీ పురుహూతికా అమ్మవారిని, స్వయంభువుగా వెలసిన శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారిని, శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారిని, శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు పాదగయా క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం ఈవో శ్రీ స్వామివారి శేష వస్త్రాలతో మంత్రి వాసంశెట్టి సుభాష్ ను సత్కరించి, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ వీ మణికుమార్, అర్చకులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కే దత్తాత్రేయ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా సమావేశం



రాజమండ్రి, సెప్టెంబరు 30 (మనసులో మాట):రాజమండ్రి బీజేపీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా గోదావరి జోనల్ సమాగమం (ఓబీసీ మోర్చా శక్తిని సమీకరించే ) సమావేశం నిర్వహించారు. సమావేశంలో కార్యక్రమ ఇంచార్జి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొల్లి నిర్మలా కిషోర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్, కార్యక్రమ జోనల్ ఇంచార్జి అయినం బాలక్రిష్ణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల నాగేంద్ర కుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురగంటి సతీష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోడేపల్లి నాగు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, బీసీ నాయకురాలు నర్సిపల్లి హారిక, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, ఆరు జిల్లాల ఓబీసీ మోర్చా అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయులకు ఇండక్షన్ ట్రైనింగ్

(మనసులో మాట), సెప్టెంబరు 30: కొవ్వూరు డివిజన్ పరిధిలోని తొమ్మిది మండలాలకు చెందిన మెగా డీఎస్సీ-2025లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు అక్టోబరు 3 నుండి 10వ తేదీ వరకు ఇండక్షన్ ట్రైనింగ్ నిర్వహించనున్నట్లు పశ్చిమ గోదావరి జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి ఈ నారాయణరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమం రెసిడెన్షియల్ మోడ్‌లో జరుగుతుందని, ట్రైనింగ్‌లో పాల్గొనడం తప్పనిసరి అని తెలియజేశారు. శిక్షణ పూర్తయిన తరువాతే ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణకు హాజరు కాని వారు తదుపరి విడతలో శిక్షణ పూర్తిచేసిన తరువాత మాత్రమే పోస్టింగ్ పొందగలరని ఈ సందర్భంగా డీఈఓ నారాయణ వెల్లడించారు. ముఖ్య గమనికలు.. ట్రైనింగ్ క్యాంప్‌లో హాజరయ్యే ఉపాధ్యాయులు ఎవరికి వారు వారికి సంబంధించిన బెడ్ షీట్స్, వ్యక్తిగత సామగ్రి, ఉదయం జాగింగ్ కోసం రన్నింగ్ షూస్, ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్స్ వెంట తెచ్చుకోవాలన్నారు. అనారోగ్యంతో ఉన్నవారు లేదా మందులు వాడుతున్నవారు అవసరమైన మందులను శిక్షణా కార్యక్రమం పూర్తి కాలానికి వెంట తీసుకు రావాలన్నారు. అదే విధంగా ఫార్మల్ డ్రెస్ కోడ్ తప్పని సరిగా పాటించాల్సి ఉంటుందన్నారు.శిక్షణ వేదికలు..కేటగిరి వారీగా.. వేదిక 1: ఢిల్లీ పబ్లిక్ స్కూల్, గొల్లలకోడేరు రోడ్, భీమవరం (స్కూల్ అసిస్టెంట్స్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సంస్కృతం, గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం)వేదిక 2: స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజీ,



సీతారాంపురం, నరసాపురం(స్కూల్ అసిస్టెంట్స్ సోషల్ స్టడీస్, ఫిజికల్ ఎడ్యుకేషన్)వేదిక 3: ఎస్కేఎస్డీ మహిళా కళాశాల, ఓల్డ్ టౌన్, తణుకు(సెకండ్ గ్రేడ్ టీచర్స్)వేదిక 4: సీఎస్ఎన్ ఎస్టేట్, ఇండస్ట్రియల్ ఏరియా (సెకండ్ గ్రేడ్ టీచర్స్).

# బియ్యం షాపులో పనిచేస్తూ టీచర్ అయ్యాడు



రాజమండ్రి (మనసులో మాట), సెప్టెంబరు 30:తల్లిదండ్రులు ఇద్దరూ వ్యవసాయ కూలీలు. పిల్లలను చదివించే స్తోమత లేదు. చందాలు పోగేసుకుని చదువు కన్నాడు. పేదరికం జయించడానికి ఉద్యోగం సాధించాలని నిరంతరం పోరాడుతూనే ఉన్నాడు. ప్రతి డీఎస్సీ పరీక్షల్లోనూ ఏదో ప్రమాదం ముంచుకొచ్చేది. ఉద్యోగం వచ్చినట్టే వచ్చి చేజారిపోయేది. కరోనా మహమ్మారి వచ్చి తండ్రిని, అక్కను, అన్నయ్యను తీసుకెళ్లి పోయింది. ఒంటరివాడైపోయాడు. నలభై నాలుగేళ్ళు వచ్చినా పిల్లని ఇస్తానన్న వాళ్ళు ఎవరూ లేరు. ఆశలన్నీ ఆవిరైపోయాయి. బియ్యం షాపులో కూలీగా పని చేసేవాడు. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం డీఎస్సీ ప్రకటించింది. ఇతనికి చివరి అవకాశం మిగిలింది. ప్రయత్నించాలా..? మానేయాలా...? అనే మీమాంస. ఏదైతే అయిందని కొద్ది రోజులు పని మానేసి చదువుపై దృష్టి పెట్టాడు. కోచింగ్ సెంటర్ కు వెళ్లే ఆర్థిక స్థోమత లేదు. తెలిసిన వారి దగ్గర పుస్తకాలు తీసుకుని చదువుతూనే ఉన్నాడు. అది ఏ స్థాయిలో అంటే ఇతనిపై పగబట్టిన పేదరికం కూడా జాలిపడే లా చదివాడు. చివరికి అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ఏడిది గ్రామానికి చెందిన బొమ్మలి రాంబాబు ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువు సాధించారు. అది ఎలాగో పరిశీలిద్దాం... ఆయన తల్లిదండ్రులు సంగయ్య, సుజనమ్మలు సుమారు 50 సంవత్సరాల క్రితం బొబ్బిలి నుంచి ఉపాధి కోసం మండపేట వచ్చారు. అయితే మండపేట పట్టణంలో ఇంటి అద్దెలు భరించలేక సమీపంలో ఏడిద చేరుకున్నారు. తల్లిదండ్రులు ఇద్దరూ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవన సాగించేవారు. సుమారు 40 ఏళ్ల క్రితం అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఇల్లు లేని వారికి కట్టించిన కాలనీ ఇల్లు (పెంకుటిల్లు) ఇచ్చారు. ఇప్పటికీ పెంకులూడిపోయిన ఆ ఇల్లే ఆధారం. వీరికి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. అయితే వీరిని చదివించడం సాధ్యం కాదని పెద్దబ్బాయిని బొబ్బిలిలోని వాళ్ళ బంధువులకు ఇచ్చేశారు. ఇద్దరు అబ్బాయిలను కూలి పనులకు తీసుకెళ్లకుండా చదివించడం మొదలుపెట్టారు. అలా పదో తరగతి రాంబాబు, రమేష్ సోదరులు పూర్తి చేశారు. రాంబాబుకు రమేష్ అన్నయ్యతో పాటు స్నేహితుడు కుడా అని చెప్పాలి. వీరు వలస రావడం వల్ల వీరికి ఇక్కడ బంధువులు ఎవరు ఉండేవారు కాదు. అలాగే స్నేహితులు కూడా లేకపోవడంతో అన్నయ్య లోనే స్నేహితులను చూసుకునేవాడు. ఇంటర్మీడియట్ మండపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదివేందుకు ఎంపీసీ గ్రూప్ కు దరఖాస్తు చేశారు. అయితే ఆ తండ్రి ఎంపీసీ గ్రూప్ కి ఖర్చు ఎక్కువవుతుంది చదివించలేను, సీఈసీ తీసుకోమని చెప్పాడు. అయితే మండపేట కాలేజీలో ఆ సీట్లు పూర్తయి పోయాయి. దీంతో కడియం మండలం మురమండ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సీఈసీ లో చేరారు. ఏడిద నుండి సైకిల్ పై మురమండ వెళ్ళి ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. ఆ తర్వాత మండపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కళాశాలలో బీఏ ఉత్తీర్ణత సాధించారు. అలాగే శ్రీకాకుళంలో ఆంధ్రా యూనివర్సిటీకి అనుబంధంగా ఉండే అంబేద్కర్ యూనివర్సిటీలో ఎంఏ పూర్తి చేశారు. అనంతరం రాంబాబు బీఈడీకి ఎంట్రన్స్ పరీక్ష రాశారు.మచిలీపట్నం నేషనల్ కళాశాలలో సీటు వచ్చింది. కానీ చదువుకోవడానికి మాత్రం డబ్బు లేవు. ఈ కుర్రాడు పరిస్థితి చూసి ఏడిది రథం వీధిలో ఉండే రాజు మాస్టర్ ప్రోత్సహించారు. బీఈడీ అవకాశాన్ని వదులుకోవద్దని చెప్పి కొంత ఆర్థిక సాయం చేసి ఆ గ్రామ కొత్తపేట ఎలిమెంటరీ స్కూల్లో పనిచేసే ప్రసాద్ మాస్టారుకు పరిచయం చేశారు. అక్కడ ఆ మాస్టర్ తో పాటు దుళ్ల గ్రామానికి చెందిన కంటిపూడి సత్యనారాయణ మాస్టారులు దాతలు వద్దకు తీసుకెళ్లారు. ప్రసాద్ మాస్టారు తన మోటార్ సైకిల్ పై రాంబాబుని అర్తమూరు సత్తి బులిస్వామి రెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్, ఆలమూరు సమతా స్వచ్ఛంద సేవా సంస్థ, రావులపాలెం రాఘవేంద్ర కంటి ఆసుపత్రికి చెందిన ట్రస్టు ద్వారా కొంత నిధులను సమకూర్చి బీఈడీ పూర్తి చేయడానికి కారకులయ్యారు. అప్పటి నుంచి టీచర్ అవ్వటానికి రాంబాబు చేయని ప్రయత్నం అంటూ లేదు. 2008 డీఎస్సీ తొలి ప్రయత్నంలోనే ఎంపికయ్యాడు. సర్టిఫికెట్లు పరిశీలన కూడా పూర్తయింది. నియామక ఉత్త-ర్వులు రావడమే ఆలస్యం. ఇంతలో ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుతో కొందరి ఉద్యోగాలు తారుమారయ్యాయి. అటువంటి దురదృష్టవంతులలో ఈ రాంబాబు ఉండటం బాధాకరం. ఉద్యోగం వచ్చినట్లే వచ్చి చేజారిపోయింది. ఇక 2012లో డీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతుండగా తల్లి సుజనమ్మకు గుండెపోటు వచ్చింది.. ఆసుపత్రిలో తల్లిని చూసుకోవడంలో ఉండిపోయాడు. చివరకు ఆమె మరణించింది. అటువంటి పరిస్థితుల్లో ఆ పరీక్షల్లో విజయం సాధించలేకపోయారు. అంటే అతన్ని దురదృష్టం ఏ విధంగా వెంటాడుతుందో చూడండి. 2018 డీఎస్సీ పరీక్ష సిద్ధమవుతుండగా తండ్రి సంగయ్య ప్రమాదంలో కాలు విరిగిపోయింది. అతనిని సంరక్షణ చూసుకుంటూ ఆసుపత్రిలో ఉండిపోవడం వల్ల ఆ పరీక్షల్లో కూడా గెలవలేకపోయారు. ఇతను ఎంఏ, బిఈడీ చదవటం వల్ల పలు కాన్వెంట్లు, ప్రైవేటు స్కూల్లో పనిచేస్తూ ఉండేవారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉండగా యావత్తు ప్రపంచాన్ని గజగజలాడించిన కరోనా మహమ్మారి ఈ కుటుంబాన్ని పొట్టనపెట్టుకుంది. తండ్రి సంగయ్య, అక్క బొత్సా లక్ష్మి, స్నేహితుడు లాంటి అన్నయ్య రమేష్ లు రెండు వారాల వ్యవధిలోనే రాంబాబు కళ్లముందే మృతి చెందారు. ఒంటరి వాడైపోయాడు. మానసిక ఒత్తిడి ఎక్కువై పోయింది. అలాంటి పరిస్థితుల్లో మరో అక్క రాజాన సుందరమ్మ ఏడిద వచ్చి రాంబాబుకు వండి పెడుతున్నారు. ఎంత చదువు చదివినా పెళ్లి చేసుకోవడానికి కూడా ఎవరు ముందుకు రాని పరిస్థితి. దుర్బలమైన ఆర్థిక పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నందున వీరిని చూశావారెవరు లేకుండా పోయారు. కనీసం జాలి పడేవారు కూడా లేరు. ఇతని దారిద్ర్యం తమకు ఎక్కడ అంటుకుంటుందోనని దూరం దూరంగా ఉండేవారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఆలమూరు మండలం చెముడులంక హై స్కూల్ పక్కన ఉన్న గుప్తా రైస్ స్టోర్ లో పనికి చేరాడు. ఇతని చదువును చూసి ఆ యాజమాన్యం బరువు పనులు చెప్పకుండా తేలికపాటి పనుల బాధ్యతలు ఇచ్చేవారు. ఎంతో నమ్మకంగా పనిచేయడంతో వారు రాంబాబును పనివాడుగా కాకుండా ఆప్యాయతగా చూసుకునేవారు. సైకిల్ పైనే ఏడిద నుంచి చెముడులంక రోజు వెళ్లి వచ్చేవారు. ఇలాంటి పరిస్థితుల్లో డీఎస్సీని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో యాజమాన్యం కొంతకాలం పని మానేసి చదువుకోమని సూచించారు. అయితే కోచింగ్ సెంటర్ కు వెళ్లే ఆర్థిక పరిస్థితులు లేకపోవడం వల్ల తెలిసిన వారి వద్ద పుస్తకాలు తీసుకుని రేయింబవళ్ళు చదువుతూనే ఉన్నాడు. అంటే కసి అనేదానికి చివరి దశ అన్నమాట. ఆ స్థాయిలో చదివారు. అలా చదవడం కూడా ప్రమాదమే కదా. అదే జరిగింది. ఇంట్లోనే పడిపోతూ ఉండేవాడు. ఇదేంటని ఆసుపత్రి తీసుకెళ్తే ఇతనికి ఎక్కువగా చదువుతూ ఉండటం వల్ల నిద్రలేక కంటికి రెట్టిగో అనే వ్యాధి సోకింది.. విశ్రాంతి కావాలన్నారు. అంతే మళ్ళీ తన పని అయిపోయింది అనుకున్నాడు. అలాగే మందులు వాడుతూ ఆ చదువును కొనసాగిస్తూ వచ్చాడు. ఎక్కడా నిరుత్సాహం అనేదాన్ని తన దరిదాపుల్లోకి రానీయకుండా చూసుకున్నాడు. చివరకి అమలాపురం

యాజమాన్యం బరువు పనులు చెప్పకుండా తేలికపాటి పనుల బాధ్యతలు ఇచ్చేవారు. ఎంతో నమ్మకంగా పనిచేయడంతో వారు రాంబాబును పనివాడుగా కాకుండా ఆప్యాయతగా చూసుకునేవారు. సైకిల్ పైనే ఏడిద నుంచి చెముడులంక రోజు వెళ్లి వచ్చేవారు. ఇలాంటి పరిస్థితుల్లో డీఎస్సీని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో యాజమాన్యం కొంతకాలం పని మానేసి చదువుకోమని సూచించారు. అయితే కోచింగ్ సెంటర్ కు వెళ్లే ఆర్థిక పరిస్థితులు లేకపోవడం వల్ల తెలిసిన వారి వద్ద పుస్తకాలు తీసుకుని రేయింబవళ్ళు చదువుతూనే ఉన్నాడు. అంటే కసి అనేదానికి చివరి దశ అన్నమాట. ఆ స్థాయిలో చదివారు. అలా చదవడం కూడా ప్రమాదమే కదా. అదే జరిగింది. ఇంట్లోనే పడిపోతూ ఉండేవాడు. ఇదేంటని ఆసుపత్రి తీసుకెళ్తే ఇతనికి ఎక్కువగా చదువుతూ ఉండటం వల్ల నిద్రలేక కంటికి రెట్టిగో అనే వ్యాధి సోకింది.. విశ్రాంతి కావాలన్నారు. అంతే మళ్ళీ తన పని అయిపోయింది అనుకున్నాడు. అలాగే మందులు వాడుతూ ఆ చదువును కొనసాగిస్తూ వచ్చాడు. ఎక్కడా నిరుత్సాహం అనేదాన్ని తన దరిదాపుల్లోకి రానీయకుండా చూసుకున్నాడు. చివరకి అమలాపురం సమీపంలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష రాయడానికి వెళ్లాడు. పరీక్ష రాస్తూనే మధ్యలో కుప్పకూలి పోయాడు. ఇన్విజిలేటర్లు ఏంటి విషయమని ఆరా తీశారు. పరిస్థితి వివరించాడు. మందులు వేసుకుని మళ్లీ పరీక్ష రాయడం మొదలు పెట్టాడు. ఆ విధంగా సుమారు 15 నిమిషాలు పరీక్ష సమయం వృధా అయిపోయింది. ఈ పరిస్థిత-ుల్లో ఈ పరీక్ష కూడా గెలవలేననే నిర్ణయానికి వచ్చేశాడు. కానీ ఫలితాలు చూస్తే పూర్తిగా రాంబాబు వైపుకు వచ్చేశాయి. ముందుగా చెప్పాను కదా ఇతన్ని వెంటాడిన పేదరికం, దారిద్రం వంటివన్నీ జాలిపడ్డాయి. ఇక అతన్ని ఇబ్బంది పెడితే అర్థమే ఉండదనుకున్నాయి. అందుకునే ఒకే పరీక్షలో రెండు ఉద్యోగాలకు సెలెక్ట్ అయ్యారు. వాటిల్లో స్కూల్ అసిస్టెంట్ సోషల్ (ఎస్సీ కేటగిరీలో 75వ రోస్టర్ పాయింట్)ను ఎంచుకున్నాడు. దీనితో పాటు టిజిటి 138 వ ర్యాంకు సాధించారు. చూశారా.. రాంబాబు జీవితంలో ఓడిపోయి, పడిపోయి మళ్లీ లేచి ఎలా నిలబడ్డారో. యావత్తు ప్రపంచానికి చాటి చెప్పింది ఏంటంటే నిరుత్సాహాన్ని దరి చేరనీయకుండా కష్టపడి చదివితే లక్ష్యం చేరుకోవచ్చని.

# భారీ ఎత్తున అన్న సమర్పణ

రాజమండ్రి రూరల్, సెప్టెంబరు 30 (మనసులో మాట):దేవీ నవరాత్రుల సందర్భంగా మంగళవారం రాజమండ్రి రూరల్ బొమ్మూరు రాఘవేంద్ర నగర్ లో భారీ ఎత్తున అన్న సమర్పణ చేశారు. గొర్రెల యేసు, కుమారి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాజమండ్రి రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు మత్సేటి శివసత్య ప్రసాద్, కామిని భాస్కర్, బీమరశెట్టి రమేష్, పలివెల సత్యనారాయణ, పితాని రాజు, రాయుడు సునీల్, చీకట్ల సూరిబాబు, లక్కింశెట్టి రాజు, వాసంశెట్టి మారయ్య, బాటరీ వాసు, కృష్ణవేణి, దేవి, కాసులు, పితాని మీనా తదితరులు పాల్గొన్నారు.



మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం

చిత్తూరు | కడప

బుధవారం 1- 10 - 2025




# హౌస్ వైఫ్ అంటే అంతసులవైనపనికాదు



తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి(మనసులోమాట)సెప్టెంబర్30: నిత్యం రాజకీయాలు చేస్తూ ఫైర్ బ్రాండ్ లాంటి తన మాటలతో నిత్యం వార్తల్లో ఉండే టీడీపీ సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఇప్పుడు మహిళలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హౌస్ వైఫ్ అంటే అంతా సులభమైన పని కాదు అన్నారు జేసీ.. హౌస్ వైఫ్ అంటే అడ్మినిస్ట్రేటర్ అని అభివర్ణించారు. అయితే, సమాజానికి మేలు చేయాలి అనే మహిళలు ముందుకు రండి అంటూ ఆహ్వానించారు.. తాడిపత్రిలో అండర్ డ్రైనేజ్ లో వెనక ఉన్నాం.. ఎందుకంటే అండర్ డ్రైనేజ్ లో వ్యర్థ పదార్థాలు వేయడమే కారణం అన్నారు.. మహిళల సహాయ సహకారాలు మాకు కావాలి అన్నారు.. సోషల్ వర్క్ చేయడానికి ఆడపిల్లలు ముందుకు రావాలని సూచించారు.. ఒక రోజూ నేను మీటింగ్ ఏర్పాటు చేస్తా.. తాడిపత్రి బాగుండాలి అనే వాళ్లు ముందుకు రండి.. పరకపట్టాలి అంటే ధైర్యం ఉండాలన్నారు.. ఇక, త్వరలో నెలకు రెండు లక్షలు ఇచ్చిన పని చేసే వాళ్లు ఉండరు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.. మంచి పనులు చేసి మీకు గుర్తింపు తెచ్చుకోండి అంటూ సూచించారు టీడీపీ సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి..

# పత్తికొండ పట్టణంలో ఘోర రోడ్డు

పత్తికొండ (మనసులో మాట), సెప్టెంబరు 30: పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పట్టణంలోని గుత్తి రోడ్ లో బియ్యం లోడుతో ఎగువ మిట్టపై వెళ్తున్న లారీ బ్రేక్ ఫెయిల్ ఐ ప్రమాదవశాత్తు రివర్స్ రావడంతో ప్రమాదం జరిగింది. లారీ డ్రైవర్ అప్రమత్తంగా లేకపోవడం, జనాలు రద్దీగా ఉండే ప్రదేశం కావడంతో ప్రమాదం జరిగిన ప్రాంతంలో భయాందోళనతో అటుగా వెళుతున్న ప్రయాణికులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. సాయిబాబా గుడి దేవాలయం ద్వారం వద్ద తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామానికి వెళ్లేందుకు కూర్చున్న ఆటో పైకి లారీ రివర్స్ దూసుకెళ్ళింది. దసరా పండగ కోసం కిరాణా సరుకులు, బట్టలు కొనుగోలు చేసేందుకు ముక్కెళ్ల గ్రామానికి చెందిన శిరీష (25), భూమిక (29), మైత్రి (5) వచ్చి ప్రమాదంలో ప్రాణాలు పోగొట్టుకున్నారు. అదే ఆటోలో ప్రయాణించేందుకు కూర్చున్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. లారీ రివర్స్ రావడంతో రెండు ఆటోలు, మరో బైక్ ప్రమాదంలో దెబ్బతిన్నాయి. దీంతో చికిత్స నిమిత్తం వారిని పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విశాద సంఘటనతో ముక్కెళ్ల



గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# ప్రొద్దుటూరు సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడకపోవడం దారుణం



ప్రొద్దుటూరు (మనసులోమాట)సెప్టెంబర్30: ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాషా అసంతృప్తి వ్యక్తం చేసారు. నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించకపోవడం ప్రజలకు అసహనాన్ని కలిగించిందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రధానంగా ఎరువు, పోలీసుల వ్యవహారాలపై మాత్రమే స్పందిస్తున్నారని, ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. అయితే ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు పూర్తవుతున్నప్పటికీ పరిస్థితులు ఎక్కడా మారలేదని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే ప్రజల సమస్యలను వినడం లేదని అందుకే ప్రభుత్వాన్ని నిలదీయలేకపోతున్నారని విమర్శించారు. అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం ఇక్కడ ముఖ్యమైనవని భాషా పేర్కొన్నారు. ప్రొద్దుటూరులోని నీటి పైపు లైన్ శిథిలావస్థకు చేరి, నీరు కలుషితం అవుతున్నా కనీసం దానిగురించికూడా మాట్లాడలేదని దుయ్యబట్టారు. గత వైసీపీ కౌన్సిలర్లు ఇప్పుడు అధికార టీడీపీలో ఉన్నా, వారు అసాంఘిక కార్యకలాపాలను ఆపలేకపోతున్నారని విమర్శించారు. గతంలో ఆగిపోయిన జగనన్న ఇళ్ల అంశంపై ఎమ్మెల్యే నోరెత్తకరపోవడం దారుణమన్నారు. ఇక పోలీసులు అర్ధరాత్రి విధులు నిర్వహిస్తూ, మద్యం వ్యాపారులను కట్టడి చేస్లున్నారని టూటౌన్ సీఐ సదా శివయ్య చర్యలు ప్రజల్లో ప్రశంసలు పొందుతున్నాయని బాషా అభిప్రాయపడ్డారు.

# అనకొండల గుప్పిట్లో అడవి



ప్రొద్దుటూరు (మనసులో మాట), సెప్టెంబరు 30: రామేశ్వరం రిజర్వ్ అటవీ భూమిని ఆక్రమించి సాగు చేస్తున్న వరి ప్రొద్దుటూరు, ఒంటిమిట్ట, ముద్దనూరు న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లాలో 4,03,690 హెక్టార్ల అటవీ భూమి ఉంది. ఇందులోని వందల ఎకరాలు ఇప్పుడు అనకొండల గుప్పిట్లో ఉడిపోయాయి. కబ్జా పర్వం కళ్లెదుటే కనిపిస్తున్నా అడ్డుకోవాల్సిన అధికారులు చేష్టలుడిగి చోద్యం చూస్తున్నారు. ఇదే అదనుగా కొత్తగా అక్రమార్కులు పుట్టుకొస్తున్నారు. మరిన్ని ఎకరాలను ఆక్రమిస్తున్నారు. అడవిని సొంత ఆస్తిలా మార్చుకుంటున్నారు. ఇతరులకు విక్రయించి జేబులు నింపుకొంటున్నారు. పొద్దుటూరులో మాయమైన భూములు పొద్దుటూరు అటవీ రేంజ్ రామేశ్వరం రిజర్వ్ ఫారెస్ట్‌లో 1,044 ఎకరాలుగా దస్త్రాల్లో నమోదైంది. రెవెన్యూ, అటవీ అధికారులు సర్వే చేయగా 902 ఎకరాలే తేలింది. మిగతా 142 ఎకరాలు కనిపించలేదు. అందులో 16 ఎకరాల ఆక్రమణకు సంబంధించి 219 మందికి మాత్రం నోటీసులిచ్చారు. ః దొరసానిపల్లె, కొత్తపల్లె, రామేశ్వరం, పెద్దశెట్టిపల్లె, మోడంమీదిపల్లె, కల్లూరు, రేగుళ్లపల్లెలో 1,482 ఎకరాల అటవీ భూములున్నాయి. వీటిలో కొందరు ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారు. మరి కొందరు శాశ్వత నిర్మాణాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇంకొందరు పంట పొలాలుగా మార్చుకున్నారు. ఒంటిమిట్టలో స్వాధీనానికి వెనకడుగు ఒంటిమిట్ట మండలం జోకులపల్లి రెవెన్యూలో ఆర్ఎస్ఆర్, రెవెన్యూ దస్త్రాల ప్రకారం 4,608.12 ఎకరాలుంది. కడప- రేణిగుంట జాతీయ రహదారి విస్తరణ, అభివృద్ధికి ఇచ్చిన అటవీ భూమికి ప్రత్యామ్నాయంగా, బాక్సైట్ గనుల కారణంగా కోల్పోయిన భూములకు బదులుగా 600 ఎకరాలు అప్పగించారు. ఈ ప్రక్రియ అంతా కాగితాల్లోనే సాగింది. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో అక్రమార్కుల కన్నుపడింది. ఒకర్ని చూసి మరొకరు పాగా వేశారు. ఆరేళ్ల కిందట అటవీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే చేశారు. 33 మంది మొత్తం 142.94 ఎకరాలు కాజేశారని నిర్ధారించారు. ఇందులో కొందరు రాజకీయ నాయకులూ ఉండటంతో భూచోళ్ల జోలికెళ్లడం లేదు. ముద్దనూరులోనూ అన్యాక్రాంతం గుర్తింపు ముద్దనూరు రేంజ్ పరిధిలో 23,500 హెక్టార్ల అటవీ భూములున్నాయి. ఎంకాయకాల్వ, బెస్తవేములలో 25 ఎకరాలు అన్యాక్రాంతమైంది. కడప రేంజ్ పరిధిలోని మద్దిమడుగులో 52 ఎకరాలు కబ్జా గురైంది. పోరుమామిళ్ల రేంజ్ పరిధిలోని జ్యోతిక్షేత్రంలో 30.95 ఎకరాలు కబ్జా గురైందని అధికారులు గుర్తించారు. వల్లూరు మండలం పాపఘ్ని నది సమీపంలో సర్వే నంబరు 807లో రిజర్వ్ అటవీ ప్రాంతంలో 80 శాతం అన్యాక్రాంతమైంది. నోటీసులిస్తాం.. స్వాధీనం చేసుకుంటాం అటవీ భూముల ఆక్రమణపై కడప డీఎఫ్‌వో వినీత్ కుమార్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరింది. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో అనేక చోట్ల వందల ఎకరాల అటవీ భూములు అన్యాక్రాంతమయ్యాయన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కొందరు ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చామని చెప్పారు. అయినా కబ్జాలోనే ఉంటే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రొద్దుటూరు రామేశ్వరం రిజర్వ్ అటవీ భూములను స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

## వరద ఉధ్ధృతి ప్రమాదకరంగా

# ఈత కొడుతున్న చిన్నారులు



ఆదోని మార్కెట్(మనసులో మాట), సెప్టెంబరు 30:: ఆదోని పట్టణంలోని ఆవుదూడవంకలో చిన్నారులు ప్రమాదకరంగా ఈత కొడుతున్నారు. గత కొన్ని రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో రామజల చెరువు నిండి పొంగిపొర్లుతోంది. దీంతో చెరువు నీరు ఆవుదూడవంకలో ఉధ్ధృతంగా ప్రవహిస్తూ ఇళ్లను ముంచెత్తుతూ ముందుకు సాగుతోంది. దసరా సెలవులు కావడంతో ఇళ్ల వద్ద ఉన్న చిన్నారులు నీటిలో ప్రమాదకరంగా ఈత కొడుతున్నారు. ఏమాత్రం నీటి ప్రవాహం పెరిగినా, అజాగ్రత్తగా ఉన్నా చిన్నారుల ప్రాణాలకే ప్రమాదం. ఇలాంటి వాటిని కట్టడి చేయాల్సిన పురపాలక యంత్రాంగం చోద్యం చూస్తుండడంతో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# అదిగో రబీ..విత్తన రాయితీ ఏదీ

కడప, ప్రొద్దుటూరు (మనసులోమాట)సెప్టెంబర్30: రబీ పంట కాలం అక్టోబరు 1 నుంచి ప్రారంభం కానుంది. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు రాయితీలో విత్తనాలను పంపిణీ చేయాలని అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. అయితే ధరలు ఇంకా ఖరారు చేయలేదు. సేకరణ ప్రక్రియ కూడా ప్రారంభించలేదు. దీంతో అదునులో నాణ్యమైన విత్తనం అందుతుందా అనే అనుమానాలు అన్నదాతల్లో రేకెత్తుతున్నాయి. ప్రతిపాదనలతో సరిపుచ్చారుఈ ఏడాది రబీ సీజన్‌లో వ్యవసాయ శాఖ ద్వారా అయిదు రకాల విత్తనాలను కర్షకులకు 45,758 క్వింటాళ్లు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు సేకరణ, సరఫరా బాధ్యతలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థకు అప్పగించారు. క్వింటా పూర్తి ధర, రాయితీ శాతం, రైతు ఎంత చెల్లించాలని ఇంకా ఖరారు చేయలేదు. ఇంతవరకు వంగడాలే ఆర్ఎస్‌కేలకు చేరలేదు. ముందస్తుగా ఇస్తే సాగుదారులకు ఉపయుక్తంగా ఉంటుంది. అన్నదాతల ఎదురుచూపుకడప, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, ముద్దనూరు, పులివెందుల, పోరుమామిళ్ల డివిజన్ల పరిధిలో నల్లరేగడి, మెట్ట భూములు అధికం. శనగ పంటను ఏటా 75 వేల హెక్టార్లకు పైగా సాగు చేస్తుంటారు. ఆ మేరకు ఇప్పటికే సేద్యపు పనులు ముమ్మరం చేశారు. మినుము, పెసర, వేరుసెనగ, నువ్వు పంటను కూడా ఎక్కువగానే పండిస్తుంటారు. వీరంతా రాయితీ వంగడాల కోసం ఎదురుచూస్తున్నారు.



విత్తన పంపిణీకి ఇబ్బందులు రానీయంరబీలో రాయితీపై విత్తనాలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. సేకరణ, సరఫరా బాధ్యతలను ఏపీ సీడ్స్‌కు అప్పగించాం. ధరలు ఖరారవ్వగానే తెప్పిస్తాం. రైతులు ఆర్ఎస్‌కేలకు వెళ్లి పేర్లు నమోదు చేసుకోవాలి. ఇబ్బందులు రాకుండా ప్రత్యేకంగా దృష్టిసారిస్తాం. చంద్రానాయక్, జిల్లా వ్యవసాయాధికారి

# మూత్రగండం గట్టెక్కిస్తారా



వైద్య చికిత్సలకు చాలని యంత్రాలు యంత్రాల కొరతతో వినియోగంలోకి తేకుండా ఉంచిన పడకలు బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు సామాజిక ప్రభుత్వ వైద్యశాలలో రూ. రెండు కోట్లతో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం 25 పడకలు, ఎనిమిది యంత్రాలను అమర్చారు. డాక్టర్, మేనేజర్, టెక్నీషియన్, స్టాఫ్‌నర్స్, ఇద్దరు కంటింజెంట్ వర్కర్లను నియమించారు. నిర్వహణ బాధ్యతను 2023లో రాహే కంపెనీకి అప్పగించారు. ఇక్కడికి మూత్రపిండ సంబంధిత వ్యాధులతో చికిత్స పొందేందుకు వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. అదే సమయంలో అందుకు అనుగుణంగా యంత్రాలు, సిబ్బంది లేక పేద రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.జనరేటర్, బోరు కూడా లేదు: చికిత్స చేయించుకునేందుకు ఇక్కడికి బద్వేలు పరిసర ప్రాంతాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుంచి 60 మంది వరకు నిత్యం వస్తుంటారు. ఈ సంఖ్యకు తగ్గట్టు సేవలు అందించేందుకు యంత్రాలు, సిబ్బంది ఆసుపత్రిలో లేకపోయారు. దీంతో అదనంగా వచ్చిన పడకలను వినియోగించకుండా మూలనే ఉంచారు. ప్రత్యేకంగా జనరేటర్ లేదు. విద్యుత్తు సరఫరా నిలిస్తే ఇబ్బంది పడాల్సి వస్తోంది. బోరు మోటరు ఏర్పాటు చేయలేదు. రవాణా సౌకర్యం లేక ఇక్కట్లు: డయాలసిస్ చేయించుకునేందుకు వచ్చే రోగులకు రవాణా సౌకర్యం కూడా లేకపోయింది. దీంతో వ్యయప్రయాసలకోర్చి ప్రైవేట్ వాహనాల్లో వస్తున్నారు. ఒక్కొక్క రోగి వారానికి మూడుసార్లు కేంద్రానికి రావాల్సి వస్తోంది. ప్రభుత్వం అందించే పింఛను మందులు, ఆహారం, రవాణా ఖర్చులకూ సరిపోని పరిస్థితి. సమస్యలపై వైద్యాధికారి రామప్రసాద్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లింది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

# ఉర్దూవిద్యకు గ్రహణం



, ఆళ్లగడ్డ,(మనసులో మాట), సెప్టెంబరు 30:: చాగలమర్రిఅసంపూర్తిగా ఐటీఐ కళాశాల భవనంమైనార్టీల విద్యాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నా క్షేత్ర స్థాయిలో సత్ఫలితాలు అగుపించడం లేదు. మైనార్టీ విద్యార్థులకు విద్య, నైపుణ్యాభివృద్ధి, స్వయం సంవృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 2018లో 'ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమ్' పేరిట పథకాన్ని ప్రారంభించింది. ఉమ్మడి జిల్లాలో ఆరు మండలాలు ఈ పథకం కింద ఎంపికవ్వగా వాటిలో రెండు మండలాలు ఆళ్లగడ్డ నియోజకవర్గంలోనే ఉండడం విశేషం. మైనార్టీలు అధికంగా ఉన్న శిరివెళ్ల, చాగలమర్రి మండలాలు ఈ పథకం కింద ఎంపికయ్యాయి. క్షేత్ర స్థాయిలో పనులు పూర్తికాక మైనార్టీ విద్యార్థుల చదువులు కుంటుపడుతున్నాయి.వైకాపా హయాంలో నిర్లక్ష్యంమైనార్టీల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పీఎం జన వికాస్ కార్యక్రమ్ కింద శిరివెళ్ల, చాగలమర్రి మండలాల్లో రూ.6 కోట్ల నిధులతో ఐటీఐ, ఉర్దూ ఉన్నత పాఠశాల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. చాగలమర్రి మండలం పెద్దవంగలి వద్ద రూ.3.99 కోట్లతో ఐటీఐ కళాశాల ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ పనులకు ఇప్పటి వరకు రూ.2.5కోట్ల పనులు పూర్తికాగా, మిగిలిన పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. కేవలం భవన నిర్మాణం మాత్రమే పూర్తయింది. ఈ ప్రాంతంలో పది పూర్తి చేసిన మైనార్టీ విద్యార్థులకు ఐటీఐ కళాశాల ఏర్పాటు చేస్తే మేలు జరుగుతుంది. శిరివెళ్లలో రూ.1.99కోట్లతో ఉర్దూ మాధ్యమ ఉన్నత పాఠశాల నిర్మాణం చేయాల్సి ఉన్నా నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. నిధులను సద్వినియోగం చేసి మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలని ముస్లింలు కోరుతున్నారు. మిథ్యగా కళాశాల విద్యఆళ్లగడ్డ నియోజకవర్గంలో మైనార్టీ జనాభా 80వేల దాకా ఉంది. ఇక్కడ ఉర్దూ మాధ్యమంలో కళాశాల విద్యకు అవకాశమే లేని పరిస్థితి నెలకొంది. ఉర్దూ మాధ్యమంలో పది వరకు చదువుకున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ చదవాలంటే నంద్యాలకు వెళ్లాల్సిందే. 30 నుంచి 70 కి.మీ. రాకపోకలు సాగించే పరిస్థితి ఉండడంతో చాలా మంది ఉర్దూ మాధ్యమ విద్యార్థులు పదితోనే చదువు ఆపేస్తు న్నారు. ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

# మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ తగదు



రాజమండ్రి (మనసులో మాట), సెప్టెంబరు 30:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడానికి తీదుకున్న నిర్ణయం పట్ల వైఎస్ఆర్ సీపీ ఎస్సీ సెల్ విభాగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వైసీపీ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాజమండ్రి గోకవరం బస్టాండు వద్దగల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. అలాగే ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటు వ్యవస్థకు ధారాదత్తం చేయడం సరికాదన్నారు. వైసీపీ హయాంలో సాధించిన మెడికల్ కళాశాలపై ఈ పెత్తనం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎస్ వేణు, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నక్కా శ్రీ నగేష్, వైసీపీ జిల్లా జనరల్ సెక్రటరీ దాసి వెంకటరావు, తిరగాటి దుర్గ, తూర్పు గోదావరి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలోని ఎస్సీ సెల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని కాంట్రాక్టర్లను తొలగించండి

గుంటూరు (మనసులో మాట), సెప్టెంబరు 30:మరోసారి కాంట్రాక్టులో పాల్గొనకుండా బ్లాక్ లిస్టులో పెట్టండిస్వచ్ఛమైన నీరందించేందుకు కృషిచౌకబారు విమర్శలను ప్రజలే తిప్పి కొడతారుగుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్శివ నాగరాజు కాలనీ సంపత్ నగర్ లో రూ.1.23 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనమంచినీటి సరఫరా బలోపేతం దిశగా చర్యలు చేపడుతున్నామని, ఇందులో అలసత్వం వహించే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళవారం శివ నాగరాజు కాలనీ, సంపత్ నగర్ ప్రాంతాల్లో రూ.1. 23 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తొలుత ఆయా ప్రాంతాలకు వెళ్లిన నసీర్ కు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శివనాజు కాలనీ నగర్ లో రూ. 97.50 లక్షలు, సంపత్ నగర్ లో రూ.25.50 లక్షలతో సీసీ డ్రెయిన్లు, రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గతంలో వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యేవని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని గుర్తు చేశారు. అయితే తాము ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టామని వెల్లడించారు. నగరంలో నూతన అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టిన కాంట్రాక్టర్లు బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిని వెంటనే తొలగించాలన్నారు. అవసరమైతే వారిని మరోసారి కాంట్రాక్టులో పాల్గొనకుండా బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. గుంటూరు నగరంలో తాగు నీరు స్వచ్ఛంగా అందించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. నగరం విస్తరణం దృష్ట్యా నూతన పైపులైన్ల నిర్మాణం చేపట్టామని, భారీ వర్షాలు కురిసినందిన నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో కలుషితం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. వీటిని గుర్తించి వెంటనే నివారణ చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. కొందరు పనిగట్టుకుని చౌకబారు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారుసహకారంతో గుంటూరు నగరాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు నడుం కట్టామని, 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నామని వెల్లడించారు. ఇది మాటలు చెప్పే ప్రభుత్వం కాదని, చేతల్లో చేసి చూపించే ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గోళ్ళ ప్రభాకర్, డివిజన్ అధ్యక్షులు ఎర్రగుంట్ల ఆనంద్, గుంటి నరసింహారావు, దేవరపల్లి కుమార్, చావా కృష్ణ, సన్నిధి శ్రీనివాసరావు, కొమ్ము కిరణ్, గోగినేని శ్రీనివాసరావు, చిట్టేం సింధు,రావి వెంకటాద్రి, ముతకాని రాజేష్, నాగూర్ వలి, రెహమాన్, జనార్ధన్, మహబూబ్ పీరా, మురళి, బాలు, నరేంద్ర, వెంకట్రావు, బిట్రా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# 2న మెగా శాఖాహార సద్భావన ర్యాలీ

**2న మెగా శాఖాహార సద్భావన ర్యాలీ**

**వేలాదిమంది ధ్యాన యోగులతో రాజమండ్రిలో..**

రాజమండ్రి (మనసులో మాట), సెప్టెంబరు 30: తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రం రాజమండ్రి నగరంలో అక్టోబరు 2న విశ్వ శాంతి కోసం వేలాది మంది ధ్యాన యోగులతో మహాకరుణ ధ్యాన మహాయజ్ఞం, మెగా శాకాహార సద్భావన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్ మెంట్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెగా శాకాహార సద్భావన ర్యాలీ వివరాలను తెలియజేశారు. అక్టోబరు 2న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉదయం 8 గంటలకు మహా సంగీత విద్వాంసులచే సంగీత వేణు నాథ ధ్యానం, 9 గంటలకు మెగా శాకాహార సద్భావన ర్యాలీ, అనంతరం సంగీత ధ్యానం, ప్రముఖ గురువులు, ముఖ్య అతిధులు, సీనియర్ పిరమిడ్ మాస్టర్ల అనుభవాలు, ఆధ్యాత్మిక సందేశాలు ఉంటాయన్నారు. కూచిపూడి నృత్య బృందంచే నృత్య కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉదయం 7 గంటలకు అల్పాహారం, మధ్యాహ్నం 2 గంటలకు శాకాహార భోజనం ఉంటుందని తెలిపారు.



ప్రధానంగా 110 సంవత్సరాల హిమాలయ యోగి సంత్ సదానందగిరి మహరాజ్ ఈ కార్యక్రమాలలో పాల్గొని శాఖాహార విశిష్టతను తెలియ చెబుతారని తెలిపారు. అహింసావాదులందరూ వేలాదిగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని సీనియర్ పిరమిడ్ మాస్టర్ దారపు నాగిరెడ్డి పిలుపునిచ్చారు. పత్రీజీ అందించిన ధ్యాన, జ్ఞాన, అహింసా మార్గాన్ని మరింత బలంగా చాటుదాం అన్నారు. మహా ఉద్యమ స్ఫూర్తితో అడుగు ముందుకు వేద్దాం అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ చిట్టూరి సత్యనారాయణ మూర్తి, ఉండవల్లి అనిత, విజయలక్ష్మి, ఉక్కుసూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి

# పీఠంలో అమ్మవారికి కొబ్బరి నీళ్ళతో అభిషేకం



రాజమండ్రి (మనసులో మాట), సెప్టెంబరు 30: శ్రీ మహాలక్ష్మి అమ్మవారి పీఠంలో విజయదశమి రోజున 108 కొబ్బరి బొండాల నీళ్లతో అఖండ అభిషేకం నిర్వహించనున్నట్లు పీఠాధిపతి డాక్టర్ శ్రీమాన్ చిన్న వేంకన్నబాబు స్వామీజీ తెలిపారు. భక్తులను అనుగ్రహించడంలో గాడాల శ్రీ మహాలక్ష్మి అమ్మవారు చాలా గొప్పవారని, చాలా మంది భక్తుల కథలు ఈ విషయాన్ని నిరూపిస్తాయన్నారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రీతికరమైన గురువారం రోజున విజయ దశమి సందర్భంగా ఉదయం 8 గంటల నుండి 108 కొబ్బరి బొండాల నీళ్లతో అభిషేకించడం చాలా మంచిదని చెప్పారు. ముఖ్యంగా కొబ్బరి బొండాలు నీళ్లతో అభిషేకం చేయడం వలన దుఃఖం నశిస్తుందని మహర్షుల మాట. జీవితంలో ఆపదలు, అనారోగ్యాలు, ఆర్థికపరమైన ఇబ్బందులు, అవమానాలు దుఃఖాన్ని కలుగుజేస్తుంటాయి. అంతే కాకుండా దుఃఖం జీవితాన్ని మరింత భారం చేస్తుంటుందని చెప్పారు. అలాంటి దుఃఖానికి దూరంగా ఉండాలంటే గాడాల శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి విజయ దశమి రోజున 108 కొబ్బరి బొండాలు నీళ్లతో అభిషేకం చేయడం తద్వారా దుఃఖం నుండి విముక్తులు కావచ్చునని తెలిపారు. అంతే కాకుండా విజయ దశమి రోజున విజయముహూర్త కాలం పగలు 1:51 నుండి 2:40 వరకు ఉంటుందని, ఈ సమయంలో ఏ పనులు ప్రారంభించినా దిగ్విజయంగా పూర్తవుతాయని పీఠాధిపతి, రాజుగురు, ప్రముఖ జ్యోతిష్యులు డాక్టర్ శ్రీమాన్ చిన్నవేంకన్నబాబు స్వామీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కరుణా కృప కటాక్షాలకి పాత్రులు కావాలన్నారు. అనుగ్రహప్రధా ఫౌండేషన్ ఇంటర్నేషనల్ వైస్ చైర్మన్ సింగంశెట్టి మైహితోష్, తిమ్మారెడ్డి వెంకట అప్పారావు, దత్త నృసింహ రాజు, వేగేశ్న వెంకట నాగరాజు, ముదునూరి వెంకటలక్ష్మి, గుబ్బల గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలంక జైలు నుండి విడుదలై

# స్వదేశానికి తిరిగి వచ్చిన మత్స్యకారులు



కాకినాడ (మనసులో మాట), సెప్టెంబరు 30:జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక కృషితో శ్రీలంక జైలు నుండి విడుదలైన నలుగురు కాకినాడ మత్స్యకారులు మంగళవారం స్వదేశానికి చేరుకున్నారు. కోస్ట్ గార్డ్ అధికారులు కాకినాడ కార్యాలయంలో బంధువులకు అప్పగించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మత్స్యకారులు మాట్లాడుతూ తమను క్షేమంగా విడిపించేందుకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఎంతో కృషి చేశారని తెలిపారు. తమను శ్రీలంక కోస్ట్ గార్డు అధికారులు తమను నిర్బంధంలోకి తీసుకున్నప్పటి నుంచీ ప్రతిరోజు శ్రీలంక అధికారులు, న్యాయవాదులతో సంప్రదింపులు జరగడంతో పాటు తమ కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యం కల్పించారని తెలిపారు. దీంతో పాటు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితో చరిత్రలో తొలి సారి బోట్లను తిరిగి అప్పగించడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మత్స్యకారులకు, కుటుంబ సభ్యులకు స్వీట్లు అందజేశారు.

# ఎగిరే యంత్రుడు.. పసిగట్టి పట్టిస్తున్నాడు

అబ్బవం(మనసులో మాట), సెప్టెంబరు 30:నేరాల నియంత్రణలో కీలకంగా డ్రోన్లురాయచోటి మండలం ఎగువ అబ్బవరంలో డ్రోన్ సాయంతో గుర్తించి జూదరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు రాయచోటి, న్యూస్‌టుడే: శాస్త్ర సాంకేతికతను పోలీసు శాఖ అందిపుచ్చుకుంటోంది. నేరాల నియంత్రణకు ఉపయోగించుకుంటోంది. గతంలో ఇంటలిజెన్స్, ఎస్‌బీ విభాగాల పైనే పోలీసులు ఎక్కువగా ఆధారపడేవారు. ఇప్పుడు సైబర్ క్రైం, సోషల్ మీడియా నిఘా విభాగాలు నేరాల అదుపునకు ఎంతగానో తోడ్పడుతున్నాయి. క్షేత్రసాయిలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకున్నా డ్రోన్లు క్షణాల్లో అక్కడ దేగల్లా వాలిపోతున్నాయి.కళాశాలలు, రద్దీ కూడళ్లలో నిఘా: జిల్లాలోని ప్రధాన పట్టణాలు, రద్దీగా ఉండే ప్రాంతాలపై పోలీసులు దృష్టి సారించారు. విద్యా సంస్థలు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో విద్యార్థినులపై ఆకతాయిల చేష్టలను అరికట్టేందుకు డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. విద్యా సంస్థలు ప్రారంభం, ముగిసే వేళల్లో ఆయా ప్రాంతాలపై డ్రోన్లను ఎగురవేస్తున్నారు. ఆకతాయిల ఆటకట్టిస్తున్నారు. రద్దీ రహదారులపై డ్రోన్లతో చిత్రీకరిస్తూ వాకీటాకీ ద్వారా ట్రాఫిక్ పోలీసులను అప్రమత్తం చేస్తున్నారు.వాహనాలు నడుపుతున్న 30 మంది మైనర్లను రాయచోటి పోలీసులు డ్రోన్ సాయంతో గుర్తించారు. వారి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి ఈ నెల 27, 28 తేదీల్లో కౌన్సెలింగ్ ఇచ్చారు. రాయచోటి మండలం దిగువ అబ్బవరం గుట్టల సమీపంలో కోడిపందెం నిర్వహణను డ్రోన్ సాయంతో గుర్తించారు. అందుకు సంబంధించి



12 మంది జూదరులను ఈ నెల 23న అరెస్టు చేశారు.రాయచోటి పరిసరాల్లో బహిరంగంగా మద్యం తాగుతున్న 11 మందిని ఈ నెల 18న గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చారు.మదనపల్లె మండలం కోళ్లబైలు బాబు కాలనీలో జూదరులను ఈ నెల 23న గుర్తించి అరెస్టు చేశారు.రాయచోటి పట్టణం జగదాంబ సెంటర్‌లోని విద్యా సంస్థల వద్ద విద్యార్థినులను వెంబడిస్తున్న ఇద్దరు ఆకతాయిలను గత నెల 22న గుర్తించి పోలీసు భాషలో బుద్ధి చెప్పారు.రాజంపేట రైల్వే వంతెన, స్టేషన్, ఆర్ఎస్ రోడ్డుపై అడ్డదిడ్డంగా నిలిపిన వాహనాలను గుర్తించి ట్రాఫిక్‌ను గత నెల 22న క్రమబద్ధీకరించారు.

# స్టేషన్ల సరిహద్దులు మార్చండి

**గుంటూరులోని ఎక్కువ ప్రాంతాలు కాకాని స్టేషన్ పరిధిలో చేరాయి**

**వీటిని అర్బన్ లోకి తీసుకురావాలి**

**గుంటూరు తూర్పులో మరో స్టేషన్ ఏర్పాటు చేయాలి**

**డ్రగ్స్ నియంత్రణ, లా అండ్ ఆర్డర్ పటిష్టంగా ఉండాలి**

**కుటుంబ వివాదాలపై కమిటీ వేయండి**

**ఎస్పీ వకుల్ జిందాల్ ను కలిసిన ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (మనసులో మాట) :సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యసాధన మేరకు ప్రజలకు మెరుగైన న్యాయం అందించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్ ను ఎమ్మెల్యే నసీర్ కలిశారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. కుటుంబ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, వీటిపై విచారణలో జాప్యం జరుగుతుందని తెలిపారు. కుటుంబ వివాదాల పరిష్కారానికి ఐదుగురు సభ్యులతో కౌన్సెలింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. దీంతోపాటు డ్రగ్స్ నియంత్రణపై ఒక కమిటీని నియమించాలన్నారు. గడ్డిపాడు, ఆటోనగర్ వంటి ప్రాంతాలు పెదకాకాని స్టేషన్ పరిధిలో ఉన్నాయని తెలిపారు. పెదకాకాని స్టేషన్ పరిధి ఎక్కువగా ఉండటంతో ఈ ప్రాంతాలలో కేసుల విచారణలో జాప్యం జరుగుతుందని తెలిపారు. అయా ప్రాంతాలను గుంటూరు అర్బన్ పరిధిలోకి మార్చాలని కోరారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మూడు స్టేషన్లు ఉన్నాయని, వీటితోపాటు మరో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. స్టేషన్ కు వచ్చే ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలని చెప్పారు. వీటిపై ఎస్పీ వకుల్ జిందాల్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు.

# టోకెన్లు దొరక్క.. ఇక్కట్లు తప్పక



శ్రీవారి (మనసులో మాట), సెప్టెంబరు 30:సర్వదర్శనానికి భక్తుల నిరీక్షణ తిరుపతి(తితిదే), తిరుమల శ్రీవారి భక్తులకు జారీ చేసే సర్వదర్శన టోకెన్ల విషయంలో అనేక లోటుపాట్లు కనిపిస్తున్నాయని పలువురు ఆందోళన చెందుతున్నారు. టోకెన్లు లేని వారంతా నేరుగా తిరుమల వైకుంఠం-2 కాంప్లెక్స్ వద్దకు చేరుకుని సాధారణ క్యూలైన్‌లో గంటల తరబడి నిరీక్షిస్తూ.. స్వామిని దర్శించుకుని వస్తున్నారు.గతంలో ఉదయం నుంచి వేచి ఉన్న వారికి అర్ధరాత్రి 12 గంటలకు టోకెన్లు ఇచ్చేవారు. ఆ తర్వాత సాయంత్రం నాలుగు గంటలకు ఇవ్వడం ప్రారంభించారు. అయితే ఒకరోజు ముందుగానే టోకెన్లు జారీ చేయడంతో వృద్ధులు, పిల్లాపాపలతో వచ్చిన భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలా చేస్తే మేలు..! టోకెన్ల సంఖ్యను బట్టి భక్తులను అనుమతించాలని, లేదా ముందుగా వచ్చిన వారికి జారీ చేసినా బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

టోకెన్లు పొంది, మరుసటి రోజు ఉదయం దర్శనానికి వేచి ఉండే భక్తుల వసతిపైనా తితిదే దృష్టి సారించాల్సి ఉంది శ్రీవారి మెట్టు మార్గంలో రోజూ 2 వేల నుంచి 3 వేల టోకెన్లు జారీ చేస్తున్నారు. పరిమితికి మించి భక్తులు క్యూలైన్‌లో వేచి ఉంటూ, ఆ తర్వాత టోకెన్లు దక్కకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలా కాకుండా టోకెన్ల సంఖ్యకు తగ్గట్టుగానే భక్తుల్ని క్యూలైన్‌లోకి అనుమతిస్తే ఇబ్బంది ఉండదు. తిరుపతి నుంచి శ్రీవారి మెట్టు మార్గంలో తెల్లవారుజాము నుంచి ధర్మ రథాలతో పాటు ఆర్టీసీ సర్వీసులు అందుబాటులో ఉంచాలని, సర్వీసులు పెంచాలని భక్తులు డిమాండ్

# నింద్ర ఎంపీపీ రాజీనామా

చిత్తూరు (మనసులో మాట), సెప్టెంబరు 30:జడ్పీ, నింద్ర ఎంపీపీ దీప పదవికి రాజీనామా చేశారు. చిత్తూరులో సోమవారం జడ్పీ సీఈఓ రవికుమార్‌నాయుడిని కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. వ్యక్తిగత కారణాలతో బాధ్యతల నుంచి తప్పుకొంటున్నట్లు ఆమె తెలిపారు. రాజీనామాను ఆమోదించిన అనంతరం ఎంపీపీగా ఉప ఎంపీపీ 1, 2లో ఒకరిని నియమించే అవకాశం ఉంది.అప్పట్లో చర్చనీయాంశమైన ఎంపిక.. నాలుగేళ్ల కిందట నింద్ర ఎంపీపీ పదవి కోసం మాజీ మంత్రి రోజా, మాజీ శ్రీశైలం ఆలయ ధర్మకర్తల మండలి కమిటీ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి వర్గం మధ్య జరిగిన వర్గపోరు అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంమైంది. అధిష్ఠానం నిర్ణయం మేర మాజీ మంత్రి ఆర్‌కే రోజా వర్గానికి చెందిన దీపకు ఎంపీటీసీ సభ్యుల సంఖ్యాబలం తక్కువగా ఉన్నప్పటికీ అనూహ్యంగా ఎంపీపీ పదవిని అప్పగించారు. అప్పట్లో భంగపాటుకు గురైన చక్రపాణిరెడ్డి సోదరుడు భాస్కర్‌రెడ్డి శనివారం ఉప ఎంపీపీ దుర్గాదేవి, మరో ముగ్గురు ఎంపీటీసీ సభ్యులతో



కలిసి వెళ్లి ఆర్డీఓకు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని శనివారం ఫిర్యాదు చేసినట్లు సమాచారం. వైకాపాలో వర్గ పోరు కారణంగా తెదేపా గూటికి చేరిన భాస్కర్‌రెడ్డికి ప్రస్తుతం ఎంపీటీసీల సంఖ్యాబలం ఎక్కువగా ఉన్నందున ఆయనకే ఎంపీపీ పదవి దక్కే అవకాశముందనే వాదనలు వినిపిస్తున్నాయి.

# ఆటోవాలా.. అందుకో కానుక

తిరుపతి(నేరవిభాగం), (మనసులో మాట), సెప్టెంబరు 30:వాహనమిత్ర పథకంలో భాగంగా ప్రభుత్వం ఆటో చోదకులకు కానుక ప్రకటించింది. లబ్ధిదారులకు ఏటా రూ.15 వేలు ఇవ్వనున్నారు. అక్టోబరు 4న అర్హుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నారు. ఈ పథకం కోసం ఈ నెల 17 నుంచి 19 వరకు దరఖాస్తులు ఆహ్వానించారు. ఇలా తెలుసుకోవచ్చు: అర్హులైన లబ్ధిదారుల జాబితా స్థానిక గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంటుంది.దరఖాస్తులు: 14,757అర్హులు: 14,375తిరస్కరించినవి: 249 హోల్డ్‌లో ఉంచినవి: 133 మంజూరైన లబ్ధి: రూ.21.56 కోట్లు



# స్థానిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు


**రాజకీయ పార్టీల నేతల సమావేశంలో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ వెల్లడి**



ఆదిలాబాద్, సెప్టెంబర్ 30 (విజయక్రాం తి): జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందనీ, రాజకీయ పార్టీల నేతలు సైతం నిబంధనల పాటించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్, ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల నియమావళి అనుసరించి జిల్లా స్థాయి అధికారులు అందరిని నోడల్ అధికారులుగా నియమించి ఆదేశాలు జారీ చేయడం జరిగిందాని అన్నారుఎన్నికల నియమావళినీ తూచ తప్పకుండా పాటించాన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన వచ్చినందున నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు, బందోబస్తు, అధికారులు, సిబ్బంది నియామకం, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రక్షణ ఏర్పాట్లు ఇతర ఎన్నికల అంశాలకు సంబంధించి అధికారులు ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారఓటర్లను ప్రభావితం చేసే ప్రచార అంశాలను వెంటనే తొలగించాలని, మీడియాలో వచ్చే ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికలు ప్రతి జిల్లాలో రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని, సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు ఎంపిక చేయబడిన జిల్లాలలో మూడు విడతలుగా, మిగతా జిల్లాలలో రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారుఎన్నికల నోటీసు జారీ, ఓటర్ల జాబితా ప్రదర్శన, నామినేషన్ల దాఖలు, పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, అప్పీలు, అప్పీళ్ల పరిష్కరణ, అభ్యర్థిత్వం ఉపసంహరణ, పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, పోలిం గ్ నిర్వహణ, రీపోల్ ఉన్నట్లయితే సంబంధిత ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు, ప్రకటన ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్వహించాలనిఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సజావుగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వరరావు, శిక్షణ కలెక్టర్ సలోని, ఆర్డీఓ స్రవంతి, జడ్పి సీఈవో రాథోడ్ రవీందర్, పలువురు అధికారులు, ఆయా రాజకీయ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బాకీ కార్డే కాంగ్రెస్‌కు ఉరితాడు

**స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బ్రహ్మాస్త్రం - గ్యారెంటీల హామీలన్నీ మోసమే - ప్రతి ఇంటికీ కాంగ్రెస్ బాకీ కార్డు ఇచ్చి ప్రభుత్వ ద్రోహాన్ని ప్రజలకు తెలియజేస్తాం - మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**




సిద్దిపేట, **(మనసులో మాట), సెప్టెంబరు 30:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీ హామీలన్నీ మోసాలేనని, ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో కాంగ్రెస్ మోసాల చర్చ జరగేలా కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తామని.. ఈ బాకీ కార్డే కాంగ్రెస్‌కు ఉరితాడు అవుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ పాలనలో చేసిన మేలును, కాంగ్రెస్ పాలనలో చేసిన ద్రోహాన్ని ప్రజలకు తెలియజే స్తామని చెప్పారు. బాకీ కార్డు స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బ్రహ్మాస్త్రంగా పనిచేస్తుం దని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును హరీశ్ రావు విడుదల చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకి రూ.75 వేల రైతుబంధు, రూ.2 లక్షల రుణమాఫీ, ప్రతి మహిళకు రూ.44 వేలు బాకీ పడిందన్నారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ ఎంత బాకీ పడిందో ఈ కార్డు ద్వారా తెలియజేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో అబద్ధపు హామీలు మాత్రమే ఇచ్చారని, ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఎండగట్టారు. రైతుబంధు మొత్తాన్ని కూడా ఎగ్గొట్టారని, కౌలు రైతులకు ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శిం చారు. కరోనాలో కూడా కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో రైతు బంధు డబ్బులు ఎక్కడికో మాయమయ్యాయని ఆరోపించారు. రాహుల్‌గాంధీ, ప్రి యాంకగాంధీ, రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు గాలిలో కలిశాయని ఎద్దేవా చేశారు. 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 700 రోజులు అయినా ఒక్క హామీ అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తొమ్మి దేళ్లలో రూ.20 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తే, కాంగ్రెస్ పాలనలో ఒక్క రూపాయి కూడా విద్యార్థులకు ఇవ్వలేదని విమర్శించారు. సగం కాలేజీలు మూతపడ్డాయని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ దద్దమ్మత నానికి నిదర్శనమని మండిపడ్డారు. కాం గ్రెస్ రూ.4వేలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారునిరుద్యోగ భృతి రూ.4 వేలు ఇస్తామని ప్రియాం క గాంధీ హుస్నాబాద్‌లో చెప్పి మోసం చేసిందన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ జాబ్‌లెస్ క్యాలెండర్ అయిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఊరూరా బెల్టు షాపులు, మైక్రో బ్రూవరీలు పెట్టి తాగుబోతుల తెలంగాణ చేస్తున్నాడని విరుచుకుపడ్డారు. గ్యారంటీలకు టాటా చెప్పి లంక బిందెలకు వేట పెట్టాడని మండిపడ్డారు. ఈ సమావేశంలో సుడా మాజీ చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరాం, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# 6.25 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**అబ్దుల్లాపూర్మెట్ పరిధి కొత్తగూడలో పట్టుకున్న పోలీసులు**
**ఒకరి అరెస్ట్, పరారీలో ముగ్గురు నిందితులు**

**ఎల్బీనగర్, (మనసులో మాట), సెప్టెంబరు 30:** ఒడిశా నుంచి హైదరాబాద్ మీదుగా రాజస్థాన్‌కు మినీ వ్యాన్‌లో సిమెంట్ సంచుల మధ్యన తరలిస్తున్న రూ.6.25 కోట్ల విలువైన గంజాయిని రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ పరిధి కొత్తగూడలో మంగళవారం పోలీసులు పట్టుకు న్నారు. ఒకరిని అరెస్టు చేయగా.. ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయం రాచకొండ సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారరాజస్థాన్ రాష్ట్రం జోద్‌పూర్ జిల్లా అనియా గ్రామానికి చెందిన విక్రమ్ విష్ణోయి (22) డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇతనికి అదే ప్రాంతానికి చెందిన గంజాయి స్మగ్లర్లు దేవీలాల్, ఆయుబ్ ఖాన్, రామ్‌లాల్‌లతో పరిచయం ఏర్పడింది. దీంతో విక్రమ్‌కు ఒడిశా నుంచి గంజాయిని తెచ్చి రాజస్థాన్ జోద్‌పూర్‌లో వారికి అప్పగిస్తే ప్రతి సరుకుకు రూ.5 లక్షలు ఇస్తామని ఆశ చూపారఒప్పుకున్న విక్రమ్ ఈ నెల 29న ఒడిశా రాష్ట్రం మల్కాన్‌గిరి జిల్లాలోని గుర్తుతెలియని ప్రాంతాల నుంచి సుమారు 1,210 కిలోల నిషేధిత గంజాయిని సేకరించాడు. అక్కడి నుంచి సిమెంట్ సంచుల మధ్యన గంజాయి సంచులను దాచి టార్పాలిన్‌తో కప్పి తరలిస్తున్నాడు. హైదరాబాద్ మీదుగా రాజస్థాన్‌కు బయలుదే రాడు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం ఉదయం మహేశ్వరం ఎస్ఓటి బృందం అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌ల సహాయంతో కొత్తగూడ ఎక్స్‌రోడ్‌లో మినీ వ్యాన్‌ను ఆపి, తనిఖీలు నిర్వహించగా రూ. 6.25 కోట్ల విలువైన 1,210 కిలోల గంజా యి పట్టుబడింది. దీంతో



విక్రమ్ విష్ణోయ్‌ని అరెస్టు చేశారు. ఈ ముఠాలోని మిగ తా సభ్యులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని సీపీ వెల్లడించారు. ఇంత భారీ మొత్తంలో గంజాయిని పట్టుకోవడం ఇదే మొదటి సారి అని ఇంత చాకచక్యంగా వ్యవహరించి గంజాయిని పట్టుకున్న ఎస్ఓటి మహేశ్వరం అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులను సీపీ సుధీర్‌బాబు అభినందించారు. ఈ సమావేశంలో ఏడీసీపీ ఎండి షకీర్ హుస్సేన్, ఏసీబీ సత్త య్య, ఎస్ఓటి ఇన్‌స్పెక్టర్ టి రవికుమార్ ఉన్నారు.

# 32 ఏళ్ల సేవకు సెలవు

**పోలీస్ అకాడమీలో అట్టహాసంగా వీడ్కోలు పరేడ్**
**తల్లిని గుర్తుచేసుకొని**
**కన్నీటిపర్యంతమైన జితేందర్**



**హైదరాబాద్ (మనసులో మాట), సెప్టెంబరు 30:** ఉమ్మడి ఏపీతో పాటు ప్రత్యేక తెలంగాణకు కలిపి పోలీస్ శాఖకు 32 ఏళ్ల పాటు నిబద్ధతతో సేవలందించి, వినూత్న సంస్కరణలతో విభాగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన డీజీపీ జితేందర్ మంగళవారం పదవీ విరమణ పొందారు. హిమాయత్‌సాగర్‌లోని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. "వృత్తి జీవితంలోని విజయాలను, వ్యక్తిగత జీవితంలోని త్యాగాలను గుర్తుచేసుకుని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. గత 15 నెలల నా పదవీకాలం లో శాంతిభద్రతలను పూర్తిస్థాయిలో అదుపులోకి తేగలిగాం. రాష్ట్రవ్యాప్తంగా నేరాల రేటును తగ్గించేందుకు అనేక చర్యలు చేపట్టాందీని ఫలితంగానే ఇండియా జస్టిస్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ పోలీస్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది" అని ప్రకటించారు. నార్కోటిక్స్, సైబర్ క్రైమ్‌లపై నిరంతరం యుద్ధం చేశామని, బెట్టింగ్ మాఫియాపై దేశవ్యాప్తంగా దాడులు చేసి నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. రాష్ట్రంలోని 10 లక్షల సీసీ కెమెరాల నిఘా, టెక్నాలజీ వినియోగంతో సంచలనం సృష్టించిన అనేక కేసులను 48 గంటల్లోనే ఛేదించా మని అన్నారకామారెడ్డి, నిజామాబాద్ వరదల సమయంలో పోలీసులు ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడారని గుర్తు చేశారు. వృత్తిపరమైన బాధ్యతల నడుమ కుటుంబానికి, బంధువులకు సమయం కేటాయించలేకపోయానని జితేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తన తల్లిదండ్రులను గుర్తుచేసుకుని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ముఖ్యంగా తన తల్లిని తలచుకుని కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడున్న వారిని కదిలించింఇన్నాళ్లు తనకు అండగా నిలిచిన కుటుంబ సభ్యులకు, మిత్రులకు ఆయ న కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణకు ముందు డీజీపీ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతూ.. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజావసరాలకు తగ్గ పోలీసింగ్ సిటిజన్ సెంట్రిక్ పోలీసింగ్ అందించాలని సిబ్బందికి సూచించారు. జితేందర్ హయాంలో క్యూఆర్ కోడ్ ఫీడ్‌బ్యాక్, టూరిజం పోలీసింగ్, యంగ్ ఇండి యా స్కూల్స్ వంటి కార్యక్రమాలు చేపట్టారని అదనపు డీజీ మహేశ్ భగవత్ కొనియాడారు. కార్యక్రమానికి డీజీపీగా బాధ్యతలు చేపట్టనున్న శివధర్‌రెడ్డి హాజరయ్యారు.

## ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు సేవలు మరువలేనివి



**జనగామ (మనసులో మాట), సెప్టెంబరు 30:** జిల్లా కేంద్రంలోని 14వ వార్డ్ అంబేద్కర్ నగర్ పరిధిలో ఉన్న జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం. రమేష్ బాబు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ, పురస్కారం అందుకున్న సందర్భంగా బుధవారం రోజున దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ చైర్‌పర్సన్ దూసరి ధనలక్ష్మి 14వ వార్డు తరపున నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలమవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రధాన ఉపాధ్యాయులు రమేష్ బాబు సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు టి. జ్యోతి, జె. వాణి, ఎ. అరుణ జ్యోతి, వి. సంతోష్ కుమార్ లను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో గన్ను కార్తిక్, వేణు గౌడ్, భాగ్యలక్ష్మి, బింగి విజయ, సుజాత, మనోజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# అంబరాన్నంటిన సద్దుల సంబురం

**బతుకమ్మ ఆడిన వేలాది మంది మహిళలు**
**ఆటాపాటలతో దద్దరిల్లిన హుస్సేన్‌సాగర్ తీరం**
**లేజర్ షో, సాంస్కృతిక ప్రదర్శనలతో కనువిందు**
**హాజరైన మంత్రులు కొండా సురేఖ,**
**పొన్నం, జూపల్లి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్**

**హైదరాబాద్ (మనసులో మాట), సెప్టెంబరు 30:** గత పది రోజులుగా తెలంగాణ పల్లెపల్లెనా, వాడవాడలా పూల పరిమళాలను వెదజల్లిన బతుకమ్మ సంబురాలు చివరి అంకానికి చేరుకున్నాయి. పూల పండుగకు ముగింపు పలుకుతూ, మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై అత్యంత వైభవంగా నిర్వహించిందితీరొక్క పూలతో అందంగా పేర్చిన భారీ బతుకమ్మలను తలపైకెత్తుకుని వేలాది మంది ఆడపడుచులు తరలిరావడంతో ట్యాంక్‌బండ్ పూల సంద్రంగా మారింది. డప్పుల చప్పు ళ్లు, బతుకమ్మ పాటల హోరుతో హుస్సేన్‌సాగర్ తీరం మార్మోగిపోయింది. సంబురా లు ప్రారంభానికి ముందు మహిళలు అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుని తమ బతు కమ్మలతో తొలిపూజ నిర్వహించి, తెలంగాణ అమరులకు నివాళులర్పించారుఅనంతరం అక్కడి నుంచి 700 బతుకమ్మలతో ట్యాంక్‌బండ్‌పై ఉన్న బతుకమ్మ ఘాట్ వరకు భారీ ర్యాలీగా తరలివచ్చారు. దారిపొడవునా 500 మందికి పైగా కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సద్దుల బతుకమ్మ వేడుకల కోసం ప్రభుత్వం ట్యాంక్‌బండ్‌ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసింది. గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, హుస్సేన్‌సాగర్‌లో రంగురంగుల కాంతులతో తేలియాడిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా



నిలిచాయిసచివాలయంపై 3డీ మ్యాపింగ్ లేజర్ షోతో బతుకమ్మ చరిత్రను, తెలంగాణ సంస్కృతిని ప్రదర్శించి అబ్బురపరిచారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నివాల్, తెలంగాణ రుచులతో కూడిన ఫుడ్ స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయిఈ వేడుకలకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడు తూ.. "తెలంగాణ ఏర్పడ్డాక, ప్రజా ప్రభుత్వం లో నిర్వహిస్తున్న ఈ బతుకమ్మ వేడుక చరిత్రలో నిలిచిపోతుంది. పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి మనది. ఈ పండుగను గిన్నిస్ బుక్‌లో ఎక్కించాలనే తపనతో ప్రపంచవ్యాప్తం చేశాం" అన్నారు.

# 80 లక్షల టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యం

**రాష్ట్రంలో అదనపు నిల్వ, రవాణా సౌకర్యాలకు కేంద్రం సహకరించాలి**
**పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్, (మనసులో మాట), సెప్టెంబరు 30:** ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణలో అత్యధికంగా 80 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమా-ర్‌రెడ్డి తెలిపారు. అందుకు తమ ప్రభుత్వం సిద్ధమవుతోందని చెప్పారు. రాష్ట్రంలో సేకరణ లక్ష్యాలను, డెలివరీ నిబంధనలను సడలించి అదనపు నిల్వ, రవాణా సౌకర్యాలను కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారుకాగా 80 లక్షల టన్నుల ధాన్యం సేకరణ దేశ చరిత్రలోనే రికార్డు అని చెప్పారు. గతేడాది 67 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. 45–50 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి, 30ు35 లక్షల టన్నుల దొడ్డు రకం సేకరించామన్నారు. అంతేకాకుండా క్వింటాలు ధాన్యానికి రూ.2,389 కనీస మద్దతు ధర నిర్ణయించిన తర్వాత, 80 లక్షల టన్నుల సేకరణకు దాదాపు రూ.20,000 కోట్లు వ్యయం అవుతుందని, బోనస్ చెల్లింపులు, రవాణా ఖర్చులతో కలిపి రూ.24,000 కోట్ల నుంచి రూ.26,000 కోట్ల ఖర్చు అవుతుందని వివరించారు2024–25 కోసం కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ గడువును నవంబర్ 12 వరకు పొడిగిస్తూ, పారాబాయిల్డ్ రైస్‌గా మా-త్రమే సరఫరాను తప్పనిసరి చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులతో ఇబ్బందులు ఎదురువుతాయని కేంద్రం దృష్టికి మంత్రి ఉత్తమ్ తీసుకెళ్లారు. ముడి బియ్యం మార్పిడికి ఖరీఫ్ వరి మరింత అనుకూలంగా ఉంటుందని, అందుబాటులో ఉన్న స్టాక్‌లో 7.80 లక్షల టన్నులు ముడి బియ్యం మిల్లర్ల వద్ద ఉన్నాయని, 1.67 లక్షల టన్నుల ధాన్యం (1.13 టన్నుల బియ్యానికి సమానం) బాయిల్డ్ రైస్ మిల్లర్ల వద్ద ఉన్నదని చెప్పారు.లభ్యతను బట్టి ముడి, బాయిల్డ్ రైస్ రెండింటినీ డెలివరీ చేయడానికి అనుమతి ఇవ్వాలని, బాయిల్డ్ రైస్ లక్ష్యాన్ని రబీ సీజన్‌కు మార్చాలని కేంద్రాన్ని కోరారు. కాగా సెప్టెంబర్ చివరి నాటికి ఖరీఫ్ 2024–25 నుంచి 5.44 లక్షల టన్నుల సీఎంఆర్, రబీ 2024–25 నుంచి 14.92 లక్షల టన్నుల సీఎంఆర్ పంపిణీ చేయలేదన్నారు. దీని ఫలితంగా మిల్లర్లు కార్యకలాపాలను నిలిపివేయగా, పని లేకపోవడం వల్ల కార్మికులు రైస్ మిల్లులను వదిలి వెళ్లాల్సి వచ్చిందని ఆవేద వ్యక్తం చేశారు. 300 ప్రత్యేక రేక్‌లను (రైళ్లు) ఇవ్వండిరాష్ట్రంలోని 22.61 లక్షల టన్నుల మొత్తం ఎఫ్‌సీఐ నిల్వ సామర్థ్యంలో 21.72 లక్షల టన్నులు ఇప్పటికే నిండి ఉన్నాయని, కేవలం 0.89 లక్షల టన్నులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. తెలంగాణలోని ఎఫ్‌సీఐ గోడౌన్లు నిండిపోయాయని, వాటిని నెలకు కనీసం 300 ప్రత్యేక రేక్‌లను (రైళ్లు) ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. ఈ ఖరీఫ్ పంటలో మరో 10 లక్షల టన్నులు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.80 లక్షల మెట్రిక్ టన్నుల వరికి సమానమైన 53.60 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని, లేదంటే లక్షలాది మంది రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటారని వివరించారు. గత రబీ సీజన్‌లో తెలంగాణ 74 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించగా, కేంద్రం 53 లక్షల మెట్రిక్ టన్నులను మాత్రమే తీసుకున్నదని, ఇప్పటికే సేకరించిన రబీ పంట నుంచి మరో 10 లక్షల మెట్రిక్ టన్నులు తీసుకోవాలని, సేకరణ గడువును అక్టోబర్ 31 నుంచి వచ్చే ఏడాది జనవరి 31 వరకు పొడిగించాలని కోరారు. అదనపు లిఫ్టింగ్ నిల్వను ఏర్పాటు చేయకపోతే, కొనుగోళ్లు చేయడం సాధ్యం కాదన్నారు.

## ఆర్టిఐ దరఖాస్తుల సమాచారం ఇవ్వడం అధికారుల బాధ్యత..



గద్వాల: సమాచార హక్కు చట్టం–2005 ప్రకారం పౌరులు ఆయా శాఖల నిర్దేశిత సమాచారం నిబంధనల ప్రకారం అడిగినప్పుడు నిర్ణీత సమయంలో ఇవ్వడం సంబంధిత అధికారుల బాధ్యత అని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీనారాయణ అన్నారు. సమాచార హక్కు చట్టం కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం గద్వాల ఐడిఓసిలోని అదనపు కలెక్టర్(రెవిన్యూ) చాంబర్లో జిల్లా స్థాయి అప్పిలేట్ అథారిటీ, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులతో ఆర్టిఐ దరఖాస్తుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులను దరఖాస్తుదారులు ఆర్టిఐ ప్రకారం సమాచారం అడిగినప్పుడు నిబంధనల ప్రకారం తమ వద్ద ఉన్న సమాచారాన్ని కచ్చితంగా ఇవ్వాలన్నారు. ఇదివరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష నిర్వహించే వాళ్ళమని, ఇకపై ప్రతినెల సమావేశం ఉంటుందన్నారు. ప్రతినెల ఆయా శాఖలకు ఆర్టిఐ దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, ఎన్నింటికి సమాచారం ఇచ్చారు, అప్పిలేటి స్థాయిలో ఎన్ని ఉన్నాయో సమాచార కమిషనరేట్కు వివరాలు పంపించాల్సి ఉంటుందన్నారు. ఏదైనా శాఖలో పౌర సమాచార అధికారి, సహాయ అధికారి, అప్పిలేటు అధికారుల బదిలీలు జరిగినప్పుడు ప్రస్తుతం పనిచేస్తున్న అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లు తప్పులు లేకుండా బోర్డులో రాసి ఉంచాలన్నారు. సమావేశంలో ఏవో భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తొలగిన ఉత్కంఠ!

**ఏర్పాట్లలో అధికారగణంనిమగ్నం**



**కరీంనగర్, (మనసులో మాట), సెప్టెంబరు 30:**స్థానిక సంస్థల ఎన్నికల షె డ్యూల్ విడుదలైంది. రెండు విడుతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదలైంది. అలాగే గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలకు కూడా రెండు వి డతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలివిడత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అక్టో బర్ 9 నుంచి 11 వరకు నామినేషన్ల స్వీకరణ, అక్టోబర్ 12 పరిశీలన, అక్టోబర్ 15 నా మినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. అక్టోబర్ 23 ఎన్నికల నిర్వహిస్తారు.వంబర్ 11 న ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను విడుదల చేస్తారు. అలాగే రెండో విడత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలనామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 13 నుంచి 15 వరకు, అక్టోబర్ 16 న నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 19న నామినేషన్ల ఉపసంహరణ కు అ వకాశం కల్పించారు. అక్టోబర్ 27 న ఎన్నికల నిర్వహిస్తారు. నవంబర్ 11న ఓట్ల లెక్కిం పు అనంతరం ఫలితాలను విడుదల చేస్తారుమొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు అక్టోబర్ 21 నుంచి 23 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అక్టోబర్ 24 న నామినేషన్ లో పరిశీలన, 27ననామినేషన్ల ఉ పసంహరణకు అవకాశం కల్పించా రు. మొదటి విడత ఎన్నికలు నవంబర్ 4న నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కించి ఫలితాలను విడుదల చేస్తారు. అలాగే గ్రామ పం చాయతీ రెండవ విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 25 నుంచి 27 వరకు, 28న నామినేషన్ల పరిశీలన, 31ననామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారనవంబర్ 8 న రెండో విడత ఎన్నికల నిర్వహించి అదే రోజు ఓట్లను లెక్కించి ఫలితాలు విడుదల చేస్తారు.– ఎన్నికల నిర్వహ ణపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశంస్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూ లు విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు( సర్పంచ్, వార్డు సభ్యులు)ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారమొత్తం నాలుగు విడతల్లో జిల్లాలో ఎన్నికలు ముగుస్తాయని అన్నారు. మొదటి విడతలో హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని (6మండలాలు) ఇల్లంతకుంట, జమ్మికుంట, హుజురాబాద్, శంకర పట్నం, వీణవంక, వి సైదాపూర్ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగు తాయని తెలిపారు. రెండవ విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని (9 మండ లాలు) చిగురుమామిడి, చొప్పదండి, గంగాధర, గన్నేరువరం, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, మానకొండూర్, రామడుగు, తిమ్మాపూర్ మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అన్నారమూడవ విడతలో కరీంనగర్ డివిజన్ పరిధిలోని మానకొండూర్ మండలం మినహా అన్ని మండలాలల పరిధిలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. నాలుగో విడతలో హుజూరాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు సహా మానకొండూర్ మండల పరిధిలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ఉంటాయని అన్నాంసర్పంచ్ వార్డు, సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించిన అదే రోజు ఫలితాలు వెలుపడతాయని అన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని అన్నారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు ప్రతి మూడు, నాలుగు మండలాలకు ఒక ఆర్ఓ ను నియమిస్తున్నామని, మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారఎన్నికల నిర్వహణకు జిల్లాలో ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల, అంబేద్కర్ స్టేడియం, ప్రభుత్వ పాలిటె క్నిక్ కళాశాలలో కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అర్హతలు, ధరావత్తు వివరాలు, ఎన్నికల వ్యయం, నామినేషన్ ప్రక్రియ తదితర వివరాలను గురించి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే వివరించారుఅనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, బిజెపి ప్రతినిధులు నాంపల్లి శ్రీనివాస్, బాస సత్యనారాయణ, వాసాల రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు సిరాజ్ హుస్సేన్, మడుపు మోహన్, బిఆర్ఎస్ ప్రతినిధి సాతినేని శ్రీనివాస్, సిపిఐ(ఎం) ప్రతినిధి మిల్కూరి వాసుదేవరెడ్డి, సిపిఐ ప్రతినిధి కే.మణికంత రెడ్డి, ఏఐఎంఐఎం ప్రతినిధి సయ్యద్ బర్కత్ అలీ, టిడిపి ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బి.ఎస్.పి ప్రతినిధి సిరిసిల్ల అంజయ్యపాల్గొన్నారు.

## సంపూర్ణ మండలంగా ఇనుగుర్తి




**మహబూబాబాద్, (మనసులో మాట), సెప్టెంబరు 30:** మహబూబాబాద్ జిల్లాలో ఎన్నో ఏళ్లుగా మండలంగా ఏర్పాటు చేయాలని ఇనుగుర్తి వాసుల కోరిక గత ప్రభుత్వ హాయంలో మండల ఏర్పాటు ప్రకటనతో నెరవేరింది. అయితే మండలంలో ఏర్పాటు కావలసిన ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటులో ఆ తరువాత కాలయాపన జరిగింది. ఈ క్రమంలో కేవలం మండల ప్రకటనతోనే సరిపెట్టారంటూ ఇనుగుర్తి వాసులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారపలుసార్లు ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. దీనితో తొలుత తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశారు. అయితే తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేసినప్పటికీ కొంతకాలం పాటు మండలానికి సరిహద్దుల నిర్ణయం చేయకపోవడం, వివిధ ధ్రువీకరణ పత్రాలకు కేసముద్రం మండలం నుండి జారీ చేశారు. మళ్లీ ఇనుగుర్తి వాసులు ఆందోళన చేపట్టడంతో రెవిన్యూ సరిహద్దులు నిర్ణయించి, రెగ్యులర్ తహసిల్దార్ ను నియమించారసర్టిఫికెట్ల జారీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మండల వ్యవసాయ అధికారుల నియామకం నేపథ్యంలో ఇనుగుర్తి మండలానికి కొత్తగా ఏవో ను నియమించింది. ఆ తర్వాత మరికొంత కాలానికి మండల పరిషత్ కార్యాలయం మంజూరు చేశారు. అలాగే మండల విద్యాశాఖ కార్యాలయం కూడా మంజూరు చేశారు. ఇప్పటికే ఇనుగుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండడంతోపాటు పశువైద్యశాల కూడా ఉంఅలాగే వాణిజ్య బ్యాంకు కూడా ఏర్పాటు గతంలోనే జరిగింది. ఇక మిగిలింది ఏకైక పోలీస్ స్టేషన్ మాత్రమే. పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం కూడా కొంతకాలం నుంచి ఇనుగుర్తి వాసులు ఎదురుచూస్తున్నారు. ఇనుగుర్తి మండల పరిధిలోకి కేసముద్రం, నెల్లికుదురు మండలాల పరిధిలో ఉన్న గ్రామాలను చేర్చడంతో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇరుకుర్తి మండల పరిధిలో ఉన్న ఆయా గ్రామాల ప్రజలు అటు కేసముద్రఇటు నెల్లికుదురు పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనితో పోలీస్ స్టేషన్ ఏర్పాటు అంశం పై కూడా మండల ప్రజలు పలుమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పాటైన ఇనుగుర్తి మండలం లో మంగళవారం పోలీస్ స్టేషన్ మంజూరు చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రవిగుప్త ఉత్తర్వులు జారీ చేశారదీనితో ఇనుగుర్తి మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఏర్పడ్డాయని చెప్పవచ్చు. అయితే కొత్తగా ఏర్పడ్డ వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు రెగ్యులర్ అధికారులను నియమించకుండా, అదనపు బాధ్యతలపై నియమించడం పట్ల ఇనుగుర్తి మండల వాసులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.కొత్తగా ఏర్పడ్డ ఇనుగుర్తి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లడానికి ప్రభుత్వం అన్ని శాఖలకు రెగ్యులర్ అధికారులను నియమించాలని కోరుతున్నారు. ఏది ఏమైనా దసరా కానుకగా ఇనుగుర్తి మండలానికి కొత్తగా పోలీస్ స్టేషన్ మంజూరు చేయడం పట్ల మండల వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం



**కొత్తపల్లి (మనసులో మాట), సెప్టెంబరు 30**కరీంనగర్ పట్టణంలోని రేకుర్తి 17వ డివిజన్ లో విజయదుర్గ కాలనీ రోడ్ నెంబర్ 2 నుండి జగిత్యాల రోడ్డు వి పార్కు హెూటల్ బాలాజీ నగర్ వెళ్లే రహదారికి ఇరువైపులా చెట్లను తొలగించగలరు. 17వ డివిజన్ రేకుర్తి వర్క్ షాప్ వెనకాల గల విజయదుర్గ కాలనీ రోడ్ నెంబర్ 2 నుండి వి పార్కు నుండి జగిత్యాల మెయిన్ రోడ్డుకు వెళ్లే రహదారికి ఇరువైపులా ముళ్ళ చెట్లు ఇతర చెట్లు పొదలుగా మారి రెండు వైపులా గుబురుగా పెరిగి ప్రజలకు రవాణా రాకపోకాలకు ఇబ్బందిగా మారి, ఖాళీ నడక నడిచే వారికి తీవ్ర అంతరాయం ఏర్పడి ఆ రోడ్డులో వాహనాలు వెళ్లడం కూడా చాలా కష్టంగా ఉంది.పండుగల సమయంలో ప్రజలంతా ఇబ్బందులకు రాకపోకలకు గురవుతున్నారు. బస్తిలో పారిశుద్ధం లోపించింది. ఇరువైపులా రోడ్డుకి పెరిగిన చెట్లను తొలగించి రాకపోకాలకు ఇబ్బంది లేకుండా చెయ్యాలని బీజేపీ పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ కు ఇన్వార్డ్ లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాంపల్లి శంకర్, దుర్గం మోహన్, గొల్ల శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమ్మె విరమణ

**సమస్యల పరిష్కారానికి కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర హామీ**



**హైదరాబాద్, (మనసులో మాట), సెప్టెంబరు 30:** తమ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 1 నుంచి సమ్మెకు దిగాలని రేషన్ డీలర్లు నిర్ణయించగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పౌ-రసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర హామీ ఇవ్వడంతో రేషన్ డీలర్లు తమ సమ్మె నిర్ణయాన్ని విరమించుకున్నారు. రేషన్ డీలర్లకు ఇవ్వాల్సిన కమీషన్ ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు పెండింగ్‌లో ఉ ండటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, రేషన్ సరఫరా చేయ-ులేమని డీలర్లు తేల్చి చెప్పారదీంతో కొత్తగా సివిల్ సప్లయ్ శాఖ కమిషనర్‌గా నియామకమైన స్టీఫెన్ రవీంద్ర డీలర్లతో మంగళవారం సమావేశమయ్యారు. ఒక బ్యాగ్ 50 కిలోల బియ్యం చొప్పున పంపిణీ చేస్తే .. తమ వద్దకు వచ్చేవరకు బ్యాగులకు చిల్లులు పడి లేదా ఇతర కారణాలతో కిలో, రెండు కిలోల తక్కువగా వస్తున్నాయని, అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు స్టాక్‌లో తేడా వస్తుందని, దీంతో కేసులు నమోదు చేస్తున్నారని కమిషనర్‌కు రేషన్ డీలర్లు వివరించారవీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల ముందు డీలర్లకు రూ.5 వేల గౌరవ వేతనం, కమీషన్ రూ.300 ఇస్తామన్న హామీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వీటితో పాటు రూ.2.10 లక్షల వరకు ఇన్సూరెన్స్, ఈ నుంచి ఒక శాతం తరుగు, దిగుమతి హామీ చార్జీలను ప్రభుత్వమే భరించాలని, రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలన్నారువేబిల్టీ పెంచడంతో పాటు రేషన్ పంపిణీ ముగింపు కాగానే ఇతర రాష్ట్రాల్లో ఇచ్చినట్టుగానే వారం లో మార్జిన్ మొత్తం విడుదల చేయాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయకోటి రాజు, నాయకులు పారేపల్లి నాగరాజు, అవుల సం జీవరెడ్డి తదితరులు ఉ న్నారు.

# సింగరేణి భూములకు రక్షణ కరువు?

**సౌత్ క్రాస్ కట్ గని భూమి ఎసరుకి భారీ స్కెచ్..?**
**సివిల్ డిపార్ట్మెంటు స్థలంపై కన్ను..?**
**ప్రమాదకర స్థలాన్ని కూడా వదలని వైనం**
**పెద్ద ఎత్తున ముడుపులు అందినట్లు ఆరోపణలు ?**



**బెల్లంపల్లి (మనసులో మాట), సెప్టెంబరు 30:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఆక్రమణలకు ఎవరు అతీతం కాదు. పలుకుబడి సంఘం లో పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న కొందరు సింగరేణి భూమికి ఎసర పెడుతున్నట్లు సమాచారం. పట్టణ నడిబొడ్డున గల మూసివేత భూగర్భ గని సౌత్ క్రాస్ కట్ ఆవరణలోని విలువైన భూమిపై కబ్జాదారుల కన్ను పడింది. ఈ మేరకు రాజకీయ పలుకుబడి కలిగిన సదరు వ్యక్తులు ఈ స్థలాన్ని తమ అధీనంలోకి తెచ్చుకున్నారుఇప్పటికే చెట్లను తొలగించి చదును చేపించారు. సౌత్ క్రాస్ కట్ గని 1976లో ఆకస్మికంగా గని ప్రమాదం చోటుచేసుకుని అర్ధాంతరంగా మూతపడింది. ఈ గని ఆవరణలోని విశాలమైన భూమిలో ఇప్పటికే నీవేశాలను ఏర్పాటు చేసుకొన్నారు. చుట్టుపక్కల విలువైన ఖాళీ స్థలమంతా గృహాల నిర్మాణంతో నిండిపోయింది. మిగిలిన స్థలం పై కబ్జా కోర్ల దృష్టి పడింది. ముఖ్యంగా గని పక్కకే ఓ కమ్యూనిటీ సముదాయం ఉనదాని నిర్వాహకులే పలుకుబడిని ప్రయోగించి ఖాళీగా ఉన్న స్థలాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు జోరుగా ప్రయత్నాలు చేస-ున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే పిచ్చి మొక్కలను తొలగించి చదును చేశారు. చదును చేసిన స్థలం ఆవరణ మూతపడిన సౌత్ క్రాస్ కట్ భూగర్భ గనిలో పరిధిలోనిది. కాగా తమ పలుకుబడి, ఆర్థిక బలంతో కమ్యూనిటీ హాల్ కి దారి కోసమనీ ఈ స్థలా న్ని సొంతం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నా లు చేస్తున్నారుఇప్పటికే ప్రధాన రహదారి వైపు ఆ కమ్యూనిటీ హాల్ కి ప్రధాన ద్వారం ఉంది. గని ఆవరణ స్థలాన్ని కైవసం కోసం మరో ద్వారాన్ని తీశారు. కమ్యూనిటీ హాల్ ద్వారం నెపంతో ఉన్న సింగరేణి స్థలాన్ని కూడా ఆధీన పరుచుకోవడానికి ప్లాన్ వేశా రు. ఇప్పటికే అధికారుల అనుమతి కోసం జోరుగా పైరవీలు చేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన ఓ లీడర్‌తో డీల్ కూడా కుదుర్చుకున్నట్లు సమాచారంఅందుకుగాను ముందస్తుగా రూ.లక్షల్లో ముట్ట చెప్పారని ప్రచారం జరుగుతుంది. ఈ భూదందా వ్యవహారంపై సింగరేణి ఎస్ అండ్వ్ సీ అధికారు లకి ఉప్పందంది. రంగంలోకి దిగిన ఎస్ ఎన్ పీసీ సిబ్బంది వచ్చి చదును చేసిన స్థల%శీ%లో నిర్మాణానికి ఉద్దేశించిన ఇసుక, పునాది బండలను స్వాధీనం చేసుకున్నారు. అయినప్పటికీ స్థలం కోసం ప్రయత్నాలు మాత్రం ముమ్మరంగా సాగుతున్నాయి.ఆక్రమణకు భారీ స్కెచ్..సౌత్ క్రాస్ కట్ గని పక్కనే పాత సివిల్ డిపార్ట్మెంటు స్థలం కలిసే ఉంటుంది. ప్రధా న రహదారికి ఆనుకొని ఉండే ఈ స్థలం కోట్ల రూపాయల విలువైంది. ఈ స్థలాన్ని ఆధీనంలోకి తెచ్చుకునే భారీ స్కెచ్‌లో భాగంగా ఓ కమ్యూనిటీ నిర్వాహకులు తమ రెండో ద్వారం పక్కన ఉన్న గని ఖాళీ స్థలాన్ని వశపరచుకోవడానికి భారీ ప్రయత్నాలన్న ఆరోప ణలు వ్యక్తమవుతున్నాంరెండు దశాబ్దల క్రితం సివిల్ డిపార్ట్మెంట్ ను యా-జమాన్యం అక్కడి నుండి పాత జీఎం ఆఫీస్ కు తరలించింది. అప్పటినుంచి ఆ స్థలం ఖాళీగానే ఉంది. పాత సివిల్ డిపార్ట్మెంట్ చుట్టుపక్కల స్థలం ఇప్పటికే కబ్జాకు గురికాగా, మిగిలిన స్థలంపై కబ్జాదారుల కంటపడింది. మూతపడిన సౌత్ క్రాస్ కట్ గని ఆవరణ ప్రాంతం ప్రమాదకరమైందని ఇప్పటికే సింగరేణి యాజమాన్యం సూచిక హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసిఈ హెచ్చరికలు ఏమి ఫలించలేదు. యదేచ్ఛగా ఉల్లంఘించి ప్రమాదకరమైన స్థలమని తెలిసినప్పటికీ ఆ స్థలం లో నివాస గృహాలు, మందిరాలు వెలిశాయి. ఈ ఖాళీగా ఉన్న ఈ స్థలంలో ప్రమాదపు అంచులో వెలిసిన సముదాయాలను సింగరేణి యాజమాన్యం అడ్డుకోలేకపోయింది. అందుకు పలుకుబడి, రాజకీయ నాయకుల ప్రాబల్యం అడ్డొచ్చింది. అంతేకాదు ప్రమాదకరమైన ఈ స్థలంలో, సౌత్ క్రాస్ కట్ గని చుట్టూ గృహాల నిర్మాణంలో లక్షల రూ-పాయలు చేతులు మారాయి. ఇక మిగిలిన స్థలంపై దృష్టి పెట్టారు.ప్రధానంగా పాత సివిల్ డిపార్ట్మెంట్ ఆవరణ స్థలం లక్ష్యంగా కబ్జా ప్రయత్నాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికైతే అప్పగించడానికి అధికారులు సుముఖంగా లేరని తెలుస్తోంది. సౌత్ క్రాస్ కట్ గని ఆవరణ, సివిల్ డిపార్ట్మెంట్ సింగరేణి స్థలం పరిరక్షణ కోసం అధికారులు కాసింత కఠినంగా ఉండాలని పలువురు కోరుతున్నారు. ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా సింగరేణి విలువైన స్థలాన్ని కాపా డుకోవాల్సిన బాధ్యతను అధికారులు విస్మరించరాదు. ఏం చేస్తారో చూడాలి మరి.

# డ్రైవరు ఉండడు.. ఎక్కడికో చెబితే తీసుకెళ్లే ఆటో వస్తోంది..



ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ తయారీ సంస్థ ఒమెగా సీకి మొబిలిటీ దేశంలో తొలి సెల్ఫ్-డ్రైవింగ్ ఆటోను పరిచయం చేసింది. 'స్వయంగతి' పేరిట ఈ ఎలక్ట్రిక్ ఆటోను లాంఛనంగా ప్రవేశపెట్టింది. ఈ కొత్త మోడల్ ప్యాసింజర్ వెర్షన్ ధర రూ.4 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం కాగా.. కార్గో వెర్షన్ రూ.4.15 లక్షలకు (ఎక్స్ షోరూమ్) లభించనుంది. ముందస్తు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని, డెలివరీలు త్వరలో మొదలవుతాయని కంపెనీ ప్రకటించింస్వయంగతి ఆటో.. 10.3%ఎౌఫ్త్ర% బ్యాటరీతో వస్తుంది. ఫుల్ ఛార్జ్ చేస్తే గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. అయితే ఈ వాహనానికి అవసరమైన ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై కంపెనీ ఇంకా వివరాలు వెల్లడించలేదు. ఇందులో కంపెనీ ఈవీ ప్లాట్‌ఫాంతో పాటు ఏఐ ఆధారిత అటానమీ సిస్టమ్ ఉంది. లైడార్ టెక్నాలజీ, జీపీఎస్, 6 కిలోమీటర్ల దూరం వరకు అడ్డంకులను గుర్తించే సెన్సర్లు, మల్టీ సెన్సర్ నావిగేషన్, రిమోట్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. డ్రైవర్ లేకుండానే ముందుగానే మ్యాప్ చేసిన మార్గంలో ప్రయాణించగలదు. మొదటి దశ పరీక్షలు విజయవంతం కాగా.. రెండో దశ పరీక్షలు త్వరలో నిర్వహిస్తామని సంస్థ చెప్పింది. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల్లో నియంత్రిత కమర్షియల్ ఆపరేషన్లు ప్రారంభం కానున్నాయివిమానాశ్రయాలు, టెక్ పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలు, పారిశ్రామిక ప్రాంతాలు, స్మార్ట్ సిటీల్లో స్వయంగతి ఆటోలను ప్రవేశపెట్టే యోచనలో కంపెనీ ఉంది. రాబోయే రెండేళ్లలో 1,500 సెల్ఫ్ డ్రైవింగ్ త్రీ-వీలర్లను ఉత్పత్తి చేయాలని ఒమెగా సీకి ప్రణాళికలు వేసింది. భారత రవాణా రంగంలో స్వయంగతి ఆవిష్కరణ కీలకమైందని కంపెనీ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ఉదయ్ నారాంగ్ తెలిపారు. స్వదేశీ టెక్నాలజీతో ప్రపంచానికి మార్గదర్శనం అవ్వొచ్చని పేర్కొన్నారు. "ఏఐ, లైడార్, ఆటానమస్ నావిగేషన్ వంటి అత్యాధునిక టెక్నాలజీని భారత్‌లోనే అభివృద్ధి చేసి, అందరికీ అందుబాటులో ఉండే ధరలో తీసుకొచ్చాం" అని అన్నారు.

### ట్రెండింగ్‌లో స్వదేశీ యాప్ 'అరట్టై'..

## వాట్సప్‌నకు పోటీ ఇస్తుందా?




వాట్సప్‌కి ప్రత్యామ్నాయంగా చెన్నైకి చెందిన జోహో కార్పొరేషన్ రూపొందిన మెసేజింగ్ యాప్ 'అరట్టై' ఇప్పుడు ట్రెండవుతోంది. ఈ యాప్ ప్రస్తుతం యాపిల్ యాప్ స్టోర్‌లో సోషల్ నెట్‌వర్కింగ్ విభాగంలో నంబర్-1 స్థానంలో నిలిచింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ తాజాగా ఈ యాప్‌ను ప్రోత్సహిస్తూ ప్రజలు వాడాలని పిలుపునిచ్చారు. దీంతో ప్రస్తుతం ఈ యాప్ వార్తల్లోకెక్కితమిళంలో 'అరట్టై' అంటే 'మాట్లాడుకోవడం' అని అర్థం. టెక్స్ట్ మెసేజులు, ఫొటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు పంపడం, వాయిస్/వీడియో కాల్స్ చేయడం, స్టోరీస్, ఛానల్స్ క్రియేట్ చేయడం.. ఇలా పర్సనల్ నుంచి ప్రొఫెషనల్ వాడకానికి ఉపయోగపడేలా ఈ యాప్‌ను డిజైన్ చేశారు. దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న ప్రధాని మోదీ పిలుపు మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తాజాగా తాను జోహోకు మారుతున్నట్లు వెల్లడించారు. మైక్రోసాఫ్ట్ పవర్‌పాయింట్ బదులు జోహోతోనే తాజా కేబినెట్ ప్రంజెంటేషన్ తయారు చేసినట్లు వెల్లడించారు. ఇదే తరహాలో 'అరట్టై'ని వాడాలంటూ ధర్మేంద్ర ప్రదాన్ పిలుపునిచ్చారుప్రస్తుతం అరట్టై యాప్‌లో కాల్స్‌కు మాత్రమే ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఉంది. మెసేజులకు ఆ సదుపాయం లేదు. అంటే మీ మెసేజులను థర్డ్ పార్టీ వ్యక్తులు కూడా చూడొచ్చన్నమాట. ముమ్ముందు దీన్ని తీసుకొస్తారో లేదో చూడాలి. ఇది ప్రైవసీకి అధిక ప్రాధాన్యం ఇచ్చే యూజర్లకు ఆందోళన కలిగించే అంశం. మరోవైపు వాట్సప్ లాంటి గ్లోబల్ దిగ్గజానికి దీటుగా నిలవాలంటే ఈ లోటు భర్తీ చేయాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం అరట్టై స్థానిక యాప్‌గా క్రేజ్ సొంతం చేసుకుంటోంది. అప్‌డేట్లు చేసుకుంటూ, కొత్త ఫీచర్లు చేర్చుకుంటూ వెళితే ప్రత్యామ్నాయంగా మారొచ్చని నిపుణులు చెబుతున్నారు.

### టీవీఎస్ బైక్స్, స్కూటర్ల

## ధరలు తగ్గింపు.. దేనిపై ఎంతంటే?



దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన జీఎస్టీ సవరణల నేపథ్యంలో ప్రముఖ టూ-వీలర్ తయారీదారు టీవీఎస్ మోటార్ కంపెనీ తమ పాపులర్ బైకులు, స్కూటర్ల ధరలను తగ్గించింది. 350 సీసీ కంటే సామర్థ్యం గల మోటార్‌సైకిళ్లపై జీఎస్టీ కౌన్సిల్ రేట్లు తగ్గించిన నేపథ్యంలో ఈ ప్రకటన చేసింది. ఈ నిర్ణయంతో దీపావళి సీజన్‌లో అమ్మకాలకు ఊతమివ్వొచ్చని భావిస్తోంది. దీంతో తన పాపులర్ మోడళ్లైన జూపిటర్ 110, జూపిటర్ 125, ఎన్‌టార్క్ 125, ఎన్‌టార్క్ 150, ఎక్స్‌ఎల్ 100, రైడర్, స్పోర్ట్, స్టార్‌సిటీ, జెస్ట్ ధరలను తగ్గించింది.ఏ మోడల్‌పై ఎంత? జూపిటర్ 110: పాత ధర రూ.78,881 – కొత్త ధర రూ.72,400 (రూ.6,481 తగ్గింప జూపిటర్ 125: పాత ధర రూ.82,395 – కొత్త ధర రూ.75,600 (రూ.6,795 తగ్గింపు ఎన్‌టార్క్ 125: పాత ధర రూ.88,142 – కొత్త ధర రూ.80,900 (రూ.7,242 తగ్గింపు ఎక్స్‌ఎల్ 100: పాత ధర రూ.47,754 – కొత్త ధర రూ.43,400 (రూ.4,354 తగ్గింపు రేయిడాన్: పాత ధర రూ.59,950 – కొత్త ధర రూ.55,100 (రూ.4,850 తగ్గింపు స్పోర్ట్: పాత ధర రూ.59,950 – కొత్త ధర రూ.55,100 (రూ.4,850 తగ్గింపు స్టార్‌సిటీ: పాత ధర రూ.78,586 – కొత్త ధర రూ.72,200 (రూ.6,386 తగ్గిం రైడర్: పాత ధర రూ.87,625 – కొత్త ధర రూ.80,900 (రూ.6,725 జెస్ట్: పాత ధర రూ.76,891 – కొత్త ధర రూ.70,600 (రూ.6,291 తగ్గింపు)ఇవి ఎక్స్‌షోరూమ్ ధరలు మాత్రమే. ఆన్‌రోడ్ ధరలు వేరుగా ఉంటాయి. వేరియంట్లు, స్పెసిఫికేషన్లు, ప్రాంతాలను బట్టి ధరల్లో మార్పు ఉండొచ్చని కంపెనీ పేర్కొంది.

## ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లపై రాబడులివే..

స్టాక్ మార్కెట్‌లో అస్థిరత గురించి ఆందోళన చెందేవారికి మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు ఒక మంచి మార్గమని చెప్పొచ్చు. సిప్ ద్వారా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించినట్లయితే మీరు రిస్క్ తగ్గించుకుని మెరుగైన రాబడి పొందే అవకాశం ఉంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రకారం వివిధ రంగాలలో పెట్టుబడి పెట్టే విభిన్న ఈక్విటీ ఫండ్లు చాలా కాలంగా ఉన్నాయి. ఇప్పుడు ఫ్లెక్సీక్యాప్ ఫండ్లుగా పిలిచే వాటిని 2020కు ముందు మల్టీక్యాప్ పథకాలుగా పిలిచేవారు. స్మాల్/మిడ్ క్యాప్ ఫండ్లతో పోలిస్తే, ఫ్లెక్సీక్యాప్ పథకాలు మితమైన రిస్క్‌ను కలిగి ఉంటాయిఫ్లెక్సిక్యాప్ ఫండ్‌లు, కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో సంబంధం లేకుండా ఏదైనా కంపెనీలో పెట్టుబడి పెట్టవచ్చు. ఫండ్ మేనేజర్ దాని పరిమాణంతో సంబంధం లేకుండా వివిధ కంపెనీల వృద్ధి సామర్థ్యాన్ని అంచనా వేస్తారు.

# తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా.



పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది ఈ లోహం. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మరి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో వాటి ధరల ఎలా ఉన్నాయో చూడండిబంగారం గురించి. బంగారం స్వచ్ఛతను క్యారట్లల్లో కొలుస్తారు. క్యారట్ల వాల్యూ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత, ధర పెరుగుతాయి. మేలిమి బంగారాన్ని 24 క్యారట్లుగా (24 చెబుతారు. అంటే ఇది 99.9 స్వచ్ఛమైన బంగారమన్నమాట. ఇది కాయిన్స్ (%+శీశ్రీం జశీఱఅం%), బార్స్, బిస్కెట్ల రూపంలో మాత్రమే దొరుకుతుంది. నగల తయారీకి 22 క్యారట్ల స్వచ్ఛతతో కూడిన బంగారాన్ని వినియోగిస్తారు. ఇందులో ఇతర లోహాలు కలుపుతారు. బంగారంతో చేయించుకునే ఆభరణాలన్నీ 22 క్యారెట్లు/916 స్వచ్ఛతతో ఉంటాయి. ఈ ధర కోసం మేలిమి బంగారం ధరను 91.6 శాతంతో గుణిస్తే సరిపోతుంది. బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ విపణికి అనుగుణంగానే ఉంటాయి. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. తగ్గినా అంతే. మన దేశం బంగారం కోసం దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడినందున డాలర్ మారకపు విలువ కూడా దేశీయంగా పుత్తడి ధరలపై ప్రభావం చూపుతుందికొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో పన్నులు, సుంకాలు ముందుగా కలపకుండా లోహాల ధరలను ప్రకటిస్తుంటాయి. దీనివల్ల ధర తక్కువగా కనపడుతుంది. ఆభరణం నచ్చి, బిల్లు వేయమన్నప్పుడు, పన్నులు/సుంకాలు కలిపితే.. ఏ ప్రాంతంలో అయినా బంగారానికి ఒకటే ధర అవుతుంది. ఆభరణం తయారీ, తరుగు ఛార్జీల్లో మాత్రం ప్రతి దుకాణానికీ తేడా ఉంటుంది కొంతమంది వ్యాపారులు బిల్లు లేకుండా విక్రయిస్తాం.. అప్పుడు 3 శాతం జీఎస్‌టీ కట్టాల్సిన అవసరం ఉండదని చెబుతుంటారు. అయితే బిల్లు లేకుండా కొంటే కొన్ని చిక్కులు ఎదుర్కోవాలి. బంగారం నాణ్యత సరిగా లేకుంటే భారీగా నష్టపోవాల్సి వస్తుంది. ఆభరణం మరమ్మతులకూ బాధ్యత వహించరు. కాబట్టి బంగారం కొనేటప్పుడు బిల్లు ముఖ్యం.

# 'సిరి'లో కీలక మార్పులకు యాపిల్

ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ తన పర్సనల్ అసిస్టెంట్ 'సిరి'కి భారీ అప్‌గ్రేడ్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఇందుకు కోసం ముందస్తు పరీక్షలు చేసేందుకు చాట్‌జీపీటీ తరహా యాప్‌ను రూపొందించింది. వెరిటాస్ అనే కోడ్ నేమ్‌తో రూపొందించిన ఈ యాప్ యాపిల్ ఇంజినీర్లు మాత్రమే ఉపయోగించేలా డిజైన్ చేశారు. దీని ద్వారా %చీవఞ-+వఅ% సిరి ఏఐ ఫీచర్లను టెస్ట్ చేసి, లోపాలను సరిచేసి 2026లో విడుదలకు సిద్ధం చేయనున్నారు.వెరిటాస్ అంటే లాటిన్‌లో 'నిజం' అని అర్థమని బ్లూమ్‌బర్గ్ వార్తా సంస్థ పేర్కొంది. కంపెనీ ఈ యాప్‌ను అంతర్గతంగా వినియోగిస్తోందని తెలిపింది. ప్రస్తుతం యాపిల్ ఏఐ టీమ్ ఈ యాప్ ద్వారా రియల్- వరల్డ్ చాట్స్‌ను అనుకరిస్తూ.. సిరి సమాధానాల నాణ్యత, ప్రాంప్ట్ స్ట్రాటజీస్, ఎర్రర్ హ్యాండ్లింగ్ లాజిక్ వంటి అంశాలను మెరుగుపరుస్తోంది. ఈ యాప్ కూడా మార్కెట్లో ఉన్న ఇతర చాట్‌బాట్స్‌లానే పని చేస్తుంది. 'లిన్‌వుడ్' పేరుతో అభివృద్ధి చేసిన లార్జ్ లాంగ్వేజ్ మోడల్ ఆధారంగా ఈ యాప్ రూపుదిద్దుకుంది. నెక్స్ట్-జెన్ సిరి.. భవిష్యత్‌లో ఈ సిస్టమ్‌పై ఆధారపడి పనిచేయనుంతొలుత ఐఓఎస్ 18తో నెక్స్ట్-జెన్ సిరిని విడుదల చేయాలని యాపిల్ ప్రణాళిక రచించింది. ఆలస్యం కావడంతో 2026 మార్చిలో మార్కెట్లోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాదు,



వచ్చే ఏడాది చివరికి సిరి డిజైన్‌కూ మార్పులు చేయాలని భావిస్తోంది. ప్రస్తుతం గూగుల్, శాంసంగ్‌లతో పోలిస్తే ఏఐ రంగంలో యాపిల్ వెనుకబడి ఉందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారులకు ఏఐ సేవలు అందించేందుకు యాపిల్ ఇప్పటికే పలు ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా ఓపెన్‌ఏఐ, క్లాడ్, గూగుల్ జెమిని టీమ్‌లతో చర్చలు జరిపింది. భవిష్యత్తులో ఏఐ ఆధారిత స్మార్ట్ హోమ్ డివైజెస్, వెబ్ సెర్చ్ సేవల్లో కూడా కొత్త ఫీచర్లను తీసుకురావాలని యోచిస్తోంది.

### 'వారితో పనిచేయడం మీ అదృష్టం'.. జెన్-

## ఉద్యోగులకు సుందర్ పిచాయ్ సూచనలు



: గూగుల్‌లో ప్రొడక్ట్ మేనేజర్‌గా తన ప్రయాణం మొదలుపెట్టి.. గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్‌కు సీఈవో అయ్యారు భారత్‌కు చెందిన సుందర్ పిచాయ్ పదేళ్లుగా ఆయన ఆ సంస్థకు సీఈవోగా కొనసాగుతున్నారు. ఇటీవల బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి అడుగుపెట్టారు. గూగుల్‌ను 2.3 ట్రిలియన్ డాలర్ల సంస్థగా రూపుదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అయితే, ఇన్నేళ్ల కెరీర్‌లో తనకెదురైన అనుభవాలను ఇటీవల అమెరికన్ పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్మాన్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా కెరీర్ ఎదుగుదలకు సంబంధించి జెన్-%%ఉద్యోగులకు పలు కీలక సూచనలు చేశారుమొదట్లో ఇబ్బందే.. కానీ!కరీర్‌లో ఎన్నో సవాళ్లు ఎదురవుతుంటాయని, తానూ అలాంటివి ఎదుర్కొన్నానని సుందర్ పిచాయ్ వివరించారు. వృత్తి జీవితంలో తోటి ఉద్యోగుల తీరుతో భయపడిన సందర్భాలూ అనేకం ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. అయితే, వాటిని తన వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడిన అంశాలుగానే చూసినట్లు తెలిపారు. జీవితంలో అనేక సందర్భాల్లో తన కంటే మెరుగైన వ్యక్తులతో పనిచేశానన్నారు. "మీరు మీకంటే మెరుగైన నైపుణ్యాలు, ప్రతిభ ఉన్న వ్యక్తులతో పనిచేసే అవకాశాన్ని కోరుకోవాలి. ఇలాంటి సందర్భాలు మొదట్లో కాస్త అసౌకర్యంగా అనిపించినా.. అవి నైపుణ్యాలను మెరుగుపరచడానికి, మీరు ఊహించని స్థాయికి ఎదగడానికి దోహదపడతాయి. అలాంటి వ్యక్తులతో పనిచేయడం వల్ల మీరు కొత్త విషయాలు నేర్చుకుంటారు. మీ సామర్థ్యాలను పరీక్షించుకున్నప్పుడే.. మీ పనితీరు మెరుగుపడుతుంది" అని అన్నారు సుందర్ పిచాయ్.కంఫర్ట్ జోన్ వద్దు'జీవితం ఎంచక్కా ముందుకు సాగుతోంది కదా అని యువ ఉద్యోగులు కంఫర్ట్ జోన్‌లో ఉండిపోవద్దు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోండి. అప్పుడే మీరేంటో మీకు తెలుస్తుంది. చాలాసార్లు మీకు మీరే ఆశ్చర్యంగా అనిపిస్తారు" అన్నారు. ఈ తరహా తత్వమే తనకు బాగా కలిసొచ్చిందని వివరించారు సుందర్. గూగుల్ సహ వ్యవస్థాపకులైన ల్యారీ పేజ్, సెర్గీ బ్రిన్ దృష్టిలో తాను పడటానికి, 2015లో గూగుల్ సీఈవోగా నియమితులవ్వడానికి ఇదే దోహదపడిందన్నారుఅభిరుచులకూ పెద్దపీపూర్తిగా కెరీర్ మీద మాత్రమే ఫోకస్ చేయడం కాదు.. అప్పుడప్పుడూ అభిరుచులకూ పెద్దపీట వేయాలని జెన్-%%కు సూచించారు పిచాయ్. మనసు చెప్పే మాట కూడా వింటూ ఉండాలని సలహా ఇచ్చారు. అప్పుడే జీవితాన్ని ఆస్వాదిస్తున్నామా? లేదా? అనే విషయం తెలుస్తుందన్నారు.గూగుల్ విజయం రహస్యం అదేసరైన వ్యక్తిని కనుగొనడంలోనే గూగుల్ విజయ రహస్యం దాగి ఉందని సుందర్ పిచాయ్ చెప్పుకొచ్చారు. "ప్రయాణంలో మిషన్ ఓరియెంటెడ్ వ్యక్తులను గుర్తిస్తే.. వారు ప్రతిదీ శ్రద్ధగా చేయాలనే తపనతో ఉంటారు. అంతేకాదు మిగిలిన వ్యక్తులనూ ఆ దిశగా నడిపిస్తారు. దానివల్ల మరింత ఎక్కువ సాధించడం సాధ్యమవుతుంది" అని గూగుల్ విజయ రహస్యాన్ని చెప్పుకొచ్చారు పిచాయ్. తానూ ఉద్యోగులు తమ పనిని బాధ్యతాయుతంగా చేస్తారని విశ్వసిస్తానని పేర్కొన్నారు. టీమ్‌పై నమ్మకం ఉంచడం ద్వారా తాను ప్రశాంతంగా నాయకత్వ బాధ్యతల్లో కొనసాగుతున్నానని వివరించారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే తప్పులు సరిదిద్దే ప్రయత్నం చేస్తానని, కానీ అలాంటి సందర్భాలు చాలా తక్కువేనంటూ సుందర్ తన పాడ్‌కాస్ట్‌లో తెలిపారు

## నిర్మాణంలో ఉన్న ఇల్లు నిర్మాణం పూర్తయిన ఇల్లు..ఏదీ బెటర్?



%ప్రస్తుతం అనేక చోట్ల అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్స్, విల్లాలు కొనుగోలుకు అందుబాటులో ఉన్నాయి. అయితే, ఏదైనా ఇంటిని కొనుగోలు చేసేటప్పుడు, మీరు నిర్మాణంలో ఉన్న ఆస్తిని కొనాలా లేదా నిర్మాణం పూర్తయిన ఇంటిని కొనాలా అనే విషయాన్ని మీ నిర్ణయానుసారం ఎంచుకోవచ్చు. అయితే, ఈ ప్రాపర్టీల కొనుగోలుకు సంబంధించి అనేక లాభ-నష్టాలున్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.నిర్మాణంలో ఉన్న ఇనిర్మాణంలో ఉన్న ఇల్లు అంటే ఇంకా పని కొనసాగుతున్న ఆస్తి. ఒక బిల్డర్ ఒక స్థలాన్ని కొనుగోలు చేసి భవన ప్రణాళిక ఆమోదం పొందిన తర్వాత ఇంటి నిర్మాణం మొదలు పెడితే, దాన్ని నిర్మాణంలో ఉన్నట్టుగా పరిగణించవచ్చు. ఈ ఆస్తిలో పెట్టుబడి పెట్టే వారికి తమకు అనుకూలంగా ఇంటిని నిర్మించుకునే/మలుచుకునే వీలుంటుంది. ఈ స్థితిలో ఇంటి ధర కూడా తక్కువగానే ఉంటుంది. నిర్మాణంలో ఉన్న ఇల్లు, నివాసానికి సిద్ధంగా ఉన్న ఇంటి మధ్య 10-30% ధర వ్యత్యాసం ఉంటుంది. ఉదాహరణకు, నిర్మాణంలో ఉన్న ఆస్తి ధర రూ. 60 లక్షలు అయితే, నివాసానికి సిద్ధంగా ఉన్న ఆస్తి ధర రూ. 75-78 లక్షల వరకు ఉండొచ్చు. మీరు నిర్మాణంలో ఉన్న ఆస్తిని కొనుగోలు చేసేటప్పుడు మంచి తగ్గింపును పొందడంతో పాటు చెల్లింపులు చేయడానికి కూడా చాలా సమయం ఉంటుంది. బుకింగ్ తేదీ, డెలివరీ తేది మధ్య కాలపరిమితి ఎక్కువగా ఉంటుంది. మీరు ఇలాంటి ఇంటిని స్వాధీనం చేసుకునే సమయానికి సమీపంలో విక్రయిస్తే, మంచి రాబడిని కూడా పొందొచునిర్మాణంలో ఉన్న అన్ని ఆస్తులను రాష్ట్ర రియల్ ఎస్టేట్ నియంత్రణ సంస్థ(%=జు=-ూ%) కింద నమోదు చేయాలి. దీనివల్ల కొనుగోలుదారుడు ఇంటి(ఆస్తి) వివరాలను సులభంగా తనిఖీ చేసుకోవచ్చు. %=జు=-ూ% నమోదిత ఆస్తికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం వేగంగా ఉంటుంది. అయితే, నిర్మాణంలో ఉన్న ఆస్తిలో పెట్టుబడి పెట్టేటప్పుడు రిస్క్ కూడా అధికంగానే ఉంటుంది. నిర్దేశించిన సమయపాలనను తరచుగా బిల్డర్ అనుసరించకపోవచ్చు. చాలా సార్లు డెవలపర్లు ప్రాజెక్ట్‌ను నిరవధికంగా ఆలస్యం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. దీనివల్ల మీరు ప్రాజెక్ట్ డెవలపర్‌ను పూర్తిగా విశ్వసించలేరు. అందుచేత అటువంటి ఆస్తిలో పెట్టుబడి పెట్టే ముందు, డెవలపర్ గురించి సరైన పరిశోధన చేయడం మంచినిర్మాణంలో ఉన్న ఆస్తిపై ప్రభుత్వం %+ూు%(వస్తువుల సేవా పన్ను) విధిస్తుంది. ఇది 1 నుంచి 5% మధ్య ఉంటుంది. ఇంటి ధర రూ.45 లక్షల కంటే తక్కువ ఉంటే జీఎస్‌టీ 1% ఉంటుంది. రూ.45 లక్షలు దాటితే 5% జీఎస్‌టీ చెల్లించవలసి ఉంటుంది. నిర్మాణంలో ఉన్న ఇంటిపై రుణం తీసుకున్నట్లైయితే వడ్డీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. నిర్మాణం పూర్తయ్యే వరకు పన్ను ప్రయోజనం ఉండదు. అయితే, ఆస్తి నిర్మాణం మూడు సంవత్సరాలలోపు పూర్తయితే ఇంటి రుణ వడ్డీపై రూ. 2.50 లక్షల వరకు ప్రయోజనం పొందవచ్చు. ఐదు సంవత్సరాలలోపు నిర్మాణం పూర్తయితే రూ. 30,000 వరకు ప్రయోజనం పొందవచ్చు. ఇది ఒకేసారి కాకుండా దశలవారీగా క్లెయిం చేసుకోవాల్సి ఉంటుందిరెడీ టూ మూవ్ ఇన్ ఇల్లురెడీ టూ మూవ్ ఇన్' అంటే..నిర్మాణం పూర్తయిన ఇల్లు. ఇక్కడ కొనుగోలుదారుడు తమ వీలుని బట్టి ఎప్పుడైనా కొత్తింటికి మూవ్ అయ్యే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం..బాత్రూం ఫిట్టింగ్లు, అంతర్నిర్మిత కప్‌బోర్డులు, మాడ్యులర్ కిచెన్ వంటి అదనపు ఉపకరణాలతో కూడా ఇల్లు అందుబాటులో ఉంటోంది. కొన్నిసార్లు ఏసీ, గీజర్, చిమ్నీతో కూడిన గ్యాస్ స్టవ్ కూడా ప్రీమియం రెడీ టు మూవ్ ఇన్ ఇళ్లలో అమరుస్తున్నారుర్మాణం పూర్తయిన ఇంటిని వెంటనే ఎంపిక చేసుకోవడానికి అనేక కారణాలున్నాయి. %చీూజ% వచ్చిన సిద్ధంగా ఉన్న ఇంటిపై %+ూు% ఉండదు. నిర్మాణ నాణ్యతను అప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. గాలి, వెలుతురు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకోవడంతో వాస్తు వంటి కీలక విషయాలను తెలుసుకోవడం సులభమవుతుంది. ఇలాంటి అనేక కారణాల చేత, నిర్మాణంలో ఉన్న ఇంటి కంటే నిర్మాణం పూర్తయిన ఇంటిని అధిక ధరకే అమ్ముతారు. నిర్మాణంలో ఉన్న ఇల్లు, నిర్మాణం పూర్తయిన ఇల్లు..వీటి మధ్య వ్యత్యాసం ఈ కింది పట్టికలో తెలుసుకోవచ్చు.

# తడబడి.. నిలబడి..

## %అదరగొట్టిన దీప్తి, అమన్‌జ్యోత్ ప్రపంచకప్‌లో భారత్ శుభారంభం తొలి మ్యాచ్‌లో లంకపై ఘనవిజయం




సొంతగడ్డపై మహిళల వన్డే ప్రపంచకప్.. ఈసారి బలమైన జట్టుతో బరిలోకి భారత్.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లాంటి మేటి జట్లను సైతం ఓడించగలదని, కప్పు గెలవగలదని హర్మన్‌ప్రీత్ సేనపై అంచనాలు! కానీ శ్రీలంక లాంటి బలహీన జట్టుతో ఆరంభ పోరులో కేవలం 4 పరుగుల తేడాలో 4 వికెట్లు కోల్పోయి 124/6తో నిలిచిన క్షణాన ఆశలు, అంచనాలు ఒక్కసారిగా కూలిపోతున్న భావన! లంకతోనే ఇలా ఆడితే, ఓడితే.. ఇక కప్పేం గెలుస్తారనే నిట్టూర్పులు! కానీ ప్రతికూల పరిస్థితుల్లో గొప్ప పట్టుదలతో నిలిచిన దీప్తి శర్మ, అమన్‌జ్యోత్.. మొత్తం కథను మార్చేశారు. జట్టుకు మెరుగైన స్కోరునందించారు. ఆపై బౌలింగ్‌లోనూ దీప్తి జట్టును ముందుండి నడిపించింది. మిగతా బౌలర్లూ సత్తా చాటారు. ఫలితం.. తొలి పోరులో భారత్‌కు 60 పరుగుల విజయం.మహిళల వన్డే ప్రపంచకప్‌లో ఫేవరెట్లలో ఒకటైన భారత జట్టు.. టోర్నీని ఘనవిజయంతో ఆరంభించింది. మంగళవారం తొలి మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పటికీ తట్టుకుని నిలబడ్డ భారత్.. డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 60 పరుగుల తేడాతో శ్రీలంకను ఓడించింది. వర్షం వల్ల 47 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో మొదట అమన్‌జ్యోత్ కౌర్ (57బీ 56 బంతుల్లో 5ఐ4, 1ఐ6), దీప్తి శర్మ (53బీ 53 బంతుల్లో 3ఐ4), హర్లీన్ డియోల్ (48బీ 64 బంతుల్లో 6ఐ4) రాణించడంతో భారత్ 8 వికెట్లకు 269 పరుగులు సాధించింది. ఛ్యాన్ని 271 పరుగులకు సవరించగా.. లంక 45.4 ఓవర్లలో 211 పరుగులకే కుప్పకూలింది. చమరి ఆటపట్టు (43), నీలాక్షిక (35), హర్షిత (29) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. దీప్తి (3/54), స్నేహ్ రాణా (2/32) బౌలింగ్‌లోనూ అదరగొట్టారు. తెలుగమ్మాయి శ్రీచరణి (2/37) కూడా సత్తా చాటింది. దీప్తి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. భారత్ ఆదివారం పాకిస్థాన్‌తో తన తర్వాతి మ్యాచ్ ఆడుతుంది. ఈ మ్యాచ్ కోసం హర్మన్‌ప్రీత్ సేన కొలంబోకు వెళ్తుంమళ్లీ దీప్తినే..: ఛేదనను లంక ఆరంభించిన తీరు చూస్తే.. భారత్‌కు ఓటమి తప్పదా అనిపించింది. భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న కెప్టెన్ చమరి జట్టును ముందుండి నడిపించింది. మరో ఓపెనర్ హాసిని (14) ఎక్కువసేపు నిలవకపోయినా.. హర్షిత (29) ఆమెకు చక్కగా సహకరించింది. దీంతో 82/1తో లంక పటిష్ట స్థితికి చేరుకుంది. అయితే స్పిన్నర్ల రాకతో ఆ జట్టుకు ఇబ్బంది తప్పలేదు. బ్యాటింగ్‌లో లంకకు ఎదురు నిలిచిన దీప్తి.. బౌలింగ్‌లోనూ ప్రత్యర్థి జట్టును దెబ్బ కొట్టింది. చమరిని బౌల్డ్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. మరోవైపు శ్రీచరణి.. హర్షితను ఔట్ చేయడంతో లంక నిలవలేకపోయింది. మధ్య ఓవర్లలో స్నేహ్ సైతం విజృంభించింది. విష్మి (11), దిల్హారి (15), సంజీవని (6) స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. నీలాక్షిక పోరాటం ఓటమి అంతరం తగ్గించడానికే ఉపయోగపడిందిషాక్ మీద షాక్: మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే పెద్ద షాక్ తగిలింది. ఇన్నింగ్స్ నెమ్మదిగా ఆరంభం కాగా.. సూపర్ ఫామ్‌లో ఉన్న స్మృతి మంధాన (8) నాలుగో ఓవర్లోనే (ప్రబోధిని) ఔటైపోయింది. షాట్ ఆడబోయిన ఆమె డీప్ పాయింట్‌లో ఫీల్డర్‌కు దొరికిపోయింది. అయితే ఈ ఎదురుదెబ్బ నుంచి భారత్ బాగానే కోలుకుంది. మరో ఓపెనర్ ప్రతీక రావల్ (37బీ 59 బంతుల్లో 3ఐ4, 1ఐ6), హర్లీన్ డియోల్ నిలకడగా ఆడి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. కుదురుకోవడానికి సమయం తీసుకున్న ఈ ఇద్దరూ తర్వాత చక్కటి షాట్లు ఆడారు. 19 ఓవర్లకు 81/1తో భారత్ మెరుగైన స్థితికి చేరుకుంది. కానీ మంచి లయలో ఉన్న ప్రతీకను ఇనోక ఔట్ చేయడంతో రెండో వికెట్ భాగస్వామ్యానికి 67 పరుగుల వద్ద తెరపడింది. తర్వాత హర్లీన్.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (21)తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. హర్లీన్ అర్ధశతకం దిశగా సాగగా.. హర్మన్ క్రీజులో బాగా కుదురుకోవడంతో భారత్ 25 ఓవర్లకు 129/2తో నిలిచింది. ఈ దశలో భారత్‌కు మామూలు షాక్‌లు తగల్లేదు. ఇనోక ఒకే ఓవర్లో మూడు వికెట్లతో విజృంభించింది. ముందుగా హర్లీన్‌ను క్యాచౌట్‌తో పెవిలియన్ చేర్చిన ఇనోక.. వెంటనే జెమీమాను క్లీన్‌బౌల్డ్ చేసింది. అవతలి ఎండ్ నుంచి ఈ వికెట్లను చూసి అసంతృప్తి వ్యక్తం చేసిన హర్మన్.. అదే ఓవర్లో స్ట్రైకింగ్‌కు వచ్చి వికెట్ కీపర్ క్యాచ్‌తో పెవిలియన్ చేరింది. లంక కెప్టెన్ చమరి వేసిన తర్వాతి ఓవర్లో హిట్టర్ రిచా ఘోష్ (2) కూడా ఔటైపోవడంతో 124/6తో భారత్ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో స్కోరు 200 చేరడం కూడా కష్టమే అనిపించింది. కానీ దీప్తి తన అనుభవాన్నంతా ఉపయోగించి వికెట్ల పతనానికి అడ్డుకట్ట వేసింది. అవ-ఎన్‌జ్యోత్ నుంచి ఆమెకు చక్కటి సహకారం అందింది. దీప్తి నెమ్మదిగా ఇన్నింగ్స్‌ను నిర్మిస్తే.. అమన్‌జ్యోత్ ధాటిగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. ఈ జోడీ ఏడో వికెట్‌కు 103 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అర్ధశతకం తర్వాత అమన్‌జ్యోత్ ఔటైనా.. దీప్తి అండతో స్నేహ్ రాణా (28 నాటౌట్‌బీ 15 బంతుల్లో 2ఐ4, 2ఐ6) ఆఖర్లో చెలరేగడంతో భారత్ అనుకున్న దాని కంటే మెరుగైన స్కోరే చేసింది. లంక పేలవ ఫీల్డింగ్ భారత్‌కు బాగా కలిసొచ్చింది. అయిదు క్యాచ్‌ల దాకా నేలపాలయ్యాయి. అనంతరం ఇండియా ఫీల్డింగ్ కూడా ఏమంత గొప్పగా సాగలేదభారత్ ఇన్నింగ్స్: ప్రతీక రావల్ (సి) విష్మి (బి) ఇనోక 37బీ స్మృతి (సి) విష్మి (బి) ప్రబోధిని 8బీ హర్లీన్ (సి) దిల్హారి (బి) ఇనోక 48బీ హర్మన్‌ప్రీత్ (సి) సంజీవని (బి) ఇనోక 21బీ జెమీమా (బి) ఇనోక 0బీ దీప్తి (సి) కుమారి (బి) అచిని 53బీ రిచా ఘోష్ (సి) ప్రబోధిని (బి) చమరి 2బీ అమన్‌జ్యోత్ (సి) విష్మి (బి) ప్రబోధిని 57బీ స్నేహ్ రాణా నాటౌట్ 28బీ ఎక్స్‌ట్రాలు 15 మొత్తం: (47 ఓవర్లలో 8 వికెట్లకు) 269బీ వికెట్ల పతనం: 1-14, 2-81, 3-120, 4-120, 5-121, 6-124, 7-227, 8-269బీ బౌలింగ్: అచిని 8-0-42-1బీ ప్రబోధిని 10-1-55-2బీ కుమారి 9-0-46-0బీ కవిష దిల్హారి 8-0-51-0బీ ఇనోక 9-0-46-4బీ చమరి 3-0-24-1శ్రీలంక ఇన్నింగ్స్: హాసిని (బి) క్రాంతి 14బీ చమరి (బి) దీప్తి 43బీ హర్షిత ఎల్బీ (బి) శ్రీచరణి 29బీ విష్మి ఎల్బీ (బి) అమన్‌జ్యోత్ 11బీ దిల్హారి (సి) రిచా (బి) దీప్తి 15బీ నీలాక్షిక (బి) స్నేహ్ 35బీ సంజీవని (సి) హర్మన్‌ప్రీత్ (బి) దీప్తి 6బీ కుమారి (బి) స్నేహ్ 10బీ అచిని (సి) స్మృతి (బి) శ్రీ చరణి 17బీ ప్రబోధిని నాటౌట్ 14బీ ఇనోక ఎల్బీ (బి) ప్రతీక 3బీ ఎక్స్‌ట్రాలు 14 మొత్తం: (45.4 ఓవర్లలో ఆలౌట్) 211బీ వికెట్ల పతనం: 1-30, 2-82, 3-103, 4-105, 5-130, 6-140, 7-173, 8-184, 9-199బీ బౌలింగ్: క్రాంతి గౌడ్ 9-0-41-1బీ అమన్‌జ్యోత్ 6-0-37-1బీ స్నేహ్ రాణా 10-0-32-2బీ దీప్తి శర్మ 10-1-54-3బీ శ్రీ చరణి 8-0-37-2బీ ప్రతీక 2.4-0-61వన్డేల్లో దీప్తి వికెట్లు ఈ ఫార్మాట్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్లలో రెండో స్థానానికి చేరుకుంది. జులన్ (255)ది అగ్రస్థానంజుబీన్‌ను తలుచుకుంటూ.బాణసంచా వెలుగులు.. శ్రేయా ఘోషల్ పాటలతో మహిళల వన్డే ప్రపంచకప్ మంగళవారం ఘనంగా ఆరంభమైంది. ఈ కప్ థీమ్ సాంగ్ 'బ్రింగ్ ఇట్ హోమ్'తో గువాహటి స్టేడియం మార్మోగింది. ఈ సందర్భంగా ఇటీవలే మరణించిన ప్రముఖ అసోం గాయకుడు జుబీన్ గార్గ్‌కు స్మృతిగా 13 నిమిషాల ప్రత్యేక కార్యక్రమం జరిగింది. జుబీన్ పాడిన పాటలను శ్రేయా ఘోషల్ ఆలపించారు. ఆయన అభిమానుల కోసం అసోం క్రికెట్ సంఘం 5 వేల టికెట్లు ఉచితంగా ఇచ్చింది. ఇటీవల సింగపూర్‌లో ఒక సముద్ర ప్రమాదంలో జుబీన్ మరణించారు. ఆరంభ వేడుకల్లో మిథాలిరాజ్ సహా మాజీ కెప్టెన్లు పలువురు పాల్గొన్నారు. స్టేడియంలో చాలామంది అభిమానులు హర్మన్‌ప్రీత్ కౌర్, మిథాలిరాజ్ జెర్సీలతో కనిపించారు.




# విజయంతో బదులిచ్చాం

హైదరాబాద్: ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్‌పై ఆడిన ఇన్నింగ్సే తన కెరీర్ ఫేవరెట్ అని భారత స్టార్ బ్యాటర్ తిలక్‌వర్మ అన్నాడు. తీవ్ర ఒత్తిడిలోనూ పాక్ ఆటగాళ్ల మాటల దాడిని ఎదుర్కొంటూ భారత్‌ను విజేతగా నిలిపినట్లు తిలక్ తెలిపాడు. ఆసియా కప్ ఫైనల్లో అద్భుత బ్యాటింగ్‌తో్మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచి స్వదేశానికి తిరిగొచ్చిన తిలక్.. మంగళవారం హైదరాబాద్ లింగంపల్లిలోని లేగాల అకాడమీని సందర్శించాడు. తాను ఓనమాలు నేర్చుకున్న అకాడమీలో చిన్నారులు, అభిమానులతో కరచాలనాలతో సందడి చేశాడు. ఈ సందర్భంగా తిలక్ విలేకరులతో మాట్లాడాడు.పాకిస్థాన్‌తో ఫైనల్లో భారత్ ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయింది. మేం కాస్త ఒత్తిడికి లోనయ్యాం. ఇదే అదనుగా పాక్ ఆటగాళ్లు మాటల దాడి పెంచారు. మైదానంలో జరిగిన సంభాషణలు ఇక్కడ చెప్పడం సమంజసం కాదు. అప్పటికప్పుడు వాళ్లకు బదులిచ్చాం. కానీ అసలైన సమాధానం మ్యాచ్ అయ్యాక విజయంతో ఇచ్చాం. మ్యాచ్‌ల్లో మాటల దాడి సహజం. బ్యాటర్లు, బౌలర్లకు మధ్య వాదనలు నడుస్తూనే ఉంటాయి. భారత్, పాక్ మ్యాచ్‌లో తీవ్రత ఇంకాస్త ఎక్కువ ఉంటుంది. ఆ సమయంలో ఆవేశానికి గురవలేదు. ఏకాగ్రత కోల్పోతే దేశాన్ని, 140 కోట్ల మంది భారతీయుల నమ్మకాన్ని వమ్ము చేసినట్లు అవుతుంది. అప్పుడు ఏది అవసరమో అదే పని చేశా. దేశం కోసం ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధమే కానీ ఓడిపోవద్దని అనుకున్నా. దేశమే అన్నిటికంటే గొప్ప. అందుకే సంయమనం పాటించా. ఏకాగ్రతతో బ్యాటింగ్ చేశా. ఒక్కో బంతిని జాగ్రత్తగా ఎదుర్కొన్నా. భారత్ మ్యాచ్ గెలవడమే మాకు ముఖ్యం. అనవసరంగా ఆవేశానికి గురై.. ఏదైనా చెత్త షాట్ ఆడితే వికెట్ కోల్పోయే ప్రమాదం ఉంటుంది. చెన్నైలో ఇంగ్లాండ్‌పై కూడా మంచి ఇన్నింగ్స్ ఆడా. కానీ ఆసియా కప్ ఫైనల్లో పాక్‌పై ఆడిన ఇన్నింగ్సే నా ఫేవరెట్. చిన్నప్పటి నుంచి లేగాల అకాడమీలోనే సాధన చేశా. తిలక్ ఎవరో తెలియనప్పుడు నా వెనకాల కోచ్‌లే ఉన్నారు. కోహ్లి, సచిన్‌ల మాదిరే కోచ్‌లకు గౌరవ, మర్యాదలు ఇస్తా. నేను ఏ స్థాయికి వెళ్లినా వాళ్లను గుర్తుంచుకుంటా. ఫామ్‌లో లేనప్పుడు ఇక్కడికి వస్తే ఈ మట్టి నాకు ఆత్మవిశ్వాసం అందిస్తుంది. నన్ను తీర్చిదిద్దిన కోచ్ సలాంకు ఎప్పటికీ రుణపడి ఉంటా. నా విజయానికి తల్లిదండ్రులు, కోచ్‌లే కారణం" అని తిలక్ వివరించాడు.



## ఆసియా కప్.. ట్రోఫీ ఇవ్వకపోవడంపై బీసీసీఐ తీవ్ర అభ్యంతరం




పాకిస్థాన్‌తో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ గెలిచిన అనంతరం దుబాయ్ స్టేడియంలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఏసీసీ ఛైర్మన్ నఖ్వి నుంచి ట్రోఫీని అందుకోవడానికి టీమ్‌ఇండియా తిరస్కరించగా.. నఖ్వి ట్రోఫీ తో పాటు భారత ఆటగాళ్లకు దక్కాల్సిన విజేత పతకాలను కూడా తనతో పట్టుకెళ్లిపోయాడు. నఖ్వి తీరుపై గుర్రుగా ఉన్న బీసీసీఐ మంగళవారం జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఏజీఎం సమావేశంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. సమావేశానికి వర్చువల్‌గా హాజరైన బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా నఖ్వికి కఠినమైన ప్రశ్నలు సంధించారు. ట్రోఫీ ఏసీసీ సొత్తు అని, నఖ్విది కాదని గుర్తు చేశారు. ట్రోఫీని సరైన పద్ధతిలో భారత్‌కు అందజేయాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని ఏసీసీ వెంటనే పరిశీలించాలన్నారుఅయితే, తన నుంచి ట్రోఫీని స్వీకరించబోమని భారత జట్టు లిఖితపూర్వకంగా సమాచారం ఇవ్వలేదని ఏసీసీ ఛైర్మన్ పేర్కొన్నాడు. అనంతరం శుక్లా మరిన్ని ప్రశ్నలు అడగ్గా.. సమావేశంలో కాకుండా వేరే వేదికపై చర్చిస్తామని నఖ్వీ తెలిపాడు. ట్రోఫీ గురించి బీసీసీఐ తమ వాదనను కొనసాగించింది. ట్రోఫీని ఏసీసీ కార్యాలయంలో ఉంచాలని, అక్కడి నుంచి దాన్ని తీసుకుంటామని బీసీసీఐ ప్రతినిధి తెలపగా.. అందుకు నఖ్వి అంగీకరించలేదు. ఈ విషయంపై చర్చించాల్సిన అవసరముందన్నాడు. ట్రోఫీ తమదేనని, చర్చించడానికి ఏమీ లేదని రాజీవ్ శుక్లా మండిపడ్డారు. ఈ విషయంపై నవంబర్‌లో జరిగే సమావేశంలో ఐసీసీకి ఫిర్యాదు చేయాలని బీసీసీఐ నిర్ణయించింది.

## నఖ్వి తీరుపై బీసీసీఐ తీవ్ర అభ్యంతరం

దుబాయ్: ఆసియా కప్‌లో భారత జట్టుకు ట్రోఫీ ప్రదానం చేయకపోవడం పట్ల బీసీసీఐ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. మంగళవారం ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ఏజీఎంలో బీసీసీఐ తన నిరసనను తెలియజేసింది. పాకిస్థాన్ మంత్రి, ఏసీసీ ఛైర్మన్ మోసిన్ నఖ్వి నుంచి ట్రోఫీ తీసుకునేందుకు భారత్ నిరాకరించడంతో అతను తనతో పాటు కప్‌ను తీసుకెళ్లాడు. ప్రస్తుతం ఆసియా కప్ ట్రోఫీ ఏసీసీ ప్రధాన కార్యాలయంలోనే ఉంది. ట్రోఫీని విజేతకు అందించే విషయంలో ఇప్పటికీ స్పష్టత లేదు. ఈ వ్యవహారంపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, మాజీ కోశాధికారి ఆశిష్ షెలార్ ఏజీఎంలో అభ్యంతరం తెలిపారు.అయితే నఖ్వి మాత్రం దాటవేత ధోరణి అవలంబించాడు. "ఆసియా కప్ ట్రోఫీని అందజేయకపోవడం.. ఫైనల్ అనంతరం ఏసీసీ ఛైర్మన్ నఖ్వి తీరు పట్ల భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. గెలిచిన జట్టుకు ట్రోఫీని అప్పగించాలని శుక్లా, షెలార్ స్పష్టంగా చెప్పారు. ఇది ఏసీసీ ట్రోఫీ అని.. వ్యక్తికి చెందినది కాదని తెలిపారు. దీనిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయని నఖ్వి.. దాటవేత ధోరణి ప్రదర్శించాడు. ఈ విషయాన్ని ఏజీఎంలో చర్చించకూడదని.. వేరే సమయంలో విడిగా ప్రస్తావించాలని నఖ్వి సూచించాడు. వైస్ ఛైర్మన్ ఎన్నికే ఈ భేటీ ఏకైక అజెండా కాగా.. అది కూడా వాయిదా పడింది" అని ఏసీసీ వర్గాలు తెలిపాయి.

## విండీస్ కోసం ఎలాంటి వికెట్?




ముంబయి: భారత్‌లో టెస్టు మ్యాచ్ అంటే.. బంతి గిరగిరా తిరగాల్సిందే. స్పిన్నర్ల ఉచ్చులో పడి ప్రత్యర్థి బ్యాటర్లు గిలగిల కొట్టుకోవడం.. టీమ్‌ఇండియా అలవోకగా విజయాలు సాధించడం ఎప్పట్నుంచో చూస్తున్నదే. ఓ దశాబ్దం పాటు స్పిన్ పిచ్‌లతో ప్రత్యర్థులను దెబ్బ కొడుతూ అప్రతిహత విజయాలు అందుకుంది టీమ్‌ఇండియా. కానీ గత ఏడాది న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌కు వచ్చేసరికి కథ అడ్డం తిరిగింది. మన బ్యాటర్లే ప్రత్యర్థి స్పిన్ ఉచ్చులో చిక్కుకున్నారు. కివీస్ బ్యాటర్లపై మన స్పిన్నర్ల మాయాజాలం పని చేయలేదు. దీంతో అనూహ్యంగా 0-3తో ఘోర పరాభవం ఎదుర్కొంది టీమ్‌ఇండియా. ఆ తర్వాత సొంతగడ్డపై టెస్టు సిరీస్ ఆడబోయేది ఇప్పుడే.వెస్టిండీస్‌తో గురువారం నుంచే రెండు టెస్టుల సిరీస్ ఆరంభం కానుంది. మరి కరీబియన్ జట్టుకు భారత్ ఎలాంటి పిచ్‌తో స్వాగతం పలుకుతుందన్నది ఆసక్తికరం. సిరీస్‌లో రెండు టెస్టులకు అహ్మదాబాద్, దిల్లీ ఆతిథ్యమివ్వనున్నాయి. ఆ రెండూ స్పిన్ పిచ్‌లకు పెట్టింది పేరు. అయితే గౌతమ్ గంభీర్ కోచ్ అయ్యాక స్వదేశంలోనూ సమతూకం ఉన్న పిచ్‌లను కోరుకుంటున్నాడు. నిరుడు బంగ్లాదేశ్‌తో సిరీస్‌లో వికెట్లను పేస్‌కు అనుకూలించేలా తయారు చేయించాడు. సొంతగడ్డపై స్పిన్‌కు ఎక్కువ అనుకూలించే పిచ్‌లపైనే ఆడుతుంటే.. విదేశాల్లో ఇబ్బంది పడతామన్నది గంభీర్ ఉద్దేశం. విండీస్ ఎలాగూ బలహీన జట్టే కాబట్టి.. పిచ్‌ల మీద ఎక్కువ ఆధారపడకుండా సమతూకం ఉన్న వికెట్ల కోసం ప్రయత్నిస్తే ఆశ్చర్యమేమీ లేదు. అలా అని పిచ్‌లు స్పిన్‌కు సహకారం అందించని విధంగా ఉండకపోవచ్చు. అలా చేస్తే మొదటికే మోసం రావచ్చు. కానీ ఒకప్పటిలా ఈ సిరీస్‌లో పిచ్‌లు స్పిన్ స్వర్గధామాల్లా ఉండకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.


# జావెలిన్‌లో డబుల్ ధమాకా





దిల్లీ: ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్లు అదరగొట్టారు. ఒకేరోజు రెండు స్వర్ణాలు సహా నాలుగు పతకాలు ఖాతాలో చేర్చారు. మంగళవారం జావెలిన్‌త్రోలోనే రెండు పసిడి పతకాలు సొంతమయ్యాయి. పురుషుల ఎఫ్64 విభాగంలో సుమిత్ అంటిల్ జావెలిన్‌ను 71.37 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో తానే సృష్టించిన ఛాంపియన్‌షిప్ రికార్డు (70.83 మీ, 2023లో)ను తుడిచిపెట్టాడు. ఈ టోర్నీలో పసిడి హ్యాట్రిక్ కూడా కొట్టాడు. 2023, 24లోనూ అతడు స్వర్ణాన్ని నెగ్గాడు. పురుషుల ఎఫ్44 జావెలిన్ త్రోలో సందీప్ సంజయ్ సర్గార్ స్వర్ణం.. సందీప్ చౌదరి రజతంతో మెరిశారు. సంజయ్ 62.82 మీటర్ల త్రో వేయగా.. సందీప్ 62.67 మీటర్లు జావెలిన్ విసిరాడు. ఎడినిల్‌సన్ (బ్రెజిల్, 62.36 మీ) కాంస్యం దక్కించుకున్నాడు. యోగేశ్ మూడోసారి: డిస్కస్ త్రోలో యోగేశ్ కతూనియా హ్యాట్రిక్ రజతం కైవసం చేసుకున్నాడు. ఎఫ్56 కేటగిరిలో 42.49 మీటర్ల దూరం డిస్క్‌ను విసిరి రెండో స్థానంలో నిలిచాడు. క్లాడినీ బటిస్టా (బ్రెజిల్, 45.67 మీటర్లు) స్వర్ణం, కొన్‌స్టాన్‌టినోస్ (గ్రీస్, 39.97 మీటర్లు) కాంస్యం గెలిచారు. టీ44 100 మీటర్ల పరుగులో నైఫ్ అల్మాస్‌రహి (సౌదీ అరేబియా) ప్రపంచ రికార్డు సృష్టిస్తూ పసిడి గెలిచాడు. 10.94 సెకన్లలో లక్ష్యాన్ని చేరిన అతడు 2019లో ఎంలాంగో (దక్షిణాఫ్రికా, 11 సె) నెలకొల్పిన రికార్డును బద్దలు కొట్టాడు. టీ34 200 మీటర్లలో డేవిడ్ (రష్యా), టీ20 400 మీటర్లలో డేవిడ్ జోస్ (స్పెయిన్), టీ54, 400 మీటర్లలో యాసిన్ (ట్యునీసియా) పసిడి గెలిచారుప్రమాదంలో కాలు కోల్పోయి.ప్రపంచ పారా ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణాల హ్యాట్రిక్ సాధించిన సుమిత్ అంటిల్ మొదట రెజ్లర్ కావాలనుకున్నాడు. కానీ విధి అతడి ప్రణాళికలను మార్చేసింది. హరియాణాకు చెందిన ఈ కుర్రాడు 17 ఏళ్ల వయసులో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అతడు ప్రయాణిస్తున్న బైక్.. ట్రక్‌ను ఢీకొనడంతో ఎడమ కాలిని కోల్పోయాడు. దీంతో రెజ్లర్ కావాలనే కల చెదిరింది. కానీ క్రీడలపై ఆసక్తిని కోల్పోలేదు. 2017లో పారా అథ్లెట్‌గా మారాడు. జావెలిన్ త్రోలో పట్టు సాధించి ఈ క్రీడలో దూసుకెళ్తున్నాడు. 2020, 2024 పారాలింపిక్స్‌లో స్వర్ణాలు నెగ్గిన 27 ఏళ్ల సుమిత్.. ప్రపంచ అథ్లెటిక్స్‌లో ఇప్పటివరకు మూడు స్వర్ణాలతో సహా నాలుగు పతకాలు కైవసం చేసుకున్నాడు.నాలుగేళ్ల వయసులోనేమహారాష్ట్రకు చెందిన సందీప్ సంజయ్ నేపథ్యం భిన్నం. నాలుగేళ్ల వయసులోనే ఒక ప్రమాదంలో అతడి కాలికి తీవ్ర గాయం అయ్యింది. ఆటపై ఆసక్తితో అతడు పారా జావెలిన్‌వైపు అడుగులేశాడు. ఆర్థికంగా అవరోధాలు ఎదురైనా.. సాధన మానలేదు. ఒకవైపు పుణెలో డెలివరీ బాయ్‌గా పని చేస్తూనే శిక్షణ సాగించిన అతడు.. తొందరగానే ఆటపై పట్టు సంపాదించాడు. అంతర్జాతీయ స్థాయిలో అదరగొడుతున్నాడు. 2022లో ప్రపంచ పారా గ్రాండ్‌ప్రిలో పసిడి నెగ్గాడు. 2024 షార్జాలో జరిగిన ప్రపంచ పారా గ్రాండ్ ప్రిలోనూ స్వర్ణంతో మెరిశాడు. ఇప్పుడు ప్రపంచ అథ్లెటిక్స్‌లో తొలిసారి బరిలో దిగి పసిడితో సత్తా చాటాడు.




SRI KANCHARLA ATCHUTA RAO
PROUDLY PRESENTS
Yadha Kumar's
కంచర్ల
VICTOR OVER ENEMIES
PRODUCER K.UPENDRA DIRECTOR YADHA KUMAR CO PRODUCERS K SUBBA LAKSHMI, K SUNITHA
GUNASEKARAN RAGHU KUNCHE SHYAM KUMAR .P PRASADULA MADHUBABU DRAGON PRAKASH B. KRISHNA DEVARAJ
RAJ KRISHNA BALU LOOKS RAJSEKHAR UTTAR KUMAR CHANDU RAMESH SURYANARAYANA TRINADH BABU
K. JANARDHAN VENKAT SEKHAR SURYA PRAKASH RAO PUSHYAMI RAMANA SUDHEER NAGARAJU



KANCHARLA UPENDRA IN
PRODUCEER KANCHARLA ATCHUTA RAO
IPC 369
STORY - SCREENPLAY - WRITTEN - DIRECTION
VIJAY RAGHUNADHABHATLA
CO PRODUCEERS K SUBBALAKSHMI & K SUNEETHA
DOP GUNA SEKHARAN EDITING & DI SHYAM KUMAR P CO DIRECTORS RAJU & AKHIL


వధ
ఒక ధీరుడి సంహారం
Producer: Upendra Kancharla Written & Directed by Borra Nani Shankar
Co-producers: Kancharla Subbalaxmi, Kancharla Sunitha
Music director: Siv sriram, D.O.P: Sankirth Raahul Machineni, Poster Designer: Kapil G
Direction Team: Mathala Manikanta, B. Rupesh, Siva Production Manager: Ram Kammari



## 18 ఏళ్ల కెరియర్ సక్సెస్ కి కారణం సినిమాలు కాదు..

%ప్రముఖ స్టార్ హీరోయిన్ తమన్నా గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. శ్రీ అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి 'హ్యాపీడేస్' సినిమాతో తనకంటూ ఒక గుర్తింపును సొంతం చేసుకుంది. ఆ తర్వాత రచ్చ, బద్రీనాథ్, తడాఖా, సైరా నరసింహారెడ్డి, ఊసరవెల్లి ఇలా ఎన్నో చిత్రాలలో నటించి భారీ పాపులారిటీ అందుకుంది. ముఖ్యంగా టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో ఉండే అందరి స్టార్ హీరోలతో కలిసి నటించిన ఈమె. బాలీవుడ్ లోనే కూడా అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిపోయింది. ఇకపోతే ఈ మధ్య ఈమె నటించిన సినిమాలు పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో ఇటు టాలీవుడ్ అటు బాలీవుడ్ లో స్పెషల్ సాంగ్స్ చేస్తూ.. ప్రేక్షకులను అలరిస్తోంది. ఇకపోతే 18 ఏళ్ల సినీ కెరియర్ లో ఇప్పటికీ ఇంత స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకోవడానికి కారణం సినిమాలు కాదు అని చెప్పి అందరిని ఆశ్చర్యపరిచింది. ఇన్నేళ్ల తన సినీ కెరియర్ సక్సెస్ కి కారణం సినిమాలు కాదు స్పెషల్ సాంగ్స్ అంటూ చెప్పి అబ్బురపరిచింది. అసలు విషయంలోకి వెళ్తే... ఒకవైపు సినిమాలు , వెబ్ సిరీస్ లు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న అవకాశం వస్తే స్పెషల్ సాంగ్స్ లలో కూడా చేస్తూ ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోని ఇటీవల ఈమె చేసిన ఒక స్పెషల్ సాంగ్ భారీగా సక్సెస్ అవ్వడంతో తమన్నా పేరు మరోసారి గట్టిగా వినిపిస్తోందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న తమన్న ఎన్నో ఆసక్తికర విషయాలు పంచుకుంది. తమన్నా మాట్లాడుతూ.. "నేను ఇప్పటికే ఎన్నో తెలుగు, తమిళ్, హిందీ సినిమాలలో నటించాను. అయితే ఆ చిత్రలేవీ కూడా నాకు మంచి గుర్తింపుని అందివ్వలేదు. కానీ ఎప్పుడైతే తెలుగులో అల్లు అర్జున్ తో బద్రీనాథ్ సినిమా చేశానో.. ఆ సినిమాలో చేసిన ఐటమ్ సాంగ్ కి భారీ గుర్తింపు వచ్చింది. అప్పటినుంచి చాలామంది దర్శక నిర్మాతలు నన్ను స్పెషల్ సాంగ్ల కోసమే నన్ను సంప్రదించేవారు. అలా అప్పటినుంచి టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ అలాగే ఇతర సౌత్ చిత్రాలలో కూడా నేను స్పెషల్ సాంగ్స్ చేస్తున్నాను. ఒకరకంగా చెప్పాలి అంటే ఇన్నేళ్ల కెరియర్లో నాకు మంచి సక్సెస్ ఇచ్చింది మాత్రం స్పెషల్ సాంగ్స్ వల్లే.. సినిమాల వల్ల కాదు అంటూ అసలు నిజం బయటపెట్టి అందరిని ఆశ్చర్యపరిచింది తమన్నా. అంతేకాదు సినిమాల కంటే కూడా తనకు ఎక్కువ క్రేజ్ వచ్చిన స్పెషల్ సాంగ్స్ చేయడానికే ఆసక్తి చూపిస్తున్నాను అంటూ కూడా తెలిపిందితమన్నా సినిమాల విషయానికొస్తే.. చివరిగా ఓదెలా 2 సినిమాలో నటించింది. ఈ సినిమా ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు . అటు తమిళంలో అరుణ్మనై 4లో కూడా నటించింది. ఇప్పుడు బాలీవుడ్ లో రోమియో, రేంజర్, వివన్ తో పాటు మొత్తం నాలుగు చిత్రాలలో నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ. మరి ఈ చిత్రాలన్నీ ఈమెకు ఎలాంటి గుర్తింపును అందిస్తాయో చూడాలి.



### సుధీర్ బాబు 'జటాధర'.. '
## ధన పిశాచి' ఉగ్రరూపం

రిజల్ట్ తో సంబంధం లేకుండా వరుస సినిమాల్లో నటిస్తున్న ఆయన.. ఇప్పుడు సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో సూపర్ నేచురల్ థ్రిల్లర్ జటాధరతో సందడి చేయనున్నారు%టాలీవుడ్ నవ దళపతి సుధీర్ బాబు ఇప్పుడు జటాధర మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నారు. రిజల్ట్ తో సంబంధం లేకుండా వరుస సినిమాల్లో నటిస్తున్న ఆయన.. ఇప్పుడు సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో సూపర్ నేచురల్ థ్రిల్లర్ జటాధరతో సందడి చేయనున్నారవెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వంలో రూపొందుతున్న ఆ సినిమా.. నవంబర్ 7వ తేదీన తెలుగు, హిందీ భాషల్లో వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా విడుదల కానుంది. దీంతో మేకర్స్ ఇప్పటికే ప్రమోషన్స్ ను మొదలుపెట్టారు. వరుస అప్డేట్లతో సందడి చేస్తున్నారు. ఇప్పటికే అద్భుతమైన పోస్టర్లు రిలీజ్ చేసి మంచి బజ్ క్రియేట్ చేశారఇటీవల సినిమా నుంచి 'సోల్ ఆఫ్ జటాధర' అనే థీమ్ సాంగ్ ను కూడా మేకర్స్ విడుదల చేయగా.. అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. 'ఓం నమః శివాయ' మంత్రంతో సాగే ఆ పాట.. సినిమాలోని ఆధ్యాత్మిక భావనను తెలియజేస్తూ ప్రేక్షకులను తెగ ఆకట్టుకుంది. రాజీవ్ రాజ్ స్వరపరిచిన ఆ సాంగ్.. సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారింఇప్పుడు అదే జోష్ తో దుర్గా పూజ పండుగను పురస్కరించుకుని మరో పాటను తాజాగా తీసుకొచ్చారు మేకర్స్. సినిమా నుంచి 'ధన పిశాచి' అనే మరో కొత్త పాటను విడుదల చేశారు. అందులో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా కనిపించారు. నెవ్వర్ బిఫోర్ అనేలా ఉగ్రరూపంలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారని చెప్పాలిసాంగ్ లో తన ఎక్స్ప్రెషన్స్ తో అందరినీ ఫిదా చేస్తున్నారు. ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్ తో పాటకు కొత్త ఊపు తెచ్చారని చెప్పాలి. భారీ సెట్ లో చిత్రీకరించిన ఆ పాట.. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సమీర కొప్పికర్ సంగీతం అందించిన ఆ పాటను మధుబంతి బాగ్చి అద్భుతంగా ఆలపించి మెప్పిస్తున్నారు. ఇక సినిమా విషయానికొస్తే.. సుధీర్ బాబుతో పాటు సోనాక్షి సిన్హా లీడ్ రోల్ పోషిస్తున్నారు. దివ్యా ఖోస్లా, శిల్పా శిరోద్కర్, ఇందిరా కృష్ణ, రవి ప్రకాష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియోస్ తో పాటు ఉమేశ్ కేఆర్ బన్సల్, ప్రేరణ అరోరా సమర్పిస-త్తున్నారు. ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు[illegible]ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హాల్, నిఖిల్ నందా నిర్మిస్తున్నారు. మరి జటాధర మూవీ ఎలా ఉంటుందో చూడాలి.



## స్టార్ హీరోయిన్ సింపుల్ లైఫ్ తెలిస్తే షాక్!

హీరోయిన్లు అంటే తెర మీదనే కాదు తెర వెనుక కూడా అంతే స్టైలిష్ గా కనిపిస్తుంటారు. డిజైనర్ దుస్తుల్లో తళుక్కున మెరుస్తుంటారు. చిట్టిపొట్టి దుస్తుల్లో కుర్రకారును అలరిస్తుంటారు. వెకేషన్ లో టూపీస్..బికినీలు ధరించి ఆ ఫోటోలు నెట్టింట పోస్ట్ చేస్తుంటారు. తాము ఎంజాయ్ చేసే ప్రతీ మూవ్ మెంట్ ను సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తుంటారు. ప్రత్యేకించి గ్లామర్ ఫీల్డ్ లో హీరోయిన్ అంటే అందంగా కనిపించాలి. గ్లామర్ షోతో ఆకట్టుకునే ప్రయత్నాలు జరుగుతుంటాయి. అవసరమైన చోట యాటిట్యూడ్ సైతం చూపిస్తుంటారువచ్చిన అవకాశాలు వదులుకున్నాకానీ కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి మాత్రం ఇలాంటి వాళ్లకు భిన్నం అంటోంది. తానో సింపుల్ గాళ్ గా పేర్కొంది. %-%కేజీఎఫ్%-% తో ఈ బ్యూటీ పరిచయమైన సంగతి తెలిసిందే. ఇటీవల రిలీజ్ అయిన %-%హిట్ 3%-% తో తెలుగులోనూ అడుగు పెట్టింది. కజీఎఫ్తర్వాత నటిగా అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది? అన్న విషయాన్ని అమ్మడు ఖండించింది. %-%కేజీఎఫ్%-% తర్వాత వచ్చిన అవకాశాలు తానే వదులుకున్నట్లు తెలిపింది. కేవలం నచ్చిన పాత్రలు మాత్రమే చేసానంసామాన్య జీవితమే ఇష్టవదులకున్న పాత్రలేవైనా ఉన్నాయి? అంటే అవి తన మనసుకు నచ్చినవి కాదని తెలిపింది. తాను ఓ నటిని అయినా చుట్టూ ఉన్న వారు తనని గుర్తు పట్టినా? తనకు సింపుల్ నలుగురితో పాటు కలిసి ఉండటమే ఎంతో ఇష్టమంది. బయటకు వెళ్లాలంటే ప్రత్యేకమైన కారు అవసరం లేదు. క్యాబ్ బుక్ చేసుకుని వెళ్లిపోతానంది. సూపర్ మార్కెట్ కి వెళ్లి తానే ఇంటికి కావాల్సిన సరుకులన్నింటిని కొని తెస్తానంది. రోడ్డు పక్కన పానీపూరీ కూడా తినేస్తానంది. హీరోయిన్ అంటే ఫలానా విధంగానే ఉండాలని తాను ఎలాంటి గీతలు గీసుకోలేదకష్టాలు తెలిసిన నటిచదువుకునే రోజుల్లో ఎలా ఉండేదాన్నో? హీరోయిన్ అయినా అలాగే ఉన్నట్లు..అలాగే జీవిస్తున్నట్లు తెలిపింది. అయితే బయటకు వెళ్లిన సమయంలో అక్కడ ఎవరైనా గుర్తుపట్టే అవకాశం ఉంటుందనుకుంటే మాత్రం తగు జాగ్రత్తలు తీసుకుంటానంది. తాను ఇలా ఉండటానికి కారణం తాను పెరిగిన వాతావరణం అలాందని తెలిపింది. ఇంట్లో ముగ్గురు ఆడ పల్లలు ఉండటం...పదవ తరగతి చదువుతోన్న సమయంలో తల్లి చనిపోవడం. ఆ ఇబ్బందులు కష్టాలు అన్నీ తెలుసునంది. నాన్న కష్టాలు చూసిన దాన్ని. ఇవన్నీ తెలుసు కాబట్టే నటిగా బ్యాలెన్స్ గా ప్రయాణం సాగిస్తున్నట్లు తెలిపింది.



## చిరుపై కామెంట్స్.. బాలయ్యపై పూనమ్ కౌర్ ట్వీట్ వైరల్

నటి పూనమ్ కౌర్ గురించి అందరికీ తెలిసిందే. ఒకప్పుడు వరుస తెలుగు చిత్రాలతో బిజీగా ఉన్న అమ్మడు.. తన నటనతో అందరినీ అలరించింది. మాయాజాలం సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన పూనమ్.. ఆ తర్వాత ఒక విచిత్రం, శౌర్యం, వినాయకుడు, నాగవల్లి, గగనం వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంసౌత్ లోని మిగతా భాషల్లో నటించి పూనమ్.. కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉంటుంది. కానీ సోషల్ మీడియాలో ట్వీట్లు పెడుతూ ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. ఆమె ఏ ట్వీట్ చేసినా, పోస్ట్ పెట్టినా క్షణాల్లో వైరల్ అవ్వడం ఖాయం. తాజాగా స్టార్ హీరో నందమూరి బాలకృష్ణపై పూనమ్ ట్వీట్ చేసింప్రస్తుతం నెట్టింట ఫుల్ వైరల్ అవుతూ.. కొత్త చర్చలకు కూడా దారితీసింది. "బాలయ్య చిన్న పిల్లాడిలా ఎనర్జీతో ఉంటారని నేను ఎప్పుడూ చెబుతా. దేవుడు కొందరు వ్యక్తులను ప్రత్యేక ఉద్దేశంతో సృష్టిస్తారు. అది సరైన సమయం వచ్చినప్పుడు వెలుగులోకి వస్తుంది" అంటూ గతంలో బాలకృష్ణ కోసం చేసిన పోస్ట్ ను ఇప్పుడు రీ పోస్ట్ చేసిఅందులో ఓ వీడియో కూడా ఉంది. గతంలో ఓ వేడుకలో సమరసింహారెడ్డి సినిమాలోని నందమూరి నాయకా.. అందమైన కానుకా.. ముందరుంది చూసుకోరా.. సాంగ్ కు పూనమ్ కౌర్ డ్యాన్స్ చేసింది. ఆ సమయంలో బాలయ్య కేరింతలు కొడతారు. ఆ వీడియోను గత ఏడాది సెప్టెంబర్ 1వ తేదీన ట్వీట్ చేసింది పూనమ్ కౌఆ సమయంలో బాలయ్యపై పొగడ్తల వర్షం కురిపించింది. బాలయ్య మహా వృక్షం లాంటి వారని, అది అందరికీ నీడనిస్తుంటుందని చెప్పిన పూనమ్.. ఆదిత్య 369 నుంచి భగవంత్ కేసరి వరకు ఆయన చిన్న పిల్లాడిలా ఎనర్జీతో కనిపిస్తారని తెలిపారు. అది ఆయనకు భగవంతుడు, తండ్రి ఎన్టీఆర్ ఇచ్చిన ఆశీర్వాదమేమని పేర్కొందిదీంతో పూనమ్ కౌర్ ట్వీట్ పై నెటిజన్లు, సినీ ప్రియులు రెస్పాండ్ అవుతున్నారు. అయితే ఇటీవల ఏపీ అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు ఎలాంటి చర్చకు దారితీశాయో తెలిసిందే. దీంతో చిరంజీవి కాస్త ఘాటుగానే స్పందించారు. ఇటీవల బాలయ్య కామెంట్స్ ను రికార్డుల నుంచి కూడా తొలగించారు. కానీ ఆ అంశం సినీ వర్గాల్లో ఇప్పటికే చర్చనీయాంశంగానే ఉంది. ఇదే సమయంలో పూనమ్ పోస్ట్ పెట్టడం గమనా



## పారిష్ ఫ్యాషన్ వీక్ లో ఐశ్వర్యరాయ్.. డ్రెస్ ప్రత్యేకతలు తెలిస్తే గుండె గుబేల్!

మాజీ విశ్వసుందరి ఐశ్వర్యారాయ్ ఎప్పటికప్పుడు తన ఫ్యాషన్ సెన్స్ తో.. తన పనులతో భారతీయ సంస్కృతిని అంతర్జాతీయ వేదికపై ప్రదర్శిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మొన్నామధ్య కేన్స్ ఫిలిం ఫెస్టివల్ లో సందడి చేసింది.. హిందూ సాంప్రదాయం ప్రకారం నుదుటిన పెద్ద సింధూరం బొట్టు ధరించి భారతీయ సాంప్రదాయాన్ని ప్రదర్శించిన ఐశ్వర్యరాయ్ ఇప్పుడు మరొకసారి 'నమస్తే' అంటూ అందరిని పలకరించింది. అలా తన వస్త్రధారణతోనే కాదు తన ప్రవర్తనతో కూడా ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తోంది ఐశ్వర్యరాయ్అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా పారిస్ ఫ్యాషన్ వీక్ 2025 లో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించింది. లోరియల్ పారిస్ లే డెఫైల్ షో కోసం రెడ్ కార్పెట్ పై నడిచి అందరి దృష్టిని ఆకట్టుకుంది..ముఖ్యంగా సొగసైన నడకతో సిగ్నేచర్ "నమస్తే" డైలాగ్ తో ప్రేక్షకులను ఆకర్షించింది. ఇకపోతే ఇక్కడ ఐశ్వర్య మనీష్ మల్హోత్రా తయారు చేసిన కష్టమ్ మేడ్ రాచరికపు వెల్వెట్ కోట్ ను ధరించింది. దీనిని అత్యంత శక్తివంతమైన ఆండ్రోజెన్స్ స్టేట్మెంట్గా కూడా అభివర్ణించారు.. ఇకపోతే ఈ కోట్ హ్యాండ్స్ పై డైమండ్స్ ను ప్రత్యేకంగా పొదగడం ఇక్కడ ఆశ్చర్యంగా మారింది..ముఖ్యంగా ఈ దుస్తులు సాంప్రదాయ భారతీయ షేర్వా ని తలపించేలా ఉన్నాయి. బ్లాక్ కలర్ లో ఉన్న ఈ డ్రెస్ ఈమె అందాన్ని మరింత హైలెట్ చేసింది అని చెప్పవచ్చు. ఇక కాలానికి అనుగుణంగా గ్లామర్ ను ప్రదర్శిస్తూ.. అందరి దృష్టిని తన వైపు తిప్పుకుంఈ రెడ్ కార్పెంటపై కెండాల్ జెన్నర్, హైడీ క్లమ్, యవా లాంగోరియా వంటి తారలతో కలిసి నడిచి ప్రపంచ ఐకాన్ గా మళ్లీ తన హోదాను పునరుద్ఘాటించింది. ఏది ఏమైనా ఈ ఫ్యాషన్ వీక్ లో చాలా స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది ఐశ్వర్యరాయ్. ఐశ్వర్యరాయ్ విషయానికి వస్తే.. 1994లో మిస్ వరల్డ్ టైటిల్ ను దక్కించుకున్న ఐశ్వర్యరాయ్ భారత సినీ పరిశ్రమలో అత్యధిక ప్రజాదారణ పొందిన నటిగా పేరు దక్కించుకుంది.. ముఖ్యంగా తన ప్రతిభతో, నటనతో విమర్శకుల ప్రశంసలు కూడా సొంతం చేసుకుంది. టైం మ్యాగజైన్ ఈమెను ప్రపంచంలోని వంద మంది అత్యంత ప్రభావంతమైన వ్యక్తులలో ఒకరిగా పేర్కొంది. 2009లో భారత ప్రభుత్వం చేత పద్మశ్రీ అవార్డు అందుకున్న ఐశ్వర్యారాయ్.. 2012లో ఫ్రాన్స్ ప్రభుత్వం ఈమెకు ఆర్డర్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్ ను ప్రధానం చేసింది. 1997లో వచ్చిన తమిళ చిత్రం ఇరువర్ అనే సినిమా ద్వారా నటిగా ఇండస్ట్రీకి పరిచయమైన ఈమె.. కర్ణాటక మంగళూరు కి చెందిన వ్యక్తి. 1998లో వచ్చిన తమిళ చిత్రం జీన్స్ సినిమాతో భారీ పాపులారిటీ సొంతం చేసుకుని స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకుంది. ఎక్కువగా తమిళ్, హిందీ చిత్రాలలో నటిస్తూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది ఐశ్వర్యరాయ్.

Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL :kancharlamediapvtltd@gmail.com, CELL : 8374758811